fb.com/vaartha
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
WWW.VAARTHA.COM
epaper.vaartha.com
తాడేపల్లిగూడెం
Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Kadapa, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Anantapur, Kurnool, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Guntur, Srikakulam
29-1-2024 సోమవారం సంపుటి: 29 సంచిక: 359 పేజీలు: 10+4 వెల: 6.50

# సంక్షేమ హాస్టళ్ల అభివృద్ధికి చర్యలు


## రాష్ట్రంలో సాంఘిక, గిరిజన, బిసి, మైనారిటీ సంక్షేమ శాఖలకు సంబంధించి 4,472 హాస్టళ్ల అభివృద్ధి: సిఎం జగన్



**విజయవాడ,జనవరి28, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని అన్ని సంక్షేమ హాస్టళ్లను నాడు,నేడు కార్యక్రమం ద్వారా అభివృద్ధి చేస్తోంది.ఇప్పటికే ఈ పనుల్లో పురోగతిని ప్రభుత్వం సాధించింది. హాస్టళ్లన్నింటిలోను ఆధునిక సదుపాయాలను కల్పిస్తోంది. సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులు అన్ని మౌలిక సదుపాయాలను అందుకోవాలన్నది సిఎం జగన్ సంకల్పం. నాడు,నేడు కింద వాటి పరిస్థితులను పూరి_ స్థాయిలో మార్చాలనేది ప్రభుత్వ సంకల్పమని అధికారులకు ఇచ్చిన ఆదేశాల్లో ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. అక్కడ విద్యార్థులకు ఆతీ్మయతతో కూడిన ఇంటి వాతావరణం ఉండాలన్నారు. సంక్షేమ హాస్టళ్ల విషయంలో అధికార యంత్రాంగం కీలకంగా దృష్టి పెట్టాలన్నారు.ఆయన సంక్షేమశాఖల పరిధిలో పనిచేస్తున్న ఈ వసతి గృహాల స్థితిగతులపై అవగాహనను అధికారులు కలిగి ఉండాలన్నారు.నాడు-నేడులో భాగంగా హాస్టళ్లలో పూర్తి వసతులు కల్పిస్తామన్నారు.

విద్యా దీవెన కార్యక్రమం కింద రూ.నాలుగువేల కోట్ల మొత్తాన్ని ఫీజు రీఇంబర్సుమెంటుగా జమ చేసామన్నారు. వాహనమిత్ర, రైతుభరోసా,పింఛను కానుక, సున్నావడ్డీ, లానేస్తం, నేతన్ననేస్_ం, మత్స్యకార భరోసా, అమ్మ ఒడి, ఆరోగ్యశ్రీ, ఆరోగ్య

>>2



ఆదివారం న్యూఢిల్లీలో జరిగిన సుప్రీంకోర్టు వజ్రోత్సవాల్లో ప్రధాని మోడీకి జ్ఞాపికను బహూకరిస్తున్న సిజెఐ చంద్రచూడ్

## విశ్వసనీయ న్యాయ వ్యవస్థకోసం కేంద్రం కృషి: ప్రధాని మోడీ

2

## రెండు రోజుల్లో టెట్ నోటిఫికేషన్

# 21మంది ఐఎఎస్‌ల బదలీ

## ఎన్నికల కమిషన్ ఆదేశాలతో 11 మంది కలెక్టర్లకు స్థాన చలనం

## తిరుపతి కలెక్టర్‌గా లక్ష్మీషా, అన్నమయ్య జిల్లాకు అభిశత్ కిశోర్

**రాజంపేట అర్బన్, జనవరి 28 ప్రభాతవార్త:** రాష్ట్రంలో 21 మంది ఐఎఎస్‌లను బదిలీ చేస్తూ సిఎస్ డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు 172 జిఒ జారీ అయ్యింది. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా 11 మంది కలెక్టర్‌లను బదిలీ చేశారు. అన్నమయ్యజిల్లా కలెక్టర్‌గా రాష్ట్ర ఆర్థికశాఖలో సంయుక్త కార్యదర్శిగా పనిచేస్తున్న అభిశత్ కిషోర్‌ను నియమించారు. ఇక్కడ పనిచేస్తున్న గిరీషాను ఎన్నికల కమిషన్ సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. తిరుపతి జిల్లా కలెక్టర్‌గా లక్ష్మీషాను నియమించారు. అక్కడ పనిచేస్తున్న కలెక్టర్ వెంకటరమణారెడ్డిని హౌసింగ్ ఎండిగా నియమించారు. అలాగే శ్రీకాకుళం కలెక్టర్ ఎల్ఎస్ బాలాజిరావును బదిలీ చేశారు. మున్సిపల్ పట్టణాభివృద్ధిశాఖ కమిషనర్‌గా నియమించారు. శ్రీకాకుళం కలెక్టర్‌గా డాక్టర్ మనజిర్ జిలానిశామూల్‌ను నియమించారు. ప్రకాశం జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ కె.శ్రీనివాసులును నంద్యాల కలెక్టర్‌గా బదిలీ చేశారు. అన్నమయ్యజిల్లా జాయింట్ కలెక్టర్‌గా పనిచేస్తూ సెలవులో ఉన్న ఎ.తమీమ్‌అన్సారియాను ఆర్థిక శాఖ జాయింట్ సెక్రటరిగా బదిలీ చేశారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విపత్తు నిర్వహణ డైరెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌ను పార్వతిపురం జిల్లా జాయింట్ కలెక్టర్‌గా బదిలీ చేశారు. నెల్లూరు జిల్లా జెసి ఆర్.కుర్మానాథ్‌ను విపత్తు నిర్వహణ శాఖ డైరెక్టర్‌గా బదిలీ చేశారు.

>>2








ఆదివారం పాట్నాలో నితీశ్ చేత ప్రమాణస్వీకారం చేయిస్తున్న గవర్నర్ రాజేంద్ర అర్లేకర్

# నితీశ్ రాజీనామా.. మళ్లీ ప్రమాణం

## జెడియు-బిజెపి కొత్త ప్రభుత్వం ఏర్పాటు

### బిజెపి నుంచి ఇద్దరికి డిప్యూటి సిఎంలు

**పాట్నా,జనవరి 28:** బీహార్‌లో జరిగిన నాటకీయ పరిణామాలమధ్య జెడియు అధినేత నితీశ్ కుమార్ తొమ్మిదోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణంచేశారు. ఇండియా కూటమినుంచి వైదొలగి ఎన్డీయేతో చేతులు కలిపిన నితీశ్ మరోసారి రాజకీయ సంచలనం సృష్టించారు. ఎన్డీయే మిత్రపక్షంగా మారి ముఖ్యమంత్రిగా మరోసారి ప్రమాణంచేసిన నితీశ్‌తోపాటు ఇద్దరు బిజెపి నాయకులు ఉపముఖ్యమంత్రులుగా ప్రమాణస్వీకారం చేసారు. మొత్తం బలం 123 మంది ఉన్నా మాజీ సిఎం జీతన్‌రామ్ మాంఝి ఆధ్వర్యంలో హిందూస్తాన్ ఆవామీ మోర్చా పార్టీకి నాలుగు స్థానాలుండటంతో ఇపుడు బలం 128కి పెరిగింది. దీనితో పోటీయే లేకుండా సిఎం కొనసాగుతారని అంచనాలువేస్తున్నారు. ఇండియా కూటమి ఆవిర్భావానికి కీలకంగా కృషిచేసిన నితీశ్‌కుమార్ అకస్మికంగా తీసుకున్న నిర్ణయం పట్ల రాజకీయ వర్గాల్లో విస్మయం వ్యక్తం అవుతోంది. బీహార్ అభివృద్ది తనకు ముఖ్యమని, తన ప్రజలు తనకు దేవుళ్ళ అంటూ నితీశ్‌కుమార్ ఈ ఆకస్మిక నిర్ణయం ప్రకటించారు. హఠాత్తుగా రాజీనామా చేయడం గవర్నర్ ఆమోదం పొందడం తదనంతరం ఎన్డీయేతో సంప్రదింపులు జరపరడం ముఖ్య మంత్రిగా మళ్లీ తానే కొనసాగేందుకు ఒప్పందం సాగడంతోపాటు ఇద్దరు బిజెపి నేతలకు డిప్యూటి సిఎంల అంగీకారం కూడా చకచకా జరిగిపో యాయి. అంతకు కొద్దిసేపటి కిందటే జెడియు శాసనసభా పక్ష సమావేశంలో నితీశ్‌కుమార్‌ను తమ నేతగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తదనంతరం గవర్నర్‌ను కలిసి తమకు మద్దతు ఉండని ప్రభుత్వం ఏర్పాటుచేయాల్సిందిగా ఆహ్వానించాలని కోరుతూ లేఖ ఇచ్చారు. అలాగే బిజెపి శాసనసభ్యులు మొత్తానికి తమ శాసన సభా పక్షనేత ఆధ్వర్యంలోతాము జెడియుకు మద్దతిస్తున్నట్లు ప్రకటిస్తూ లేఖను ఇచ్చారు. హెచ్ఎఎం నేతలు కూడా మద్దతును ప్రకటిం చడంతో నితీశ్‌కుమార్ తొమ్మిదవ సారి ముఖ్య మంత్రిగా ప్రమాణంచేసారు. సిఎం నితీశ్ కుమార్‌తో పాటే డిప్యూటి సిఎంలుగా సామ్రాట్ చౌదరి, విజయ్‌కుమార్ సిన్హాలు ప్రమాణం చేయగా ముఖ్యమంత్రితోపాటే ఎనిమిది మంది మంత్రులుగా ప్రమాణస్వీకారంచేసారు. జెడియు నుంచి ముగ్గురు, బిజెపినుంచి ముగ్గురు, హిందూస్థాన్ ఆవామీ మోర్చానుంచి ఇద్దరు, ఒక స్వతంత్ర ఎమ్మెల్యే సుమిత్‌లు మంత్రులుగా ప్రమాణంచేసారు. ఈప్రమాణ స్వీకార కార్య క్రమానికి హోంమంత్రి అమిత్‌షాతోపాటు బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా కూడా హాజర య్యారు. నితీశ్ సీఎంగా ప్రమాణం స్వీకారం చేయడంపై ప్రధాని నరేంద్రమోడి అభినందనలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికోసం ప్రజల ఆకాంక్షలను సాకారం చేసే దిశగాపనిచేస్తుందని ప్రధాని పేర్కొన్నారు. కొత్తబృందం రాష్ట్ర ప్రజలకు నిబద్ధతతో సేవలందిస్తున్నదన్న నమ్మకం ఉందని ట్వీట్‌చేసారు.

# అభివృద్ధికి చర్యలు

>>ఆసరా,వసతి దీవెన, విద్యాదీవెన, చేయూత, కాపు నేస్తం,గోరుముద్ద,30లక్షల పట్టాలు, కంటి వెలుగు, పాఠశాలలు, అంగన్‌వాడీలు, ఆస్పత్రు ల్లో "నాడు,నేడు" ఏ ప్రభుత్వ పథకాన్ని తీసు కున్నా పేదరికం నుంచి,సామాజిక తారతమ్యా ల నుంచి బయటపడేందుకు చిత్తశుద్ధితో పనిచేయాల న్నది తమ సంకల్పం అన్నారు. బిసిల కోసం శాశ్వత కమిషన్‌ను ఏర్పాటు చేస్తూ చట్టం చేసా మన్నారు. ఎస్సీ,ఎస్టీలకు విడివిడిగా కమిషన్లు ఏర్పాటు,మాల,మాదిగ,రెల్లికులాలకు విడి,విడిగా కార్పోరేషన్లు ఏర్పాటు చేసామన్నారు.143ల్లో అమలు చేసినవి ఎన్ని అమలు కోసం క్యాలెండరు ఇచ్చేసి ప్రారంభానికి సిద్ధంగా ఉన్న పథకాలు ఎన్ని అనేవి నిజాయితీగా లెక్క వేస్తే మొత్తం ఇచ్చిన హామీలు 129అన్నారు. వాటిలో83 అమలు చేసా మన్నా రు.ప్రారంభాలకు తేదీలు ఖరారు చేసినవి 30 ఉన్నాయన్నారు.ఇంకా అమలు కావాల్సినవి 16 అన్నారు. మొత్తం 90శాతం వాగ్దానాలు అమలు చేసామన్నారు.మిగిలిన త్వరలో అమలు చేస్తామన్నారు.
పాఠశాలలు ప్రారంభమైనందున సంక్షేమ వసతి గృహాల్లో అన్ని మౌలిక వసతులు కల్పించాల న్నారు. బిసిల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంటుందన్నారు.బీసీ వర్గాలకు సం క్షేమ ఫలాలు అందించేందు కోసమే ప్రత్యేక కార్పోరేషన్లు ఏర్పాటు చేసామన్నారు.సంక్షేమ హాస్టళ్ల కీలకంగాను, వివిధ అభివృద్ధి కార్యక్రమాల అభివృద్ధిని గురించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి సంబంధిత అధికారులతో ఆదివారం ప్రత్యేకంగా మాట్లాడారు, ఆయా హాస్టల్స్ పరిస్థితుల గురించి అడిగి తెలుసు కున్నారు. అన్ని హాస్టళ్ళలో నాణ్యమైన ఆహారం, పరిశుభ్రత (శానిటేషన్), చక్కటి వాతావరణం, విద్యార్థులకు పుస్తకాలు, దుస్తులు ఉండాలన్నారు. బెల్టులు, దుప్పట్లు, అల్మారాలు, మంచాలు, ఇతర కనీస వసతులు కల్పించాలన్నారు. ముఖ్యంగా పిల్లలకు మంచి పౌష్టికాహారం అందించాలన్నారు. జగనన్న విద్యాకానుకను హాస్టల్ విద్యార్థులకు కూడా అందజేయాలి. కాబట్టి హాస్టళ్లలో కూడా స్థితిగతులు పూర్తిగామారాలి. రాష్ట్రంలో సాంఘిక, గిరిజన, బిసి, మైనారిటీ సంక్షేమశాఖలకు సంబం ధించి 4,472 హాస్టళ్లలో 4,84,862 మంది విద్యార్థులున్నారని అధికారులు తెలిపారు. దాదాపు 4వేల హాస్టళ్లకు స్వంత భవనాలు ఉన్నాయని తెలిపారు. నాడు-నేడు 2వ దశ కార్యక్రమంలో ఆ హాస్టళ్లలో మార్పులు చేస్తామని సిఎమ్ జగన్ పేర్కొన్నారు. ఎన్నికల్లో నవరత్నాలను ప్రణాళికలో అమలు చేస్తామని ప్రకటించామన్నారు.అన్నట్లుగానే నిబద్ధతతో ప్రజలకు పథకాలను అమలులోకి తీసుకుని వచ్చామన్నారు. విద్యార్థులకు అనేక విధాలుగా ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. విద్యావ్యవస్థలో అమ్మఒడి ఒక కార్యక్రమం విప్ల వాత్మక మార్పులకు నాంది పలికిందన్నారు. అనేక విధాలుగా విద్యావ్యవస్థను పటిష్ఠం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గోరుముద్ద, కంటి వెలుగు,వివిధస్థాయి కార్యక్రమాలు వారి క్షేమం కోసం ఏర్పాటు చేసామన్నారు.గోరుముద్ద ద్వారా నాణ్యమైన ఆహారాన్ని అందిస్తున్నామన్నారు. ఆరోగ్య శ్రీ కార్యక్రమంలోకి క్యాన్సర్ వ్యాధిని తీసుకుని వచ్చి పరిమితి లేకుండా వైద్యసేవలు అందిస్తున్నామన్నారు. మూత్రపిండాల వ్యాధి గ్రస్తుల కోసం ప్రత్యేకాస్పత్రిని ఉత్తరాంధ్రలో తీసుకుని వచ్చామన్నారు.ప్రతి జిల్లా,పార్లమెంటు కేంద్రంలో వైద్యకళాశాలు ఏర్పాటు చేస్తున్నామ న్నారు. గీత,నేత,మత్స్యకార్మికుల కోసం అండగా ప్రభుత్వం నిలిచిందన్నారు.వాహన మిత్ర తదితర పథకాలను అందుబాటులోకి తెచ్చామన్నారు.

# రెండు రోజుల్లో టెట్ నోటిఫికేషన్

**విజయవాడ జనవరి 28 ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో బిఇడి, డిఇడి పూర్తిచేసిన అభ్యర్థులకు మరో శుభవార్త త్వరలో డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఒకపక్క ఏర్పాట్లు చేసూతనే మరోవైపు టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్) నిర్వహించేందుకు సన్నద్ధమవుతోంది. 2022, 2023 కాలంలో డిఇడి, బిఇడి పూర్తిచేసిన వారికి కూడా ఈ డీఎస్సీ నోటిఫికేష న్‌లో అవకాశం కల్పించాలన్న ఉద్దేశంతో టెట్ నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. నిజానికి రాష్ట్రంలో చివరిసారిగా 2022 ఆగస్టులో టెట్ నోటిఫికేషన్ జారీచేశారు. అప్పుడు 4.50 లక్షల మంది దర ఖాస్తు చేసుకుని పరీక్ష రాస్తే దాదాపు 2 లక్షల మంది అర్హత సాధించారు. ఈసారి సుమారు 5 లక్షల మంది టెట్‌కు హాజరుకావొచ్చని విద్యా శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. టెట్ నిర్వహణకు అనుగుణంగా మార్గదర్శకాలను విడుదల చేసిన పాఠశాల విద్యాశాఖ ఒకట్రెండు రోజుల్లో పూర్తి వివరాలతో నోటిఫికేషన్‌ను విడుదల చేయనుంది.



ఆదివారం న్యూఢిల్లీలో జరిగిన సుప్రీంకోర్టు వజ్రోత్సవాలలో ప్రధాని మోడీ, సిజెఐ చంద్రచూడ్, కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ మేఘవాల్ తదితరులు

## విశ్వసనీయ న్యాయ వ్యవస్థకోసం

# కేంద్రం కృషి: ప్రధాని మోడీ

### మారుతున్న పరిస్థితులకు అనుగుణంగానే చట్టాలలో మార్పులు

### సుప్రీంకోర్టు భవనం ఆధునీకరణకు రూ. 800 కోట్లు

### సర్వోన్నత న్యాయస్థానం వజ్రోత్సవాలలో ప్రధాని మోడీ

**హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త:** న్యాయ వ్యవస్థలో విశ్వసనీయత కోసం కేంద్ర ప్రభుత్వం నిరంతరం పని చేస్తోందని, మారు తున్న కాలానికి అనుగుణంగానే చట్టాలలో మార్పులు తీసుకువస్తున్నట్లు ప్రధాన మంత్రి నరేంద్రమోడీ వెల్లడించారు. సుప్రీంకోర్టు భవనం విస్తరణ ఇతర కార్యక్రమాలకు గానూ రూ. 800 కోట్లు ఇప్పటికే మంజూరుచేసినట్లు చెప్పారు. సుప్రీంకోర్టు ప్రారంభమై 75 సంవత్సరాలైన సందర్భాన్ని పురస్కరించుకుని సుప్రీంకోర్టు ఆవరణలో ఆదివారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో వజ్రోత్సవాలను ప్రధాని ప్రారంభించారు. ఆతర్వాత మోడీమాట్లాడుతూ, భారత ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసేందుకు సుప్రీంకోర్టు కృషి చేస్తోందని ప్రశంసించారు. కేంద్రం కొత్తగా తీసుకువచ్చిన మూడు నేర చట్టాలవల్ల దేశంలోని న్యాయ, పోలీస్, దర్యాప్తు సంస్థలు సరికొత్త యుగంలోకి ప్రవేశించాయని చెప్పారు.
వికసిత్‌భారత్‌లో న్యాయవ్యవస్థ కూడా భాగమేనని, న్యాయవ్యవస్థలలో పారద ర్శకత తీసుకు రావడానికే అనేక మార్పులు తీసుకువస్తున్నట్లు తెలిపారు. ఆ దిశలోనే జన విశ్వాస్ బిల్లు ఒక అడుగుగా మోడీ అభివర్ణిం చారు. ఈ బిల్లు తీసుకురావడం ద్వారా భవిష్య త్తులో న్యాయవ్యవస్థపై భారం తగ్గుతుందని, ప్రతి ఒక్క పౌరుడికి న్యాయం అందుతుంద న్నారు. ప్రపంచం దృష్టి భారత్ పైనే ఉన్న ప్రస్తుత తరుణంలో ప్రతి పౌరుడికి న్యాయం అందాల్సి ఉందని, అప్పుడే భారత్‌పై విశ్వాసం పెరుగుతుందని చెప్పారు. ఆ దిశలోనే తమ ప్రభుత్వం అడుగులు వేస్తోందని స్పష్టంచేశారు. ప్రతి పౌరుడికి న్యాయం అందించడంలో సుప్రీం కోర్టు ప్రధాన మాధ్యమమని అన్నారు. సుప్రీం కోర్టులో ఉన్న మౌలిక సదుపాయాల అవసరాలకు సంబంధించి ఇది వరకే ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ తన దృష్టికి తెచ్చారని.
అందు కోసం ఇప్పటికే రూ. 800 కోట్లు విడుదల చేసినట్లు ప్రధాని వెల్లడిం చారు. సుప్రీంకోర్టు తీర్పులు డిజిటల్ ఫార్మాట్‌లలో అందుబాటులోకి తీసుకురావడం సంతో షించదగ్గ విషయమనీ, అత్యున్నత న్యాయ స్థానం తీర్పులు స్థానిక భాషల్లోకి అందుబాటు లోకి తీసుకు రావడం హర్షించదగ్గ విషయమని నరేంద్రమోడీ వ్యాఖ్యానించారు.

**న్యాయవ్యవస్థలో మహిళల ప్రాధాన్యత పెరగడం సంతోషించదగ్గ విషయం: సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ చంద్రచూడ్**

తోటి పౌరుల పట్ల పరస్పర గౌరవంతో మెలగా లని రాజ్యాంగం చెబుతోందని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయ మూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ వ్యాఖ్యానించారు సర్వోన్నత న్యాయస్థానం వజ్రో త్సవాలు జరుపుకోవడం గర్వించదగ్గ, ఆనందించదగ్గ క్షణాలని అన్నారు. ఈ రోజు దేశ ప్రజలకు అత్యంత ముఖ్యమైన సందర్భం... రాజ్యాంగం ద్వారానే సుప్రీంకోర్టును అందిం చారు. రాజ్యాంగ హక్కులను పరిరక్షించే ప్రధాన బాధ్యత న్యాయవ్యవస్థదేనని అన్నారు. యావత్ భారతదేశంలోని కోర్టు కేసుల వివరాలను సంబంధించిన సమాచారాన్ని ఒక్క చోటునుంచి పర్యవేక్షించడానికి వీలుగా టెక్నాలా జికల్ వార్ రూంను త్వరలో అందుబాటులోకి తేనున్నామని వెల్లడించారు. సుస్వాగతం యాప్ ద్వారా సుప్రీంకోర్టుకు వచ్చేవారికి ఇప్పటివరకు 1.23 లక్షల డిజిటల్ పాస్‌లను మంజూరు చేశామని చెప్పారు. న్యాయవ్యవస్థలో మహిళలకు అవకాశాలు పెరగడం సంతోషించదగ్గ విషయమని అన్నారు. ప్రస్తుతం జిల్లా స్థాయిలో 36 శాతం మహిళా న్యాయాధికారులు ఉన్నారని, ఇతర విభాగాల్లో ఉద్యోగాలు చేస్తున్న వారు 36 శాతం ఉన్నారని, జడ్జీలకు సహకరించే సిబ్బందిలో 41 శాతం మహిళలేనని సిజే పేర్కొన్నారు. పెండింగ్ కేసుల పరిష్కారం, కేసుల వాయిదాల సమస్యలు పరిష్కరించేందుకు తగు నిర్ణయాలు తీసుకోవాల్సి ఉందన్నారు. దేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం రాగా, 1950 జనవరి 26న రాజ్యాంగం అమలులోనికి వచ్చిం దని, సరిగ్గా 75 ఏళ్ల క్రితం 1950 జనవరి 28న సుప్రీంకోర్టు ప్రారంభమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్‌తో పాటు 34 మంది సుప్రీంకోర్టు న్యాయమూర్తులు, 25 రాష్ట్రాలకు చెందిన హైకోర్టు ప్రధాన న్యాయమూర్తులు పాల్గొన్నారు.

```
SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:28/01/24
DAY - SINGAM SERIES  Dr No:223
1st Prize Rs.100000/- 166139
2nd Prize Rs.7000/- 35540
3rd Prize Rs.3500/-
21954 35987 40165 41633 46791
48744 54814 74616 74748 98466
4th Prize Rs.200/-
0698 1278 1996 2682 4167 4211 4753
7321 9578 9957
5th Prize Rs.100/-
0152 0382 1064 2872 5781 5977 5988
8143 8860 9386
6th Prize Rs.50/-
0148 1837 2722 4357 5637 7123 8269
0244 1849 2762 4386 5668 7233 8549
0273 1851 2773 4390 5807 7235 8727
0368 1880 2922 4547 5945 7251 8736
0789 1923 2991 4563 6036 7305 8990
0822 2090 3079 4633 6129 7338 9233
0947 2159 3095 4716 6274 7383 9418
0981 2221 3259 4729 6341 7401 9769
1120 2239 3598 4909 6359 7527 9804
1155 2403 3782 4912 6370 7623 9920
1456 2509 3816 5015 6502 7684
1632 2517 4206 5098 6641 7868
1671 2550 4210 5148 6726 7971
1704 2657 4248 5437 6975 7994
1724 2658 4326 5445 7063 8094

DAY - KUIL SERIES  Dr No:223
1st Prize Rs.100000/- 431208
2nd Prize Rs.7000/- 28814
3rd Prize Rs.3500/-
03061 06335 16620 25698 38630
63841 67331 73216 88742 95945
4th Prize Rs.200/-
0307 0553 0928 1089 2825 3741 3893
6869 6911 9927
5th Prize Rs.100/-
2268 3470 3537 3550 5137 5705 6265
7523 8115 9386
6th Prize Rs.50/-
0046 1599 2309 3915 5981 7587 8738
0212 1652 2380 4168 5983 7783 8903
0215 1671 2469 4176 6110 7824 8910
0414 1698 2484 4505 6352 7874 8916
0420 1722 2616 4522 6442 7931 9336
0577 1748 2822 4650 6530 8173 9355
0614 1832 3204 4805 6640 8214 9478
0812 1836 3330 4862 6705 8296 9513
0845 1859 3349 5287 6760 8306 9535
0879 1920 3379 5326 6885 8412 9736
1148 1923 3402 5336 6907 8459
1406 1942 3502 5550 7097 8606
1424 2053 3565 5636 7397 8622
1497 2067 3597 5788 7436 8715
1509 2099 3780 5823 7502 8722

ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:28/01/24
DAY - ROSA SERIES  Dr No:223
1st Prize Rs.100000/- 758476
2nd Prize Rs.7000/- 46852
3rd Prize Rs.3500/-
00458 04564 10353 28232 31869
33719 39882 66509 83267 94805
4th Prize Rs.200/-
0524 1482 2906 3037 5181 5252 6303
8992 9052 9647
5th Prize Rs.100/-
0525 1242 1931 3798 5170 6099 6501
8519 8885 9792
6th Prize Rs.50/-
0053 1775 3304 4592 6283 7606 8979
0371 1777 3358 4798 6322 8179 9133
0448 2091 3594 4836 6500 8181 9289
0557 2097 3612 4970 6524 8367 9355
0575 2166 3635 5153 6788 8515 9443
0576 2179 3673 5203 6851 8529 9471
0881 2216 3742 5308 7090 8538 9621
0945 2705 3809 5643 7124 8639 9668
0954 2752 3832 5670 7144 8658 9675
0987 2842 3934 5990 7174 8666 9740
0996 2972 4163 6000 7442 8681
1069 2998 4230 6126 7552 8780
1548 3011 4250 6138 7786 8819
1615 3016 4397 6150 7766 8848
1662 3171 4479 6274 7795 8934

DAY - DEAR SERIES  Dr No:223
1st Prize Rs.100000/- 246547
2nd Prize Rs.7000/- 95632
3rd Prize Rs.3500/-
00758 11639 19658 25043 29758
38623 66916 77270 81910 94766
4th Prize Rs.200/-
0501 0984 1783 2617 2693 5531 6074
7288 7994 8468
5th Prize Rs.100/-
0039 0151 0479 1579 1940 2320 3299
4385 5981 7257
6th Prize Rs.50/-
0014 1862 3101 4784 5983 7938 9157
0230 1963 3138 4866 6198 8011 9184
0253 2056 3174 4926 6255 8093 9429
0330 2078 3255 5266 6521 8125 9436
0392 2116 3311 5314 6534 8268 9447
0596 2168 3432 5338 6968 8402 9462
0724 2314 3516 5395 7029 8607 9548
0825 2411 3687 5449 7298 8634 9648
1107 2416 3798 5490 7386 8668 9837
1110 2550 4363 5496 7477 8783 9861
1363 2626 4438 5518 7653 8852
1623 2713 4447 5560 7704 8870
1666 2855 4535 5629 7784 8936
1716 2891 4601 5751 7875 9060
1852 3085 4626 5849 7920 9098

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:28/01/24
DAY - THANGAM SERIES  Dr No:223
1st Prize Rs.100000/- 316145
2nd Prize Rs.7000/- 55183
3rd Prize Rs.3500/-
06703 09201 13980 34108 46504
49134 59754 66603 66711 94710
4th Prize Rs.200/-
2161 4146 4207 4581 4801 6292 6790
8484 8615 9219
5th Prize Rs.100/-
0213 1673 1732 2044 2717 2977 3297
3590 7805 8256
6th Prize Rs.50/-
0254 1526 2826 5095 6569 7752 9346
0340 1588 2935 5304 6615 7756 9358
0625 1623 3034 5375 6716 7828 9427
0799 1629 3411 5428 6827 7829 9565
0896 1717 3818 5479 6838 7912 9639
0904 1720 3845 5539 6852 8069 9708
0975 1944 4034 5540 6967 8439 9732
0998 1948 4111 5640 7022 8603 9756
1169 2223 4124 5692 7037 8742 9838
1291 2498 4297 5723 7123 8856 9924
1356 2589 4365 5834 7152 8884
1382 2612 4606 5842 7218 8899
1426 2686 4612 6296 7278 9165
1504 2774 4651 6421 7490 9232
1522 2792 5029 6517 7620 9297

DAY - VAIRAM SERIES  Dr No:82
1st Prize Rs.50000/- 598526
2nd Prize Rs.7000/- 03760
3rd Prize Rs.3500/-
29982 41916 45567 53298 65612
70627 78796 82887 86368 99337
4th Prize Rs.200/-
0135 1842 2384 2502 4261 6558 8221
8789 9035 9666
5th Prize Rs.100/-
0727 0749 0751 1021 1175 4375 6691
7597 8627 9291
6th Prize Rs.50/-
0010 1589 3203 4555 6256 7519 8899
0031 1598 3237 4666 6436 7525 8995
0241 1697 3253 4890 6513 7572 9188
0268 1785 3335 5020 6545 7895 9226
0393 1969 3388 5225 6633 7991 9342
0552 2093 3403 5255 6796 8038 9348
0617 2352 3735 5570 6853 8115 9530
0742 2364 3796 5693 6979 8321 9663
0783 2584 3820 5698 7041 8333 9918
0931 2615 3896 5700 7226 8378 9987
1110 2867 3903 5768 7258 8632
1254 2933 4025 6075 7339 8633
1392 3047 4331 6113 7362 8681
1409 3056 4369 6116 7504 8839
1519 3067 4374 6201 7506 8853

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:28/01/24
DAY - NALLANERAM SERIES  Dr No:223
1st Prize Rs.50000/- 816162
2nd Prize Rs.7000/- 58335
3rd Prize Rs.3500/-
00560 01649 11088 12082 18764
35866 52567 57336 61086 65558
4th Prize Rs.200/-
2021 3019 3079 3641 3961 4859 6623
7574 7719 9745
5th Prize Rs.100/-
0402 1227 3093 3238 4072 6250 7328
7792 7924 9394
6th Prize Rs.50/-
0035 1184 2634 4174 5231 6647 8712
0177 1490 2637 4225 5398 6849 8791
0194 1474 2657 4237 5540 6864 8836
0289 1626 2716 4319 5549 6874 8865
0399 1882 2915 4397 5626 7230 8985
0413 1912 2963 4537 5690 7337 9093
0492 1938 3015 4552 5786 7116 9229
0521 2040 3067 4558 5937 7153 9436
0533 2069 3139 4570 5940 7943 9492
0563 2155 3275 4624 5970 7975 9943
0594 2254 3350 4742 6067 8210
0775 2373 3537 4795 6157 8217
0826 2436 3839 5034 6261 8277
0930 2509 3972 5081 6314 8303
1077 2518 4030 5119 6481 8548

DAY - MANI SERIES  Dr No:82
1st Prize Rs.50000/- 657498
2nd Prize Rs.7000/- 99939
3rd Prize Rs.3500/-
21964 22190 32020 37306 45715
64331 65918 70098 70431 99917
4th Prize Rs.200/-
0832 3181 3771 3796 5523 6277 7576
7986 8134 9752
5th Prize Rs.100/-
1854 2147 2677 3639 3917 4536 4678
5698 6049 6075
6th Prize Rs.50/-
0007 1224 2476 4056 6195 7388 8956
0114 1242 2524 4440 6285 7418 9047
0207 1250 2638 4531 6313 7597 9155
0522 1309 2653 4577 6349 7650 9202
0567 1438 2833 4618 6461 7832 9300
0580 1444 2910 4764 6496 7870 9390
0619 1463 2959 4769 6622 8072 9397
0663 1464 2974 4783 6844 8192 9556
0694 1664 3003 4845 6860 8249 9664
0779 1829 3073 4878 6915 8301 9766
0879 1930 3101 5263 6965 8322
0882 2032 3291 5299 7021 8368
0995 2099 3382 5307 7167 8469
1022 2274 3885 5681 7260 8560
1039 2431 3935 5896 7266 8908

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:28/01/24
DAY - KUMARAN SERIES  Dr No:223
1st Prize Rs.50000/- 936595
2nd Prize Rs.7000/- 49799
3rd Prize Rs.3500/-
00254 06529 10785 14955 25835
44842 46103 52356 60997 86265
4th Prize Rs.200/-
0288 0390 0592 2403 4426 5700 5929
7241 7414 7843
5th Prize Rs.100/-
1330 2653 2974 3227 4883 5376 7540
7563 7780 9529
6th Prize Rs.50/-
0052 1596 3201 4911 6223 7638 9175
0459 1701 3330 5453 6319 7650 9231
0687 1810 3343 5651 6423 7847 9282
0780 1845 3643 5699 6516 8057 9456
0722 1861 3673 5746 6558 8197 9577
0845 1900 3845 5792 6605 8218 9615
0941 1924 3854 5799 6671 8442 9667
1252 2019 4109 5829 6801 8443 9675
1340 2118 4162 5963 6898 8485 9885
1370 2220 4339 5967 6965 8576 9916
1407 2515 4464 5977 6975 8695
1420 2697 4556 6053 7291 8830
1426 2723 4688 6092 7343 8868
1478 2996 4819 6154 7344 8950
1510 3164 4896 6221 7495 9012

DAY - VISHNU SERIES  Dr No:223
1st Prize Rs.50000/- 937993
2nd Prize Rs.7000/- 63899
3rd Prize Rs.3500/-
14359 22834 47366 48587 53055
53386 53473 64935 72630 91401
4th Prize Rs.200/-
0445 1518 2747 4191 4674 4860 5858
7888 9706 9990
5th Prize Rs.100/-
1322 2140 2552 3146 4607 6080 6315
7432 9113 9375
6th Prize Rs.50/-
0123 1501 3536 5076 6428 7820 8995
0152 1808 3545 5190 6560 7894 9085
0465 2149 3724 5228 6606 8044 9270
0526 2172 3956 5395 6846 8111 9277
0697 2394 4000 5614 6939 8134 9284
0770 2417 4030 5671 6986 8145 9500
0808 2565 4037 5685 7003 8414 9555
0960 2669 4054 5770 7148 8440 9642
1047 2829 4203 5791 7270 8507 9754
1155 2939 4318 5890 7295 8526 9911
1225 3229 4668 5955 7312 8571
1241 3273 4778 6075 7354 8655
1261 3286 4788 6143 7447 8792
1338 3290 4894 6167 7687 8862
1420 3347 5035 6348 7739 8903

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:28/01/24
SWARNALAXMI SERIES  Dr No:223
1st Prize Rs.50000/- 824681
2nd Prize Rs.7000/- 46699
3rd Prize Rs.3500/-
13673 24250 35527 46180 57355
68278 79361 81127 81956 92428
4th Prize Rs.200/-
0322 2712 3246 3384 3684 3790 4847
5965 8559 8995
5th Prize Rs.100/-
0645 1039 2004 2801 3157 6306 6396
8434 8977 9689
6th Prize Rs.50/-
0079 1324 2843 4222 5491 7241 9125
0266 1393 2944 4242 5546 7509 9296
0401 1445 3045 4274 5624 7666 9544
0448 1483 3573 4385 5628 7711 9592
0537 1566 3619 4518 5713 7786 9619
0546 1617 3741 4576 5714 7841 9617
0633 1683 3743 4622 5776 7847 9856
0768 1702 3875 4695 6079 7872 9884
0874 1765 3945 4807 6081 8180 9902
0964 1962 4064 4960 6213 8208 9917
0986 2143 4096 5087 6232 8294
0991 2451 4094 5147 6514 8371
1065 2511 4134 5320 6534 8605
1217 2535 4220 5362 7070 8658
1241 2733 4223 5440 7204 9058

DAY - LION SERIES  Dr No:82
1st Prize Rs.50000/- 612865
2nd Prize Rs.7000/- 45564
3rd Prize Rs.3500/-
12667 23599 34172 34931 45951
56579 67497 78688 89205 91276
4th Prize Rs.200/-
0242 1972 3496 3848 5192 6092 7750
8163 9247 9471
5th Prize Rs.100/-
1277 2236 2934 3306 4074 4160 6066
7460 7626 8915
6th Prize Rs.50/-
0836 2024 3108 5031 6283 7798 9012
0237 2115 3184 5137 6322 7916 9153
0320 2171 3334 5191 6527 7964 9348
0769 2322 3762 5213 6633 8086 9362
0789 2405 3857 5329 6639 8123 9375
1048 2453 3972 5477 6666 8180 9479
1131 2486 4051 5532 6847 8257 9483
1181 2509 4076 5553 7075 8435 9544
1226 2526 4166 5631 7213 8544 9790
1533 2536 4256 5669 7215 8616 9943
1578 2562 4322 5708 7326 8625
1597 2668 4329 5757 7440 8669
1662 2742 4559 6078 7500 8723
1753 2815 4793 6126 7633 8733
1908 2984 4806 6214 7713 8935
```

## రాజకీయాల నుంచి వైదొలగుతున్నా

### - గల్లా జయదేవ్

**విజయవాడ జనవరి 28 ప్రభాతవార్త ప్రతినిధి:** రాజకీయాల నుంచి వైదొలుగుతున్నట్లు గుంటూరు ఎంపి గల్లా జయదేవ్ తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తనను లక్ష్యంగా చేసుకున్న ప్రస్తుత పరిస్థితుల్లో మౌనంగా ఉండలేకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటిం చారు. ఇలాంటి పరిస్థితి వస్తుందని ఎప్పుడూ ఊహించలేదన్న ఆయన తాజా నిర్ణయం తాత్కాలికమేనవి చెప్పారు. గుంటూరులో నిర్వ హించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలతో ఎదు రవుతున్న ఇబ్బందుల్ని చూస్తూ పార్లమెంట్లో మౌనంగా కూర్చోలేను. నాపని పూర్తిగా నిర్వర్తిం చలేకపోతున్నాననే భావన ఉంది. మళ్లీ పోటీ చేసినా గెలుస్తాను. కానీ రాజకీయాల్లో ఉండ కూడదని నిర్ణయం తీసుకున్నా. రెండేళ్ల క్రితం మా నాన్న వ్యాపారాల నుంచి రిటైర్ అయ్యారు. ఈ నేపథ్యంలో రెండింటినీ సమన్వయం చేసు కోవడం కష్టమవుతోంది. అందుకే రాజకీయా లను వదిలేస్తున్నా అని గల్లా జయదేవ్ అన్నారు. ముఖా రాజకీయాల నుంచి దూరంగా ఉన్నట్లు చెప్పిన ఆయన. స్థానిక నాయకులు, ప్రజలను నమ్ముకొని ముందుకు వెళ్లినట్లు పేర్కొన్నారు. రాష్ట్ర సమస్యలు ప్రత్యేకహోదా కోసం పార్లమెంట్‌లో పోరాడా రాజధానిగా అమరావతికే మద్దతిస్తా అన్నారు.

# 21మంది ఐఎఎస్‌ల బదలీ

>> వైజాగ్ జెసి కెఎస్ విశ్వనాథ్‌ను వైజాగ్‌లోనే అడిషనల్ కమిషనర్ గ్రేటర్ విశాఖపట్టణం మున్సిపల్ కార్పొరేషన్‌కు బదిలీ చేశారు. విజయనగరం జెసి కెఎం అశోక్‌ను వైజాగ్ జెసిగా నియమించారు.
ప్రకాశం జిల్లా జెసిగా గోపాలకృష్ణ రోనంకిని బదిలీ చేశారు. పోలవరం ప్రాజెక్టు పరిపాలన అధికారి ప్రవీణ్‌ఆధిత్యను కాకినాడ జాయింట్ కలెక్టర్‌గా బదిలీ చేశారు. కాకినాడ జెసిగా ఉన్న అలేఖ్యను పోలవరం పరిపాలన అధికారిగా బదిలీ చేశారు. సర్వే సెటిల్‌మెంట్ అండ్ ల్యాండ్ రికార్డ్సు అడిషనల్ డైరెక్టర్‌గా ఆర్.గోవిందరావును నియమించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్‌ను విజయనగరం జెసిగా బదిలీ చేశారు. మరో ఐఎఎస్ అధికారి భావనను అల్లూరి సీతారామరాజు జిల్లా జాయింట్ కలెక్టర్‌గా నియమించారు. తిరుపతి మున్సిపల్ కమిషనర్ డి.హరితను ఎపియుఎఫ్ఐడిసి ఎండిగా నియమించారు. న్యూజివీడు సబ్‌కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్‌ను నెల్లూరు జిల్లా జెసిగా నియమించారు. విజయవాడ సబ్‌కలెక్టర్ అతిథిసింగ్‌ను తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా బదిలీ చేశారు. మరో ఐఎఎస్ అధికారిని జి.రేఖారాణిని పబ్లిక్ ఎంటర్‌ప్రైజస్‌శాఖకు బదిలీ చేశారు.

## వచ్చే అంతర్జాతీయ తెలుగు మహాసభలు అమరావతిలో : గజల్ శ్రీనివాస్

**విజయవాడ, జనవరి 28, ప్రభాతవార్త:** అంతర్జాతీయ తెలుగు మహాసభలను 2026 ఫిబ్రవరి 3వతేదీ నుండి మూడురోజులపాటు రాష్ట్రరాజధాని అమరావతిలో నిర్వహించను న్నట్లు ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షులు డాక్టర్ గజల్ శ్రీనివాస్, కార్యదర్శి రెడ్డప్ప ధవేజిలు తెలిపారు. ఆంధ్రమేవ జయతే అన్న స్ఫూర్తితో జరిగే ఈ 3వఅంతర్జాతీయ తెలుగు మహాసభలకు వివిధ దేశాల అధ్యక్షులను, రాయ బారులను, వివిధ రాష్ట్రాల గవర్నర్‌లు, ముఖ్యమంత్రులను ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు సంఘాల ప్రతినిధులు, సాంస్కృతిక సంఘాలను ఆహ్వానించనున్నట్లు వారు తెలిపారు. తెలుగురాష్ట్రంలో జరిగే ఈకార్యక్ర మాన్ని పెద్దఉత్సవంలా నిర్వహించేందుకు ఇప్పటి నుండే సన్నద్ధం అవుతున్నట్లు చెప్పారు.

### వారం - వర్జ్యం

తేది : 29-01-2024, సోమవారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
పుష్య మాసం, ఉత్తరాయణం
హేమంత ఋతువు, బహుళపక్షం
విదియ పూర్తి, పూర్వ ఫల్గుణి సా.6.56
వ.రా.3.05-4.54,దు.ము.12.51-1.36
2) ము.3.07-3.52, శ్రావణ కార్తె
శుభసమయం ఉ.9.10.-9.45
రాహుకాలం-ఉ.7.30-9.00 వరకు

### వారఫలం

**మేషం:** సమీప బంధువులను కలుస్తారు. వ్యాపార లావాదేవీలు అనుకూలంగా ఉంటాయి.

**వృషభం:** జీవితభాగస్వామి సహాయ సహకారాలు అందుకుంటారు. సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు.

**మిథునం:** ముఖ్యమైన సమస్యలు పరిష్కారమవుతాయి. గృహ సంబంధిత ఖర్చులు అధికమవుతాయి.

**కర్కాటకం:** ఆర్థిక పరిస్థితి అను కూలంగా ఉంటుంది. ప్రయాణాలలో పరిచయాలు ఏర్పడతాయి.

**సింహం:** ముఖ్యమైన వ్యవహారాలలో సొంత నిర్ణయాలకు ప్రాముఖ్యతనివ్వండి. ధనలాభం.

**కన్య:** విలువైన వస్తువుల భద్రతపట్ల అప్రమత్తత వహించండి. అనుకూల ఫలితాలను సాధిస్తారు.

**తుల:** గతంలో చేజారిన అవకాశాలు ఇప్పుడు అందివస్తాయి. నూతన ప్రదేశాలను సందర్శిస్తారు.

**వృశ్చికం:** ఆరోగ్య సూత్రాలు క్రమంతప్పకుండా పాటించాలని నిర్ణయించుకుంటారు. ధనలాభం.

**ధనుస్సు:** కొనుగోలు అమ్మకాలకు ఎక్కువ సమయం కేటాయిస్తారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేస్తారు.

**మకరం:** వినోద కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొంటారు. ఋణాలు వసూలు అవుతాయి.

**కుంభం:** గృహోపకరణ సామాగ్రిని సమకూర్చుకుంటారు. మానసిక వత్తిడి నుండి బయటపడతారు.

**మీనం:** బంధువులు శ్రేయోభిలాషులతో ఉల్లాసంగా గడుపుతారు. వాహనయోగ సూచన.

# కంటైనర్ టెర్మినల్‌ను మూసివేయడం లేదు



## కృష్ణపట్నం పోర్టు సిఇఒ జిజేరావు

**ముత్తుకూరు(నెల్లూరు) ,జనవరి28,ప్రభాతవార్త:** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోని ఆదాని కృష్ణపట్నం పోర్టు లిమిటెడ్ తన కంటైనర్ కార్యకలాపాలను మూసివేసి దానిని కట్టుపల్లి పోర్టుకు మారుస్తున్నట్లు ఇటీవల మీడియాలో వచ్చిన కథనాలను ఆదాని కృష్ణపట్నం పోర్టు తరుపున పోర్టు సీఈవో జిజెరావు ఖండించారు.

ఆదివారం కృష్ణపట్నం పోర్టులో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆదాని ఓడరేవులు,ప్రత్యేక ఆర్థిక మండలి గత కొన్ని సంవత్సరాలుగా అద్భుతమైన వృద్ధి సాధిస్తుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఆదాని కృష్ణపట్నం పోర్టు కూడా వృద్ధి వాటాలో తన వ్యాపారాన్ని క్రమంగా పెంచుకుంటూ ఉంది. మా కంటైనర్ కార్యకలాపాలను కొనసాగిస్తున్నామని మరియు రాబోయే సంవత్సరాల్లో వాటిని మరింత బలోపేతం చేస్తామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.ఆదాని కృష్ణపట్నం పోర్టు ఆదాని గ్రూప్‌లో చాలా ప్రధానమైన పోర్టు ప్రతి ఏడాది తన కార్యకలాపాలను విస్తరించడంతోపాటు మరింత బలోపేతం చేయడంలో నిరంతరం దృష్టి సారిస్తున్నట్లు ఆయన వివరించారు. భవిష్యత్తులో కూడా కృష్ణపట్నం పోర్టులో కంటైనర్ టర్మినల్ నిర్వహించడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఆదాని గ్రూపులో ఉద్యోగుల ద్వారా నడిచే సంస్థని అందువలన ఉద్యోగులను తొలగించడం సమస్య ఉత్పన్నం కాదని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు.ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యం మోడల్‌లో భాగంగా మేము ప్రభుత్వానికి ఆదాని వాటాను క్రమం తప్పకుండా చెల్లించడం జరుగుతుందని వివరించారు. ఆదాని కృష్ణపట్నం పోర్టు ఆంధ్రప్రదేశ్ సమగ్ర అభివృద్ధికి తోడ్పడుతూ ఉందన్నారు.కృష్ణపట్నం పోర్టు అంతర్జాతీయ ప్రమాణాలతో అన్ని వాతావరణ స్థితిలో పోర్టు తన సేవలను అందిస్తున్న కృష్ణపట్నం పోర్టు లోతైన నౌకాశ్రయం దీంతో పెద్దపెద్ద నౌకలు పోర్టులో కార్యకలాపాలు నిర్వహించేందుకు అనువైన పోర్టు అని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.రైలు రోడ్డు మార్గాలకు అనువైన పోర్టుని ఆయన వివరించారు.ఎట్టి పరిస్థితుల్లోనూ కంటైనర్ టర్మినల్‌ను తరలించే ప్రసక్తే లేదని మరోసారి మీ ద్వారా తెలియజేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# అంగన్వాడీలు విరోచిత పోరాటంతోనే విజయం

## సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పి.వెంకట్

**రాజవొమ్మంగి, జనవరి 28, ప్రభాతవార్త:** అంగన్‌వాడీలు 42 రోజులు పాటు విరోచిత పోరాటం ఫలితంగానే సమస్యలు పరిష్కారం అయ్యాయని అల్లూరి జిల్లా సిఐటియు ప్రధాన కార్యదర్శి పల్లపు వెంకట్ అన్నారు. అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలకేంద్రంలో ఆదివారం అంగన్‌వాడీ విజయోత్సవ సభ మండల





రాజవొమ్మంగిలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు వెంకట్, సభకు హాజరైన అంగన్వాడీలు

అంగన్వాడీవర్కర్లు, హెల్పర్సు యూనియన్ అధ్యక్షులు చిన్ని కుమారి, ప్రధాన కార్యదర్శి కలింకోట వెంకటలక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా వెంకట్ మాట్లాడుతూ అంగన్వాడీల పోరాట స్ఫూర్తిని జీర్ణించుకోలేక చేస్తున్న విమర్శలపై 11డిమాండ్లను సాధించామని బదులివ్వాలని పిలుపు నిచ్చారు. కార్మికుల పక్షాన పాలక, ప్రతిపక్షపార్టీలు పనిచేయవని అన్నారు. టిడిపి పాలనలో అంగన్వాడీలను గుర్రాలతో తొక్కించారన్నారు. వైసిపి పాలనలో ఇచ్చిన హామీలు అమలుకు 42 రోజులు పోరాటం చేయాల్సి వచ్చిందని వెల్లడించారు. పెట్టుబడిదారులు, కార్పోరేట్ సంస్థలకు అనుకూలంగా పాలకులు ఉంటున్నారని ఆరోపించారు. అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. మన సమస్యలపై శాసన మండలిలో పిడిఎఫ్ ఎమ్మెల్సీలు ఒక్కరే చర్చించారన్నారు. జిల్లా అంగన్‌వాడీ వర్కర్సు, హెల్పర్సు యూనియన్ ప్రధాన కార్యదర్శి బి.నిర్మల మాట్లాడుతూ అంగన్‌వాడీల పోరాటం మిగతావారికి ఆదర్శంగా నిలిచిందన్నారు. గిరిజన సంఘ రాష్ట్ర అద్యక్షులు లోతా రామారావు మాట్లాడుతూ అంగన్‌వాడీల ఉద్యమం ఒక చరిత్ర అని అన్నారు. ప్రభుత్వానికి దీటుగా సిఐటియుప్రణాళికా బద్ధంగావ్యవహరించడం వలనే అంగన్వాడీల విజయం సాదించగలిగాయని అన్నారు. అనంతరం వెంకట్, నిర్మల, గిరిజన సంఘ రాష్ట్ర అద్యక్షులు లోతా రామారావు,సిఐటియు జిల్లా ఉపాద్యక్షులు పుట్టా రామరాజు, శాంతిరాజు, డివైఎఫ్‌నాయకులు టి.శ్రీనివాస్, కుమారి, వెంకటలక్ష్మిలను వర్కర్లు, హెల్పర్లు శాలువాలను కప్పి సత్కరించారు. వెంకట్, నిర్మల కేక్‌ను కట్ చేసి అందరికీ పంపిణీ చేసారు. విజయోత్సవంలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు నిర్వహించారు.

ఈకార్యక్రమంలో యూనియన్ నాయకులు ఎల్.సత్యవతి, రాజేశ్వరి, భవాని,రాధ, వీరలక్ష్మి,చిన్నమ్ములు,మంగ,రమణి,సుందరమ్మ పాల్గొన్నారు.

# ఆలయ ఆస్తుల పరిరక్షణకు ఎండోమెంట్స్ చట్టసవరణ

## గవర్నర్ ఆమోదం: డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ

**విజయవాడ,జనవరి 28,ప్రభాతవార్తప్రతినిధి:** దేవాలయాల ఆస్తుల పరిరక్షణ కోసం ఎండోమెంట్స్ యాక్ట్‌కు సవరణ చేసేందుకు ఏపీ గవర్నర్ ఆమోదం తెలిపారు.దేవాదాయశాఖా మంత్రిత్వ శాఖ బాధ్యులు ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ ఈ విషయాన్ని మీడియాకు వెల్లడించారు.దేవాదాయ చట్టం సెక్షన్ 83లో మార్పులు చేర్పులతో దేవాలయ ఆస్తుల పరిరక్షణ జరుగుతుందన్నారు.దేవాలయాల భూములు ఆక్రమణలను అడ్డుకోవడం కోసం రాష్ట్ర,జిల్లా స్థాయి కమిటీలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయిలోనే సీసీఎల్ఏ, జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టరు అధ్యక్షతన కమిటీలు ఉంటాయన్నారు. రాష్ట్రంలో 4.53 లక్షల ఎకరాల దేవాలయాల భూములు ఉన్నాయన్నారు. దేవాలయాల భూములంటే కొందరికి ఎండోమెంట్ పోరంబోక భూములు అన్న అభిప్రాయం ఉందన్నారు.దుర్గగుడిలో ఈవో, పాలకవర్గం నడుమ వివాదాలు ఉన్నయంటూ వస్తున్న ప్రచారంలో నిజం లేదన్నారు,అయితే పాలకవర్గం తన పరిధిని తెలుసుకోవాలన్నారు. వారి విధులు బాధ్యతలపై త్వరలోనే అవగాహన



కల్పిస్తామన్నారు.రాష్ట్రంలో దేవాలయాల అభివృద్ధికి కీలక చర్యలు తీసుకుంటున్నామన్నారు.ఆలయాల్లో అవినీతి,అక్రమాలను అదుపులో ఉంచేందుకు చర్యలు చేపట్టామన్నారు. ప్రతి మూడు నెలలకు ఒక సారి ప్రధాన ఆలయాల్లో అంతర్గత బదిలీలు ఉంటాయన్నారు.ప్రతి ఆలయంలో భద్రతా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

# గుండెపోటు మరణాలకు కళ్లెం

**విజయవాడ,జనవరి28,ప్రభాతవార్తప్రతినిది:** గుండెపోటు సమస్యలు, మరణాలు పెరుగుతున్న క్రమంలో వాటి నివారణకు సీఎం వైఎస్. జగన్ ఆదేశాలకు అనుగుణంగా ప్రభుత్వం కార్యచరణ ప్రణాళికను చేపట్టింది. ఎస్‌టీ ఎలివేషన్ మయోకార్డియల్ ఇన్‌ఫార్‌క్షన్(స్టెమి) పేరుతో ఈ ప్రణాళికను రాష్ట్రమంతటా అమలులోకి తీసుకుని వస్తారు.గ్రామీణ ప్రజలకు గోల్డెన్ అవర్(గుండెపోటు లక్షణాలు కన్పించే మొదటి 40 నిమిషాల్లో)లోపు చికిత్సను అందిస్తారు. ప్రస్తుతం తిరుపతిలో పైలెట్ ప్రాజెక్టు అమలవున్న స్టెమి అంతానికిజనవరి నాటికి రాష్ట్రమంతటి విస్తరిస్తారు.ఈ కార్యక్రమాన్ని విలేజీ క్లినిక్ స్థాయి నుంచి జీజీహెచ్‌లు, బోధనాస్పత్రి స్థాయి అమలు చేసేందుకు అన్ని చర్యలు వేగవంతంగా చేపట్టాలని సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి వైద్యారోగ్యశాఖ కీలక యంత్రాంగానికి ఆదేశాలు జారీ చేసారు.ఏపీ సమాచార,పౌరసంబంధాల శాఖ అందించిన సమాచారాన్ని అనుసరించి క్షేత్రస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ప్రభుత్వ ఆస్పత్రులను ఆధునీకరణ సహా అనేక కార్యక్రమాలను క్రమం తప్పకుండా చేయాలని సీఎం జగన్ ఆదేశాలు జారీ చేసారు.రాష్ట్రంలో పెరుగుతున్న గుండె జబ్బులు, క్యాన్సర్‌పై ప్రత్యేక దృష్టిని పెట్టి కార్డియాలజీ, కార్డియోవాస్కులర్ సేవలను మరింత విస్తృతం చేయాలని సీఎం జగన్ ఆదేశించారు.ప్రజలు గుండెపోటుకు గురైన పరిస్థితుల్లో తక్షణ సేవలు ఇంటికి సమీపంలోనే అందుబాటులో ఉండాలి. వారికి సత్వరవైద్య సేవలు అందాలి.వారిని ప్రాణాపాయ స్థితి నుంచి కాపాడేందుకు వీలుగా మన ప్రభుత్వ ప్రణాళిక ఉండాలి.రాష్ట్రంలో సంభవిస్తున్న మరణాల్లో 32.4శాతం గుండె సంబంధిత వ్యాధుల కారణంగాన ఉంటున్నాయి. రాష్ట్రంలో వైద్యాధికారుల అంచనాలను అనుసరించి 38లక్షల

## 'స్టెమి' పేరిట వినూత్న కార్యక్రమం

## ఇప్పటికే రుయా ఆస్పత్రిలో అమలు

## వచ్చే జనవరికి రాష్ట్రమంతా విస్తరణ

## సెప్టెంబర్ 29 నుంచి కర్నూలు, గుంటూరు, విశాఖలో అమలు

## వివిధ ఆస్పత్రుల్లో రూ.120 కోట్లతో క్యాథ్‌ల్యాబ్‌లు: సీఎం జగన్



మందికిపైగా హృద్రోగ బాధితులున్నారు.నాన్ కమ్యూనికబులహ్ డీసీజెస్(ఎస్‌సీడీ)లో గుండె జబ్బులదే అగ్రస్థానంగా ఉంది.ఈ క్రమంలో ప్రజారోగ్యంపై ప్రత్యేక శ్రద్ధతో పక్కా ప్రణాళిక ఎన్‌సీడీ అమలు చేయాలి.ఫ్యామిలీ డాక్టర్ విధానం ద్వారా బీపీ, షుగర్,ఇతర ఎన్‌సీడీ వ్యాధిగ్రస్తుల ఆరోగ్యంపై నిరంతర ఫాలో అఫ్ ఉంచుతున్నారు. ముఖ్యంగా గుండె జబ్బులు,క్యాన్సర్ వ్యాధులపై దృష్టిపెడతారు.సత్వరమే నాణ్యమైన చికిత్సను అందించడం ద్వారా మరణాల కట్టడికి చర్యలు తీసుకుంటున్నారు.ఇక రాష్ట్రంలో ఇప్పటికే ఎస్‌టీ ఎలివేషన్ మయోకార్డియల్ ఇన్‌ఫార్‌క్షన్(స్టెమి) తిరుపతి రుయా ఆస్పత్రిలో దీనిని పైలెట్ ప్రాజెక్ట్‌గా వైద్య,ఆరోగ్య శాఖలో అమలులో పెట్టింది. రెండో దశ పైలెట్ ప్రాజెక్టు కర్నూలు, గుంటూరు, విశాఖ పట్టణం కేంద్రంగా ప్రాజెక్టును అమలు చేస్తారు. మాసాంతం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా విస్తరిస్తారు.ఈ లోగా 11 పాత బోధనాస్పత్రుల్లో కార్డియాలజీ, కార్డియో వాసుక్కులర్(సీటీవీఎస్) విభాగాలను బలోపేతం చేస్తారు.ఈ విభాగాల్లో పనిచేసేందుకు 94 పోస్టులను ప్రభుత్వం మంజూరు చేసింది. కార్డియాలజీ,క్యాథ్‌ల్యాబ్ సీటీవీఎస్ విభాగాల్లో వీరు పనిచేస్తారు,వివిధ ఆస్పత్రుల్లో రూ.120 కోట్లతో క్యాథ్‌ల్యాబ్‌లును సమకూర్చింది.విద్య,వైద్య వ్యవస్థల్లో ప్రజా ప్రయోజిత సంస్కరణలు తీసుకుని రావాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి పునరుద్ఘాటించారు. అందులో భాగంగానే దేశంలోనే ఎక్కడా లేని రీతిలో వైద్యఆరోగ్యంలో విప్లవాత్మక మార్పులను తీసుకుని వచ్చామన్నారు.ఆరోగ్యశ్రీ, ఆరోగ్య ఆసరా కార్యక్రమాలతో పాటుగా గ్రామీణ ప్రాంతాల్లో ఇంటి ముంగిటికి వైద్య సేవలను అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు.చరిత్రలో ఎన్నడులేని రీతిలో రూ.వేలకోట్లు వ్యయం చేసి వైద్యరంగంలో అనుహ్యామార్పులు తీసుకుని వచ్చామన్నారు. వైద్యఆరోగ్యశాఖ వైద్యులనుంచి అన్ని స్థాయిల ఉద్యోగుల పోస్టులను దాదాపు 53వేల వరకు భర్తీ చేసామన్నారు.నాడు,నేడు కార్యక్రమం కింద ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి బోధనాస్పత్రుల వరకు అభివృద్ధి చేపట్టామన్నారు.దాదాపు 13వేల గ్రామీణ/పట్టణ ప్రాంత క్లినిక్‌లు అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు.ఈ విలేజీ/అర్బన్ క్లినిక్ ప్రతి ఇంటికి కూతవేటు దూరంలో ఉంటాయన్నారు. అవసరమైన అన్ని వైద్యపరీక్షలు జరుగుతాయన్నారు.24గంటలు పాటు పనిచేసే ఈ క్లినిక్‌లో అత్యవసర మందులు అందుబాటులో ఉంటాయన్నారు. ఇప్పుడు గుండె జబ్బులకు ప్రాథమిక చికిత్సను అందించనున్నామని సీఎం జగన్ స్పష్టం చేసారు.అత్యావసర సమయాల్లో సైతం ముందస్తు ప్రాథమిక వైద్యం లభించడమే కాకుండా ఇవి రిఫరల్ ఆస్పత్రులుగా ఉంటాయన్నారు.సమీప ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు(పిహెచ్‌సి) వైద్యులు నిరంతరం వీటిని పర్యవేక్షిస్తారన్నారు. ఆరోగ్యశ్రీలో మరింత సులువుగా వైద్యసేవలు పొందడం గురించి ఎక్కడిక్కడ సైన్‌బోర్డులు ఏర్పాటు చేయాలని సీఎం జగన్ అధికారులను ఆదేశించారు.ఆరోగ్యశ్రీ కింద చికిత్సల సంఖ్యను గణనీయంగా పెంచామన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో జీఎంసీ, డబ్ల్యూహెచ్‌ఓ ప్రమాణాలున్న మందులు ఇస్తున్నామన్నారు.భారీ మార్పులను ఆశించి,దానికి అనుగుణంగా లక్ష్యాలు పెట్టుకున్నామన్నారు. అందుకే విద్య,వైద్య సహా కీలకరంగాలను అత్యంత సీరియస్‌గా తీసుకుంటున్నానన్నారు. అనుభవం. సమర్థత ఉన్న అధికారులకు ఆయా శాఖలను అప్పగించామన్నారు.ఒర ముఖ్యమంత్రిగా తాను లక్ష్యాలను నిర్దేశిస్తానన్నారు వాటిని సీరియస్‌గా తీసుకుని ఆ లక్ష్యాలను అందుకునేందుకు యజ్ఞంలా అధికారులు పనిచేయాలన్నారు.శాఖాధిపతులు వారి కింద పనిచేస్తున్న సిబ్బంది లక్ష్యాలను సవాళ్ళుగా స్వీకరించాలన్నారు.

# రాజన్న వారసురాలు షర్మిలే!

## కాంగ్రెస్ టికెట్ కోసం క్యూలు

## డిసిసి అధ్యక్షుడు కామన



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జనవరి 28, ప్రభాతవార్త:** పేద బడుగుల ఆశాజ్యోతి దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డికి నిజమైన వారసురాలు వైఎస్ షర్మిల మాత్రమేనని అంబేద్కర్ కోనసీమ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కామన ప్రభాకరరావు పేర్కొన్నారు. మండపేట ఏడిద రోడ్డులోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో కామన పాల్గొని మాట్లాడారు. రాజశేఖర్‌రెడ్డికి కాంగ్రెస్ పార్టీ అంటే ప్రాణమన్నారు. ఆయన తుదిశ్వాస వరకూ కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగారన్నారు. మరోవైపు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సైతం రాజన్నకు పెద్దపీట వేసిందన్నారు. రెండుసార్లు ప్రదేశ కాంగ్రెస్ కమిటీ ప్రెసిడెంట్ గానూ, రెండు సార్లు రాష్ట్ర ముఖ్యమంత్రి గానూ అవకాశం కల్పించిందన్నారు. రాజశేఖర్ రెడ్డి ఫోటో పెట్టుకునే హక్కు కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఉందన్నారు. ముఖ్యమంత్రి జగన్ ఒక కొడుకుగా తండ్రి ఫోటో వాడుకోవచ్చేమో గానీ పార్టీ పరంగా మాత్రం ఆయన ఫోటో వాడే నైతిక హక్కు జగన్‌కు లేదన్నారు. రాజన్న నిజమైన వారసురాలు షర్మిల మాత్రమేనన్నారు. షర్మిలమ్మ వచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం వచ్చిందన్నారు.టికెట్‌లు కోసం ఆశావాహులు పోటెత్తుతున్నారన్నారు. అటు కేంద్రంలోనూ ఇటు రాష్ట్రంలోనూ ఈ సారి కాంగ్రెస్ పార్టీ విజమ ఢంకా మ్రోగించడం ఖాయమన్నారు.ప్రధానమంత్రిగా రాహుల్‌గాంధీ,ముఖ్యమంత్రిగా షర్మిలాలు ప్రమాణ స్వీకారంచేసి తీరుతారన్నారు. రెట్టించిన ఉత్సాహంతో కాంగ్రెస్ శ్రేణులంతా కష్టించి పనిచేయాలని కామన పిలుపునిచ్చారు. మరోవైపు కొన్నిపార్టీల వారు షర్మిలపై అవాకులు చవాకులు పేలు తున్నారని,ఎటువంటి వారి తాటతీస్తామని హెచ్చరించారు.షర్మిలకు చిన్న అపకారంతలపెట్టినా కాంగ్రెస్ పార్టీఅంతాకలిసి బుద్ధిచెబుతుందని హెచ్చరించారు.

# అయోధ్యలో బాలరాముని ప్రాణ ప్రతిష్ఠ అపూర్వం

## రాజమండ్రిలో వీర శివాజీ విగ్రహం త్వరలో ఏర్పాటు

## భారీ హిందూ సంగమంలో ఎంపీ భరత్



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జనవరి 28, ప్రభాతవార్త:** హిందువుల వందల ఏళ్ళనాటి కోరిక అయిన అయోధ్యలో బాల రాముని ప్రాణ ప్రతిష్ట నిర్వహించడం, ఎంతో పవిత్రమైన.. అద్భుతమైన ఆ కార్యక్రమాన్ని వీక్షించే మహద్భాగ్యం కలగడం మన పూర్వజన్మ సుకృతం అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ చీఫ్‌విప్, రాజమండ్రి ఎంపీ మార్గాని భరత్‌రామ్ అన్నారు. ఆదివారం నగరంలోని ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో శ్రీరామ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో భారీ హిందూ సంగమం నిర్వహించారు. అయోధ్యలో శ్రీ బాల రాముని ప్రాణ ప్రతిష్టా మహోత్సవాన్ని పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. కార్యక్రమానికి హిందూ జాగరణ సమితి ప్రతినిధి ఆలే శ్యాం కుమార్, కాకినాడ శ్రీ పీఠం నిర్వాహకులు పరిపూర్ణానంద స్వామి విచ్చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీ భరత్ మాట్లాడుతూ కళలకు పుట్టినిల్లు, ఉభయ తెలుగు రాష్ట్రాలకూ సాంస్కృతిక రాజధాని అయిన రాజమండ్రిలో ఇంత పెద్ద ఎత్తున హిందూ సంగమం నిర్వహించడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. అయోధ్యలో బాల రాముని ప్రాణ ప్రతిష్ట రోజున రాజమండ్రి నగరంలో అత్యంత భారీ ఎత్తున శోభాయాత్ర నిర్వహించామని, రాముని కళ్యాణం, రామ పట్టాభిషేకం ఎంతో వేడుకగా వేలాదిమంది భక్తుల సమక్షంలో నిర్వహించామని తెలిపారు. కొంతమంది చేసిన విజ్ఞప్తి మేరకు రాజమండ్రి నగరంలో నందం గనిరాజు జంక్షన్ వద్ద ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. గుర్రంపై కత్తి పట్టుకుని సవాల్ విసురుతున్నట్టు ఉండే వీర శివాజీ విగ్రహాన్ని సాధ్యమైనంత త్వరగా ఏర్పాటు చేస్తానని ఎంపీ భరత్ ప్రకటించగానే కార్యక్రమానికి హాజరైన అశేష జనం ఛత్రపతి శివాజీ పేరుతో కొద్ది సెకన్ల పాటు నినాదాలివ్వడంతో ఆర్ట్స్ కళాశాల ప్రాంగణం మార్మోగింది. ఈ కార్యక్రమంలో హిందూ జాగరణ సమితి గౌరవ అధ్యక్షుడు డాక్టర్ కర్రి రామారెడ్డి, సమితి అధ్యక్షుడు దినేష్ వైష్ణవ్, ఉపాధ్యక్షుడు గుండెపూడి సురేష్, కోశాధికారి బండ్ల రామ శంకర్, ఓలేటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల శంఖరావాన్ని పూరించిన ప్రధాన రాజకీయ పార్టీలు

**సచివాలయం, జనవరి 28, ప్రభాతవార్త:** ఎన్నికలకు సమయం దగ్గర పడే కొద్దీ ప్రధాన రాజకీయ పార్టీల నాయకులతో పాటు ప్రజల్లో కూడా ఆసక్తితో పాటు ఉత్కంఠ రోజురోజుకు పెరిగిపోతుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మార్చి లేదా ఏప్రిల్ నెలలో లోక్‌సభతో పాటు అసెంబ్లీకి కూడా ఎన్నికల షెడ్యూలు ప్రకటనలు వెలువడే అవవకాశం ఉందని ఊహాగానాలు రావటంతో అధికార, ప్రతిపక్ష రాజకీయ పార్టీల నాయకులు ఎవరికి వారు ఎత్తుకుపై ఎత్తులు వేస్తున్నారు. తమ పార్టీ అధికారంలో వస్తే రానున్న ఐదేళ్లల్లో రాష్ట్రాభివృద్ధితో పాటు ప్రజా సంక్షేమానికి పెద్ద పీట వేస్తామనే ప్రచారంతో, ప్రజలను ఆకర్షించి వారి వైపుకు తిప్పుకోవడానికి రాజకీయ పార్టీల నాయకులు నానా తంటాలు పడుతున్నారు. రానున్న ఎన్నికల్లో అధికారం కోసం రాజకీయంగా ఒక పార్టీపై మరొక పార్టీ నాయకులు విమర్శలు చేసుకుంటున్నారు. అధికార వైఎస్సార్సీపీ సర్కారు మాత్రం వివిధ పథకాల కింద లబ్దిదారుల ఖాతాల్లోకి నేరుగా దాదాపు రూ.2.50 లక్షల కోట్లకుపైగా నగదును బదిలీ చేయడం జరిగిందని, దీని ద్వారా అవినీతి, అక్రమాలను అరికట్టామని వెల్లడిస్తుంది. అప్పుడప్పుడూ నిధులు కొరత ఉన్నప్పటికి పేద, మధ్యతరగతి ప్రజలకు అందిస్తున్న సంక్షేమ

## ప్రజల్లో ఆసక్తి, ఉత్కంఠ

## జగన్ ఒంటరిగా...

## చంద్రబాబు, పవన్ కలిసి, పురందేశ్వరి, షర్మిల విడివిడిగా

## ప్రజలను ఆకర్షించడానికి నానా తంటాలు పడుతున్న రాజకీయ పార్టీలు

పథకాల కింద ఇస్తున్న డబ్బును మాత్రం లబ్దిదారుల ఖాతాల్లోకి జాప్యం కాకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుందంటున్నారు. ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు, కార్యక్రమాలే రానున్న ఎన్నికల్లో వైఎస్సార్సీపీ విజయానికి దోహదపడతాయని ఆ పార్టీ నాయకులు అభిప్రాయపడుతున్నారు. నాలుగున్నర ఎళ్లుగా ప్రభుత్వ పాలనపై దృష్టి సారించిన సీఎం జగన్ గత నెల, రెండు నెలల నుండి పార్టీ కార్యక్రమాలపై కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. అందులో భాగంగానే దాదాపు 58 ఎమ్మెల్యే, ఎంపీ స్థానాలలో పైగా కొత్త అభ్యర్థులను సమన్వయ కర్తలుగా నియమించడం జరిగింది. దీంతో రానున్న ఎన్నికల్లో టిక్కెట్ ఆశించి భంగపడుతున్న కొందరు ఎమ్మెల్యేలు, ఎంపీలు అసంతృప్తిగా, మరికొందరు పార్టీ మారే ఆలోచనలో ఉండగా, మరికొందరు ఎమ్మెల్యేలు మాత్రం వైఎస్సార్సీపీ అధినేత, సీఎం జగన్ తీసుకున్న నిర్ణయానికి, పార్టీ నిర్ణయానికి కట్టుబడి రానున్న ఎన్నికల్లో వైఎస్సార్సీపీ విజయానికి కృషి చేస్తామంటున్నారు. సీఎం జగన్ కూడా ఎన్నికల శంఖరావాన్ని పూరించారు. ప్రతిపక్ష నాయకులు, తెలుగుదేశం అధినేత చంద్రబాబు మాత్రం వరుస పెట్టిసభలు, సమావేశాలు నిర్వహిస్తూ ఎన్నికల ప్రచారంలో నిమగ్నమై, అధికార పార్టీ చేసిన తప్పులను ఎండ కడుతూ ప్రజల్లోకి వెళుతూన్నారు. ప్రదానంగా అమరావతిని అభివృద్ది చేయకపోవడం, మూడు రాజధానులంటూ ఒక్క రాజధానిని కూడా నిర్మించలేదంటూ, రాష్ట్రంలో అభివృద్ధి లేదు, పరిశ్రమలు రాలేదు, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు రాలేదు, అవినీతి, అ క్రమాలు అధికార వైసీపీ ప్రభుత్వంలో పెరిగిపోతున్నాయంటూ చంద్రబాబు ప్రజల్లోకి వెళుతున్నారు. అధికార వైసీపీని విమర్శించిన లేక ప్రశ్నించిన వారిపై కూడా అక్రమ కేసులు పెడుతున్నార ంటూ సభల్లో చంద్రబాబు విమర్శిస్తున్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాన్ కూడా అధికార పార్టీ చేసిన తప్పులపై నిప్పులు చెరుగుతున్నారు. తెలుగుదేశం, జనసేన కలిసి రానున్న ఎన్నికల్లో ఉమ్మడిగా పోటి చేయాలని నిర్ణయించుకున్నాయి. బిజెపి, కాంగ్రెస్‌తో పాటు వామపక్షాలు కూడా అధికార వైసీపీ ప్రభుత్వం పైన సీఎం జగన్ పైన కూడా విమర్శలు చేస్తున్నారు. రానున్న ఎన్నికల్లో వైసీపీ ఒంటరిగా పోటికి వెళుతుంటే, తెలుగుదేశం, జనసేన ఇప్పటికే పొత్తులో ఉన్నాయి, వీటితో పాటు బిజెపి, వామపక్షాలు కూడా కలిసి పోటి చేసే అవకాశం ఉందంటున్నారు. షర్మిల రాకతో కాంగ్రెస్‌లో ఓట్ల శాతం పెరిగే అవకాశం ఉంటుందని, ఆ ఓట్లలో ఎక్కువ శాతం వైసీపీ నుంచి వచ్చే అవకాశం ఉంటుందంటున్నారు. రానున్న ఎన్నికల్లో వైసీపీ అధినేత, సీఎం జగన్ ఒక్కరే ఒంటరిగా పోటి చేస్తుంటే, మిగిలిన పార్టీలన్ని కలిసి గాని విడివిడిగా గాని వైపీపి అధినేత సీఎం జగన్‌పై పోటి చేసే అవకాశం ఎక్కువగా ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# రాష్ట్రం మొత్తం మంగళగిరివైపు చూసేలా అభివృద్ధి చేస్తా

## ఐదేళ్లు పట్టించుకోని ప్రభుత్వం ఇపుడు పట్టాల పేరుతో హడావుడి

## టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్

## లోకేష్ సమక్షంలో వందలాది మంది పార్టీలో చేరిక

**అమరావతి, జనవరి 28, ప్రభాతవార్త ప్రతినిధి:** మంగళగిరిలో ఎక్కడా అధికార వైకాపా కన్పించటం లేదని, మరో 72 రోజుల తర్వాత రాష్ట్రమంతా మంగళగిరివైపు చూసేలా అభివృద్ధిచేసి చూపిస్తానని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ అన్నారు. ఆదివారం ఇక్కడ వైకాపాకు చెందిన పలువురు ప్రముఖులతోపాటు 500కు పైగా కుటుంబాలు లోకేష్ సమక్షంలో టిడిపిలో చేరారు. ఈసందర్భంగా వీరందరికీ లోకేష్ తెదేపా కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.అనంతరం లోకేష్ మాట్లాడారు.. 2019లో అతి తక్కువ సమయం ఉండటం వల్ల మంగళగిరి ప్రజల సమస్యలు తెలుసుకోలేక పోయానని చెప్పారు. అయితే 2019లో మంగళగిరిలో ఓడిపో యాక నాలో కసి పెరిగిందన్నారు. ఓడిపోయినా కూడ 29 సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు మంగళగిరిలో అమలు చేస్తున్నానని అన్నారు. గత అయిదేళ్లలో వైకాపా ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఏమీ లేద న్నారు. కనీసం ఒక్క ఇల్లు కూడ కట్టించలేద న్నారు. ఇన్ని రోజులు పట్టించుకోని వైకాపా నాయకులు



ఇపుడు ఇళ్లపట్టాలి స్తామని హడావుడి చేస్తున్నారని లోకేష్ ధ్వజమెత్తారు. 72 రోజుల్లో రాబోయే ఎన్నికల తర్వాత మంగళగిరి తోపాటు రాష్ట్రమంతాపసుపు మయం కాబోతోందన్నారు. అధికారంలోకి వచ్చాక యావత్ రాష్ట్ర ప్రజానీకం మంగళగిరివైపుచూసేలా అభివృద్ధికార్యక్రమాలు చేపట్టి ఆదర్శంగా తీర్చిదిద్దుతానని అన్నారు. నియో జకవర్గ ప్రజలకు ఏకష్టమొచ్చినా తానుకం టికిరెప్పలా చూసుకుంటానని లోకేష్ భరోసా నిచ్చారు. టిడిపిలో చేరిన వారిలో మంగళగిరి రూరల్ మండలం నవులూరుకు చెందిన మాజీ ఎంటిపిసి, వైకాపా నేత షేక్ హసన్‌తోపాటు 50 కుటుంబాలు, నవులూరుకు చెంది కాంగ్రెస్ నేత రుద్ర శ్రీనివాస్ రావుతోపాటు 10కుటుంబాలు చిర్రావూరుకు చెం దిన వైకాపా నేత ముక్కాపాటి ఏసుప్రసాద్‌తోపాటు 60 కుటుంబాలు, మంగళగిరి 24వ వార్డుకు చెందిన వైకాపా నేతే ఉజ్జురి నాగేంద్రంతోపాటు 60 కుటుంబాలు, దుగ్గిరాల మండలం చింతలపూడికి చెందిన మాజీ సర్పంచ్‌లు దోల శివగంట బాబు, రాయపూడి కోటేశ్వరరావుతోపాటు 10 కుటుంబాలు చేరాయి.

వార్త

చదువుకు క్రమశిక్షణ కూడా తోడైతే బంగారానికి తావి అబ్బినట్లుగా ఉంటుంది.

-సర్వేపల్లి రాధాకృష్ణన్

# ఉరి అమలుకు కాదేదీ అనర్హం!

ప్రపంచదేశాల్లో కొన్ని మరణశిక్ష అమలును నిలిపివేస్తే మరికొన్ని దేశాలు ఈ మరణశిక్షను యావజ్జీవ ఖైదుగా మార్చి దోషులకు కొనసాగిస్తున్న సంగతి తెలిసిందే. అరబ్బుదేశాల్లో కొన్నిచోట్ల అయితే ఇప్పటికీ మరణశిక్షను మరింత క్రూరంగా అమలుచేస్తున్నారు. కొన్ని దేశాల్లో అయితే జనం మధ్యనే చనిపోయేంతవరకూ కొట్టిచంపడం జరుగుతున్నది. మరి కొన్ని ప్రాంతాల్లో మతఛాందసవాదంతో తమ దేవుడు చెప్పాడని చెపుతూ అత్యంత కిరాతకమైన మరణశిక్షలు అమలవుతూ వస్తున్నాయి. ప్రాణాంతకమైన ఇంజక్షన్‌లు ఇవ్వడంద్వారా మరణశిక్షను అమలుచేయడం ఒక విధానంగా ఇప్పటివరకూ కొన్ని అభివృద్ధిచెందిన దేశాలు అమలు చేసాయి. మరికొన్నిదేశాల్లో అయితే ఉరికొయ్యకు వేలాడదీసి శిక్షను అమలుచేసారు. భారత్‌లో కూడా ఇటీవలికాలంలో ఈ మరణశిక్ష కొందరు దోషులకుఅమలైంది. ఇప్పుడు కొత్తగా విషవాయువును పంపించడంద్వారా మరణ శిక్షను అమలుచేస్తోంది అగ్రరాజ్యం అమెరికా. ఒక హత్యకేసులో మరణశిక్షను ఎదుర్కొంటూ మూడు దశాబ్దాలుగా తప్పించుకుని తిరుగుతున్న ఒకదోషికి నత్రజని వాయువును పంపించడం ద్వారా ఊపిరి ఆడకుండాచేసి ప్రాణంతీయడం అనేది కొత్తగా వస్తున్నవిధానం. ముందు ముఖానికి మాస్క్‌నుతొడిగి ఆపై అతనికి నైట్రోజెన్ గ్యాస్‌ను పంపిస్తారు.క్రమంగా అచేతనావస్థలోకి వెళ్లి ఆతర్వాత కొద్దిసేపటికే ప్రాణం పోతుందని అధికారుల వాదన. కానీ ఈ హత్యకేసు నిందితునికి అమలుచేసిన శిక్ష సుమారు 22 నిమిషాలపాటు కొనసాగింది.15నిమిషాలపాటు కాళ్లు చేతులు కొట్టుకోవడం కనిపించిందని కుటుంబసభ్యులు కూడా ఆరోపించారు.ఈ శిక్షావిధానాన్ని ఐక్యరాజ్యసమితి, ఇతర యూరోపియన్ దేశాలుసైతం ఖండించాయి. మానవహక్కుల సంఘాల నేతలు ఇది అత్యంతఘోరమైన పాశవిక చర్యఅని వాదించాయి. అసలు మరణశిక్షను అమలుచేయడమే ఘోరమని,చనిపోయేంతవరకూ జీవిత ఖైదు శిక్షవిధిస్తే ఆ దోషికి అదే నిజమైన అసలు శిక్ష అని ఈ సంఘాలు వాదిస్తున్నాయి. ఇందుకు సంబంధించి ఉన్నతన్యాయస్థానాల్లో కూడా సుదీర్ఘకాలం వాదోపవాదనలు జరిగాయి. ఇదొక హర్రర్ సినిమా షూటింగ్‌లో కొనసాగించారని అలబామా కౌంటీజైలు అధికారులపై హక్కులసంఘాల నాయకులు మండిపడుతున్నారు. నైట్రోజెన్ హైపోక్సియా విధానం అత్యంత ప్రమాదకరమైనదని, ఈ విధానాన్ని వెంటనే ఉపసంహరింపచేసి జీవితఖైదును అమలుచేయాలని ఘోషించాయి.శిక్ష అమలు ముందు వరకూ కూడా ఈదోషి తరపు న్యాయవాదులు తమతమ వాదనలు వినిపించినా న్యాయమూర్తి వినలేదు. ఆనాడు హత్యకేసులో బాధితులు అనుభవించిన నరకయాతనకంటే ఎక్కువేమీ కాదని అభిప్రాయపడ్డారు. నైట్రోజెన్ హైపోక్సియా అమలుచేయడంద్వారా శిక్షనుఅమలుచేయాలనే తీర్పుచెప్పడంతో ఈ శిక్షను వెనువెంటనే అమలుచేసారు. అమెరికాలో ఈ నైట్రోజెన్ గ్యాస్‌ద్వారా మరణ శిక్షపడిన మొట్టమొదటి వ్యక్తిగా కెన్నెత్ యూజిన్ స్మిత్ అనే దోషి నిలిచాడు.ఇప్పుడు ఈ విధానాన్నే అమెరికాలోని అలబామా,మిసిసిపీ,ఒక్లహోమా రాష్ట్రాలుఎంచుకున్నాయి.ఇకపై ఇంజక్షన్లను వాడటం కంటే నైట్రోజెన్ గ్యాస్ విడుదల ద్వారా మరణశిక్షను అమలుచేయడమే మంచిది, సులువైనదన్న నిర్ణయానికి వచ్చారు. 1988లో ఒక పాస్టర్ దంపతుల హత్యకేసులో దోషిగా తేలిన స్మిత్‌కు గతంలో ఇంజక్షన్ ఇచ్చి శిక్షను అమలుచేయాలనిచూసారు. అయితే రక్తనాళాలు చిక్కకపోవడంతో శిక్షా సమయం దాటిపోయి వాయిదాపడుతూ వచ్చింది. 2002నుంచి అలబామాలోని హోల్మన్ కరెక్షనల్ ఫెసిలిటీ సెంటర్‌లో ఉన్న స్మిత్‌కు ఈ సారి నైట్రోజెన్ గ్యాస్‌సాయంతో శిక్షఅమలుచేసారు. వాస్తవానికి అమెరికాలోని 50రాష్ట్రాల్లో 27రాష్ట్రాలు ఈమరణ దండనను ఇప్పటివరకూ వివిధ పద్ధతుల్లో అమలుచేస్తున్నాయి. అలాగే అలబామాలో ఎక్కువ సంఖ్యలో ఉరిశిక్ష పడిన ఖైదీలున్నారు. మొత్తం 165 మంది ఉరిశిక్షపడిన ఖైదీలున్నారు. వీరందరికీ కూడా కోర్టులు నిర్దేశించిన గడువులోపు శిక్షను అమలుచేసేస్తున్నారు.2018నుంచి లెథాల్ అనే విషపు ఇంజక్షన్ల ద్వారా దోషులను చంపేందుకు ప్రయత్నించారు.అదే నైట్రోజెన్ హైపోక్సియా అనే కొత్త పద్ధతి ఇప్పుడు వచ్చింది.ఈపద్ధతిలో మొట్టమొదటిశిక్ష అమలైన వ్యక్తి స్మిత్.ఈవ్యవస్థను ఇక అన్నిరాష్ట్రాలే కాదు దేశాలు కూడా అమలుచేసే ప్రమాదం కూడా లేకపోలేదు. సాధారణంగా అయితే బ్రిటిష్ వ్యవస్థలనుంచి ఉరికొయ్యకు బలమైనతాడుసాయంతో శిక్షపడిన వ్యక్తిని చనిపోయేంతవరకూ వేలాడదీయడం ద్వారా అమలుచేసేవారు. కొన్ని దేశాల్లో అయితే తుపాకులతో కాల్చి చంపడం అమలులో ఉంది.భారత్‌లో కొన్నేళ్లు ఈ ఉరిని అమలుచేయకపోయినా ఉగ్రవాదుల కేసుల్లోను, నిర్భయకేసులోను అమలు చేసారు. కఠిన చట్టాలున్న గల్ఫ్‌దేశాల్లో అయితే ఏకంగా జనంమధ్యనే అమలుచేసిన సందర్భాలు కూడా లేకపోలేదు.మొత్తంగాచూస్తే కొత్తగా నైట్రోజెన్ గ్యాస్‌నుపంపించి ఆక్సిజన్‌ను స్తంభింపచేయడంద్వారా మరణశిక్షను అమలు చేయడం మరింతక్రూరమైనదిగా చేస్తున్నవాదనలుబలంగా ఉన్నప్పటికీ అమెరికా పాలకులు మాత్రం ఈశిక్షా విధానమే సరైనదని సమర్థించుకుంటున్నారు. హత్యకేసులో దోషులకు ఇదే సరైనశిక్ష అనివారు పాల్పడిన నేరాల్లో బాధితులు ఎంత నరకయాతన అనుభవించారో దోషికి కూడా తెలియాల్సి ఉంటుందని, అందుకే ఈవిధానం మెరుగైనదన్న వాదనలు కూడాఉన్నాయి.మొత్తంగా చూస్తే ఇప్పుడు ఉరిశిక్షకు బదులుగా వచ్చిన విషతుల్య ఇంజక్షన్ స్థానంలో కొత్తగా వచ్చిన నైట్రోజెన్ గ్యాస్ పంపిణీద్వారా అమలుచేసే మరణదండనలు ఇప్పుడు ప్రపంచ వ్యాప్తం అవుతాయనడంలో ఎలాంటి సందేహంలేదు.

ఔన్నత్యం గల వ్యక్తి ఎన్ని సంవత్సరాలు జీవించవచ్చుననే దాని కంటే ఎంతటి ఉన్నత విలువలు పాటిస్తున్నామనే విషయానికే ప్రాధాన్యతిస్తాడు.

సెనెకా



కోపం ఒక ఘనత అనుకొని, లాభం అనుకుని దానికి లొంగిపోయిన వారికి అందువల్ల కలిగే కీడు అనుభవించక తప్పదు.

తిరుక్కురళ్



# ప్రజావాక్కు



## ఆలోచించి ఓటు వేయండి

ఓటు ప్రజల భవిష్యత్తు మార్పు చేసేలా ఉండాలి. ప్రతి ఓటరు ఆలోచన చేయాలి. మన నాయకులు సేవచేసే నాయకుల వ్యాపారవేత్తలు బాగా గమనించి ఓటు వేయాలి. వారు ఐదు సంవత్సరాలు ఎలా పరిపాలన చేశారు. క్షుణ్ణంగా ఆలోచన చేయాలి. మన రాష్ట్రానికి రాజధాని ఉందా? ప్రాజెక్టులు కడుతున్నారా? రోడ్లు వేస్తున్నారా? సాగునీరు తాగునీరు మీద శ్రద్ధ వహిస్తున్నారా? పెట్రోల్ డీజిల్ కరెంటు ప్రజలకు అందుబాటులో ఉన్నాయా? భూకబ్జాదారులు అణిగిపోయారా? స్త్రీలకు పూర్తి భద్రత ఉందా? మంచి విద్యా,మంచి ఆరోగ్యం ఉందా? పోలీసు వ్యవస్థ ప్రజలకు పూర్తిగా అందుబాటులో ఉన్నారా లేదా లంచగొండితనం ఉందా లేదా ఇలా ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా ఆలోచనచేసి ఓటువేయాలి. మనకు కావాల్సింది సేవ చేసే నాయకులు మాత్రమే వ్యాపారవేత్తలు కాదు.

-కొండమూరి సుబ్బరాయుడు, కడప

## అవగాహన కల్పించాలి

వస్తుసేవలను వినియోగించేవినియోగదారుల హక్కులను కాపాడటానికి ఏమైనా నకిలీవస్తువుల వల్లప్రజలు నష్టపోయినప్పుడు వారు ఫిర్యాదుచేయడానికి కేంద్ర వినియోగదారుల వ్యవహారాలశాఖ పత్రిక టీవీ వంటి ప్రసారమాధ్యమాల ద్వారా ప్రచారాన్ని నిర్వహించేది. కానీ ఇటువంటి ప్రచార కార్యక్రమాలు ప్రస్తుతం ఎలాంటిప్రసార మాధ్యమాల్లో కనిపించడంలేదు. ప్రజలు కొనుగోలు చేసిన వస్తువుల్లో ఏమైనా లోపాలున్నా వాటిలోనాణ్యత ప్రమాణాలు సరిగా లేక పోయినా వాటిని విక్రయించిన వారిపై ఫిర్యాదు చేసి నష్ట పరిహారాన్ని పొందడానికి వినియోగదారుల కమిషన్ అనేది ఒకటుందని చాలామంది ప్రజలకు తెలీదు. కావున వినియోగదారులకు అవగాహన కల్పించాలి.

- ఎన్.రాజు, నల్గొండ

## సిలబస్ మార్చాలి

నేటి సిలబస్ వాస్తవానికి చాలాదూరంగా ఉంది. సిలబస్ అంతా సైన్సుపై పాఠాలుండాలి. మానవతా విలువలు, మోరల్ స్టోరీస్, కంప్యూటర్ సైన్సు, వ్యాధులు వాని నివారణ, వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అవగాహన, నీతిబోధించే కథలు అన్ని మతాలకు సంబంధించిన నీతి కథలు ఉండాలి.

-బి. సుబ్రహ్మణ్యం, విశాఖపట్నం

## తెలుగు వారికి పద్మ పురస్కారాలు

గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఈ యేడాది కేంద్రం ప్రకటించిన పద్మ పురస్కారాలకు తెలుగు రాష్ట్రాల నుంచి 8 మంది ఎంపికయ్యారు. ప్రజా వ్యవహారాల్లో విశేష కృషి చేసినందుకు మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, కళారంగంలో విశిష్ట సేవలందించినందుకు చిరంజీవికి పద్మ విభూషణ్ పురస్కారాలు లభించాయి.దేశంలోనే ఏకైక సంస్కృత కథా కళాకారునిగా ప్రసిద్ధి చెందిన ఉమామహేశ్వరి, కవి రచయిత కూరెళ్ల విఠలాచార్య, భగవద్గీతను బంజారా భాషలోకి అనువాదం చేసిన భాషా ప్రేమికుడు కేతావత్ సోమ్లాల్, చిందుయక్షగాన కళాకారుడు గడ్డం సమ్మయ్య, శిల్పకళాకారుడు వేణు ఆనందాచారి, వారసత్వంగా వచ్చిన కళను వదలకుండా వ్యాప్తి చేస్తున్న బుర్రవీణ వాయిద్య కారుడు దాసరి కొండప్పలకుపద్మశ్రీ పురస్కారాలుదక్కాయి.కళలనుభావితరాలకు అందిస్తున్న కళాకారులకు పురస్కారాలు దక్కడం అభినందనీయం.

-చల్లా చంద్రశేఖర్ రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## ఉచితంగా వైద్యసేవలు అందించాలి

కార్డులు, ఆధార్‌లతో పనిలేకుండా ప్రతిపౌరునికి ఉచిత మందులు, ఉచిత వైద్యం అందేలా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. భారతావనిలో ఉండే ప్రతి వ్యక్తి ఈ దేశ పౌరుడు. ఆధార్‌లు, గుర్తింపు కార్డులు పోవచ్చు. అవన్నీ దగ్గర ఉంచుకుని తిరుగుతారా? అలాగే ప్రతి పౌరునికి ఓటు హక్కు కలిగించాలి. ఓటు వేసే వ్యక్తి ముఖం, వేలిముద్రలు స్వీకరించి, వాటి ఆధారంగా రెండోసారి ఓటు వేసే పరిస్థితి ఉండదు. అలాగే ధనవంతులు ప్రభుత్వ పథకాలను వదులుకోవాలి.అలా చేసినట్లయితే పేదవారికి పెద్ద సహాయం చేసినట్లు అవుతుంది.

-వి.కె. అర్చన, విశాఖపట్నం

## భారత ప్రయాణం ఎటువైపు!

మొన్న పార్లమెంట్‌లో పాస్అయిన బిల్లు అనుమానాలకు దారి తీస్తున్నాయి.కేంద్ర ఎన్నికల కమిషన్ ఒక స్వతంత్ర సంస్థ అని మనకు తెలుసు. మరి ఆస్వతంత్రతను దెబ్బతీయడానికి ఇందులో ప్రభుత్వంజోక్యం చేసుకుంటుంది. ఇది ఎంతమాత్రం ప్రజాస్వామ్యానికి శోభనివ్వదు.అంతేకాదు ప్రభుత్వాన్ని విమర్శిస్తే దేశ ద్రోహం కేసులు పెడుతున్నా పాడుకాలంలో ఉన్నాం. మరి అంతేకాదు నిజంగా ఇప్పుడు భారతదేశం విభిన్నత, రాజ్యాంగంలో పేర్కొన్న ఆశయాలను కాపాడుకోవాలి.అందుకోసం భారతీయులంతా ఒక్కటి కావాలి.

-భారత అవినాష్, హైదరాబాద్

# విస్తరిస్తున్న ఆహార భద్రతా సమస్య

**ఐక్యరాజ్యసమితి ప్రకారం మన దేశం ప్రపం చంలో 9వ అతిపెద్ద వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతిదారు. ఇక్కడ మన అనేక ఆకలి కడుపులు నింపాలి. దీనితో పాటు ఆహార సమస్య ప్రపంచం అంతటిది కూడా. 'తనకుమాలిన ధర్మం'లా కాకుండా ఇక్కడి మన అవసరాలు తీర్చుకుంటూనే, ఆయాదేశాల్లో ఆకలిగొన్న మానవాళి అందరి కొరకు వివిధరూపాల్లో మనవంతు సహకారం అందించాలి. ఇం దుకు అవసరమైన సమస్త సత్వర చర్యలు సమర్థవంతంగా చేపట్టాలి. ప్రపంచమంతా పలు చోట్ల వివిధ ప్రస్తుత/ చారిత్రక కారణాలతో నెలకొన్న ఉద్రిక్తల రీత్యా అన్నిదేశాలు సమస్త సంకుచితాలకు అతీతంగా వారివారి ప్రజానీకం ఆహార ఇతర అత్యవసరాలు తీర్చడంలో పరస్పర సహకారంకై ముందుకు రావాల్సిన ఆవశ్యకత ఎంతైన ఉంది.**

బి.లలితానంద ప్రసాద్

పర్యావరణం ప్రమాణాల పతనం ఇప్పటికే ప్రపంచ వ్యవసాయంపై ప్రభావం చూపించడం ప్రారంభించింది. మనదేశంపై ఇది మరింత ఎక్కువ. అందుకు అధిక జనం మాత్రమే కారణంకాదు. ప్రభుత్వ విధానాలు, నియంత్రణలు కూడా దీనికికారణం. ఇటు దేశీయంగా అటు అంతర్జాతీయంగానూ ఆహార అవసరాలరీత్యా దీనిపై దృష్టిపెట్టడం అవసరం. ఇందుకు మనదేశం పెద్ద ఆహార పదార్థాల ఎగుమతిదారు కావడం కూడా కారణం. కానీ ఇక్కడ రాజకీయాలు వీటికి ప్రతిబంధకంగా తయారవడం ఎంతైనా విచారకరం. మనదేశం డిసెంబర్ తొలి రోజుల్లో ఇక్కడి ధరల నియంత్రణ నిమిత్తం ఉల్లిపాయల ఎగుమతిపై వచ్చే మార్చి వరకు నిషేధం విధించింది. ఇవి అంతకు ముందు 18 నెలల నుండి అమలులో ఉన్న బియ్యం, గోధుమలు, చక్కెరపై నిషేధాలకు అదనంగా, మనదేశం ప్రపంచంలో అతి పెద్ద బియ్యం ఎగుమతిదారు. అలాగే చక్కెర, ఉల్లిపాయల ఎగుమతుల్లో రెండోస్థానం కలిగిఉంది. పైగా అతి పెద్ద గోధుమ ఉత్పత్తి దారు. వీటన్నింటిపై ఆంక్షలతో ప్రపంచం అంతా గగ్గోలు పెడుతుంది. వీటి పర్యవసానంగా అనేకదేశాల్లో ఆహార పదార్థాల ధరలు విపరీతంగా పెరిగాయి. థాయిలాండ్లో బియ్యం 14% వియత్నాంలో 22% జులై నుండి అక్టోబర్ నాటికి పెరిగాయి. ఇవి ఇంటర్నేషనల్ ఫుడ్ పాలసీ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ వారిప్రకారం జులై నుండి మన ఎగుమతి ఆంక్షలు అనంతరం మలేషియా,ఫిలిప్పైన్స్ ఈ ధరల పెరుగుదలను వారి సొంత ప్రమాణాల్లో గణించటం ప్రారంభించాయి. వాతావరణ మార్పులు తప్పని సరిగా మనదేశంలో ఆహారపదార్థాల ఉత్పత్తి,అందుబాటుపై అధికంగా ప్రభావం చూపుతాయి. మన కేంద్ర వ్యవసాయ మంత్రిత్వశాఖ ఇటీవల అంచనాల ప్రకారం సరైన పద్ధతులు అనుసరించనందున వర్షాధార వరి ఉత్పాదనలో 2050 నాటికి 20 శాతం తగ్గిపోతుంది అంటున్నారు. వీటికి ప్రభుత్వ దేశీయ విధానాలు 'అగ్నికి ఆజ్యం పోసినట్లు ఉండటం' దారుణాతి దారుణం. ప్రస్తుతం ప్రభుత్వం దాదాపు రెండుడజన్ల వ్యవసాయ ఉత్పత్తులకు కనీస ధర నిర్ధారించింది. సేకరణకు గ్యారెంటీలని ఇచ్చింది. కొన్నింటికి రైతులకు ఎరువులు, విద్యుత్తు, రవాణాలో సబ్సిడీల రూపంలో రాయితీలు ఇస్తుంది. ఇవి రాయటానికి, చెప్పుకోవడానికి బాగుంటాయి. ఆచరణలో ముప్పిరి గొన్న లోసుగులు అసలు సమస్య. ఇవి ఆహార భద్రతకు సానుకూలంగా ఉన్నట్లు ఉంటాయి. కానీ ఇవి పెట్టుబడులకు,ఆహార పంపిణీలకు అడ్డంకిగా కొందరు పరిగణిస్తున్నారు. పైగా ప్రభుత్వ కనీస ధరలు కారణంగా సప్లయి గిరాకీకి మించి ఉండొచ్చు. అదే వృధాకి దారి తీయొచ్చు. అంతర్జాతీయ మార్కెట్లో గిరాకీ అధికంగా ఉన్నప్పుడు ఈ ఎగుమతులపై ఆంక్షలతో దేశీయంగా కృత్రిమంగా ధరలు తగ్గవచ్చు. అదే సమయంలో ఆయా దేశాల్లో వీటి కొరత కారణంగా ఎదుర్కొంటారు.అది వారి దైనందిన జీవితంపై, జీనవ ప్రమాణంపై ఎంతగానో ప్రభావం చూపుతుంది.ఇది ఇలాఉండగా మన ప్రభుత్వం సొంత ఇన్వెస్టిగేషన్ ద్వారా కనుగొన్నది తెలిస్తే ఆశ్చర్యం కలుగుతుంది. మనం ఎటుపోతున్నామో! ఏమైపోతున్నాయో తెలియకుంది.



వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ కమిటీల చట్రాలు, ఇవె వ్యవసాయ ఉత్పత్తుల వ్యాపారం నిర్దేశించేది,నియంత్రించేది కొనుగోలుదారులను, కమిషన్ ఎంజెంట్లను, ప్రైవేటు మార్కెట్లను వీరంతా ఏకమై లాలూచీలతో పోటీని పరిహరించి, యధేచ్ఛగా కష్టజీవుల చెమటను ఆబగా ఆస్వాధిస్తూ ఉంటారు.వీరి కక్కుర్తికి వారి నిండు జీవితాలు, కుటుంబాలు చిరకాలంగా బలవుతూనే ఉన్నాయి.ముగింపు ఎప్పటికో? ఎన్నటికో? ఓఈసిడి ఇటీవల రిపోర్ట్ ప్రకారం మన దేశంలో ఈ నియంత్రణ వ్యయం 2020- 2022 మధ్య మొత్తం వ్యవసాయ ఉత్పత్తులఆదాయంలో 15% ఈఅధ్యయన ప్రకారం దేశీయంగా ఉత్పత్తిదారులు సగటునపరోక్షంగా పన్నుల బాధితులు అవుతున్నారు.బడ్జెట్ ద్వారా వారుపొందేది ఏమాత్రం సరిపోవడంలేదు.వారు నిత్యం ఎదుర్కొనే సంక్లిష్ట మార్కెటు నియంత్రణల,వాణిజ్య విధానాల లోపభూయిష్ట పద్ధతుల కారణంగా వీరంతా దురవస్థలపాలు అవుతున్నారు. మన అస్తవ్యస్త వ్యవసాయ సంబంధిత మౌలిక సదుపాయల్లో చేయాల్సింది ఎంతోఉంది. అమెరికా అంతర్జాతీయ వాణిజ్య పాలన విభాగం ప్రకారం (యూఎస్ ఇంటర్నేషనల్ ట్రేడ్ అడ్మినిస్ట్రేషన్)మనదేశంలో ఈ మౌలిక సదుపాయల లోపం కారణంగా కొన్నిఉపత్పత్తులు పోస్ట్ హార్వెస్ట్ అనంతరం 40 శాతం వృధాఅవుతున్నాయి. ఎవరికీ చెందకుండా పోతున్నాయి. ఎంత దారుణం ?ఈ పాపంఎవరిది? ఈ ఘోరాలను సరిచేయని, చేయలేని పాలన ఎందుకు? ఎవరి కొరకు? దురదృష్టవశాత్తు ఆహార ధరల వ్యవస్థ రాజకీయాలతో ముడిపడి ఉంది. ఈ దిశగా తలపెట్టిన వ్యవసాయ చట్టాలు కార్పొరేట్ సంస్థల ప్రయోజనాలు కాపాడతాయని ఉద్దేశంలో అన్నివైపులా తీవ్ర వ్యతిరేకతతో ఉపసంహరించుకోక తప్పలేదు. పైగా అప్పుడు తెచ్చినవి అన్నికార్పొరేట్ రంగ శ్రేయస్సుకి అన్నది ప్రజలందరిలో ప్రబలంగా నాటుకపోయింది. దాన్ని తొలగించి కర్షక, కార్మిక ప్రయోజనాలు అన్నివిధాల పరిరక్షించే చట్టాలు తీసుకురావలసిన, సక్రమంగా అమలు పరచాల్సిన నైతిక బాధ్యత పాలకులపై ఎల్లప్పుడూ ఉంటుంది. అది గుర్తెరిగి పాటించడం వారి కనీస కర్తవ్యం. అయితే మనదేశంలోని పరస్పర అనుసంధిత సంక్లిష్ట విధాన ప్రక్రియ వీటికి ఎంత వరకు దోహదపడుతుందో వేచి చూడాలి. ఐక్యరాజ్యసమితి ప్రకారం మన దేశం ప్రపంచంలో 9వ అతిపెద్ద వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతిదారు. ఇక్కడ మన అనేక ఆకలి కడుపులు నింపాలి. దీనితో పాటు ఆహార సమస్య ప్రపంచం అంతటిది కూడా. 'తనకుమాలిన ధర్మం'లా కాకుండా ఇక్కడి మన అవసరాలు తీర్చుకుంటూనే, ఆయా దేశాల్లో ఆకలిగొన్న మానవాళి అందరి కొరకు వివిధ రూపాల్లో మనవంతు సహకారం అందించాలి. ఇందుకు అవసరమైన సమస్త సత్వర చర్యలు సమర్థవంతంగా చేపట్టాలి. ప్రపంచమంతా పలు చోట్ల వివిధ ప్రస్తుత/ చారిత్రక కారణాలతో నెలకొన్న ఉద్రిక్తల రీత్యా అన్నిదేశాలు సమస్త సంకుచితాలకు అతీతంగా వారివారి ప్రజానీకం ఆహార ఇతర అత్యవసరాలు తీర్చడంలో పరస్పర సహకారంకై ముందుకు రావాల్సిన ఆవశ్యకత ఎంతైన ఉంది. అప్పుడే వారి పాలన సామర్థ్యం నైతికత వెల్లడి అవుతుంది. అదే అన్నింటికి గీటురాయి కాలగలదు. విశ్వవ్యాప్తంగా ఆకలితో అలమటించే వారి కడుపు నింపలేని ప్రభుత్వాలు ఉన్నా లేకున్నా ఒకటే అనుకునే నైరాశ్యానికి గురి కాకుండా చూడాలి. కార్యోన్ముఖులై ఇప్పటి నుండి అయినా అందుకోసం విశ్వమంతా ఆశగా ఎదురు చూస్తోంది.వారిని నిరాశపర్చడం ఆత్మద్రోహం పరద్రోహం కూడా. ●

# స్మార్ట్‌ఫోన్‌లు విద్యార్థులకు వరమా!శాపమా?

మోటె చిరంజీవి

ఇటీవలి కాలంలో ప్రపంచంలో మొబైల్‌ఫోన్లు బాగా వృద్ధి చెందాయి.ప్రజలంతా మొబైల్ ద్వారా సంప్రదింపులుజరుపుకుంటున్నారు. వేర్వేరు చోట్ల నివాసం ఉండే ప్రజలుకేవలం మొబైల్ ఫోన్ ద్వారా సంభాషించుకోవడానికి బాగా అలవాటుపడ్డారు. మొబైల్ ఫోన్లు వ్యక్తుల జీవితాలపై ఎక్కువ ప్రభావం చూపుతాయని అర్థం అవుతుంది.అయితే మొబైల్ వలన ప్రజలకు లాభాలు ఉన్నట్టే, నష్టాలుకూడా ఉంటాయి.సుదూరప్రాంతాలలో నివసించే స్నేహితులతో, బంధువులతో వెనువెంటనే సంభాషణలు చేయవచ్చును. వీడియో కాలింగ్ ద్వారా కూడా ఒకరినొకరు చూసుకుంటూ సంభాషించుకోవచ్చును.ఈ విధంగా స్మార్ట్‌ఫోన్ ప్రజలమధ్య కమ్యూనికేషన్‌కు బాగా ఉపయోగపడుతుంది. వ్యాపారస్తులకు కూడా స్మార్ట్‌ఫోన్ చాలా ఉపయోగం. ఇంటర్నెట్ ద్వారా అనేక విషయాలను స్మార్ట్‌ఫోన్ ద్వారా తెలుసుకోవచ్చును. పాటలు వినవచ్చు.వీడియోలు చూడవచ్చు. వివిధ అప్లికేషన్స్ ద్వారా కొన్ని కంప్యూటర్‌లో చేయగలిగే పనులు కూడా స్మార్ట్‌ఫోన్ ద్వారా చేసుకోవచ్చును. మొబైల్స్ మన జీవితంలో భాగమైపోతున్నాయి.స్మార్ట్‌ఫోన్ ప్రయోజనకారిగా ఉంటూ,మనకు నష్టం కూడా చేస్తుంది. ముఖ్యంగా స్మార్ట్‌ఫోన్ నుండి వచ్చే రేడియేషన్ వ్యక్తి ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుందని వైద్యులుసూచిస్తారు.పిల్లలకు స్మార్ట్‌ఫోన్ అలవాటుగా మారుతూ, వారిని భౌతిక ఆటలకు దూరం చేయడంలో స్మార్ట్‌ఫోన్ ప్రభావం చూపుతుంది.అంతేకాదు కొందరికి స్మార్ట్‌ఫోన్ వ్యసనంగా మారుతుంది.కొందరు ఆటలుఆడుతూ స్మార్ట్‌ఫోనుతోనే ఎక్కువగా కాలం గడిపేస్తూ ఉంటారు. కొందరు ఏదో వీడియోలు చూస్తూ స్మార్ట్‌ఫోనుతోనే సన్నిహితంగా ఉంటారు. ఏదో ఒకఅంశం స్మార్ట్‌ఫోను వ్యక్తిని ఆకర్షిస్తూ అతనిని భౌతిక సమాజం నుండి దూరంచేయడంలో స్మార్ట్‌ఫోన్ కీలక పాత్ర పోషిస్తుంది. స్మార్ట్‌ఫోన్ వాడకం పెరిగాకా కుటుంబ జీవనంలో కూడా వ్యత్యాసాలు వస్తున్నాయని అంటారు. ఉపయోగించుకుంటే స్మార్ట్‌ఫోన్ ద్వారా అనేక విద్యా విషయాలను తెలుసుకోవచ్చు. అలాగే అనవసర విషయాలవైపు కూడా ఆకర్షితులయ్యే అవకాశం స్మార్ట్‌ఫోన్ వలన అధికంగా ఉంటుంది. ఇంకా స్మార్ట్‌ఫోన్ మోసాలు కూడా పెరుగుతూ, డబ్బులు పోగొట్టుకునేవారు కూడా మనకు వార్తాసమాచారంలో కనబడుతూ ఉంటారు. ఏదైనా ఒక వస్తువుని ఎంతవరకు అవసరమో



అంతవరకు మాత్రమే ఉపయోగిస్తే,ఆ వస్తువు అతనికి ఉపకారిగా మారుతుంది. అదే వస్తువుతో ఎక్కువసేపు గడిపితే, ఆ వస్తువు అతనికి లాభంకన్నా నష్టం ఎక్కువచేస్తుంది. ఈ విధంగా ఆలోచన చేసినప్పుడు స్మార్ట్‌ఫోన్ ముందుగా నష్టపరిచేది, వ్యక్తిని ఒంటరిని చేయడమే. అప్పట్లో పిల్లలు అన్నం తినడానికి,పేచి పెడుతుంటే, చందమామను చూపిస్తూ, వారికి కథలు చెబుతూ అన్నం తినిపించేవారు.కానీ ఈస్మార్ట్ కాలంలో ఉన్న అమ్మలు పిల్లలకు స్మార్ట్‌ఫోనులో వీడియోలు పెడుతూ అన్నం తినిపిస్తున్నారు. దీని వలన రేడియేషన్ కలిగిన ఫోన్ చిన్ననాటి నుండే పిల్లలతో మమేకం అవుతుంది. రేడియేషన్ ఎంత హానికరమో? వైద్యులు చెబుతూనే ఉంటారు. కానీ కొందరు చేసే ఈ పనులు వలన పిల్లలకు చిన్ననాటి నుండే స్మార్ట్‌ఫోన్ అంటే ఆసక్తి పెరుగుతుంది. చదువుకునే వయస్సులో టీచర్ ద్వారా చెప్పబడే పాఠాలు వినడం వలన విద్యార్థికి ఊహాశక్తి పెరుగుతుంది. కానీ స్మార్ట్‌ఫోన్ ద్వారా తెలుసుకోవడం వలన ప్రయోజనంకన్నా ఫోన్‌పై ఆధారపడడానికి అలవాటుపడే అవకాశం ఎక్కువ అంటారు. మొబైల్ ఫోన్‌లు రేడియో ఫ్రీక్వెన్సీ రేడియేషన్‌ను విడుదల చేస్తాయి. ఇది వాటిని కవరేజిని అందించే సెల్ టవర్‌లకు కలుపుతుంది. స్మార్ట్‌ఫోన్‌లు విడుదలచేసే సిగ్నల్‌ను ఎలక్ట్రోమాగ్నెటిక్ రేడియేషన్ లేదా ఈఎంఎఫ్ అంటారు. ఈ విద్యుదయస్కాంత వికిరణం ఇతర రకాల రేడియేషన్‌లను కవర్ చేస్తుంది. అవి మొబైల్ ఫోన్‌లను ఉపయోగించినప్పుడు ఉప ఉత్పత్తులుగా విడుదలయ్యే వేడి, మైక్రోవేవ్‌లు వంటివి. మన మొబైల్ ఫోన్‌లను మన చెవులకు దగ్గరగా ఉంచినప్పుడు రేడియో తరంగాలు నేరుగా మన మెదడులోకి ప్రవేశిస్తాయి. ఇది మన మొత్తం ఆరోగ్యంపై తీవ్రప్రభావం చూపుతుంది.డబ్ల్యూహెచ్ఓ ప్రకారం మొబైల్ ఫోన్ వినియోగానికి కేన్సర్ ప్రమాదానికి మధ్య బలమైన సంబంధం ఉంది.పిల్లలు వారి శరీరాలు ఇంకా అభివృద్ధి చెందుతున్నందున మొబైల్ ఫోన్‌ల చెడు ప్రభావాలకు చాలా హాని కలిగి ఉంటారు. అంతేకాకుండా మొబైల్ ఫోన్‌లను తమ చేతుల్లో, జేబుల్లో లేదా బ్యాగ్‌లలో తీసుకెళ్లడం వలన ఈఎంఎఫ్‌కు ఎక్కువ బహిర్గతం అవుతుంది. పిల్లలు నిద్రపోతున్నప్పుడు వారిఫోన్‌లను వారి తలలకు దగ్గరగా ఉంచడం వలన ఈ బహిర్గతం కొనసాగుతుంది. అందుకే అవసరానికి మించి మొబైల్‌ను వాడకూడదు.మంచి కోసం మాత్రమే మొబైల్‌ను వాడాలి తప్ప చెడును ప్రోత్సహించే విధంగా చూసుకునేలా మొబైల్ వాడకం ఉండకూడదు. ఆ దిశగా తల్లిదండ్రులు కానీ, ఉపాధ్యాయులు కానీ ప్రయత్నం చేయాలి. ●

# కొత్త పాలనలో సమస్యలు పరిష్కారమయ్యేనా?

డాక్టర్ ఏరుకొండ నరసింహుడు

కొత్త ప్రభుత్వం ఏర్పడ్డ అనంతరం ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో ఒక సమావేశం ఏర్పాటు చేయడానికి ప్రయత్నాలు జరుగుతుండటం చాలా సంతోషదాయకమైన విషయం. తెలంగాణ ఉద్యమంలో ఉద్యోగుల, ఉపాధ్యాయుల పాత్ర చారిత్రాత్మకమైనది. తమది ఎంప్లాయ్ ఫ్రెండ్లీ గవర్నమెంట్ అంటే, సమస్యలన్ని పరిష్కారమవుతాయని, తమ కుటుంబాల్లో సుఖ శాంతులు వెల్లివిరిస్తాయిన ఎగిరి గంతేసారు. వచ్చి రాగానే 2015లో సంఘాలు అడిగిన దాని కంటే,పి.ఆర్.సి1% ఎక్కువగా అని 43 శాతం ఇస్తే మనకు ధోకా లేదనుకున్నారు. ఉద్యమంలో పాల్గొన్నందుకు తెలంగాణ ఇంక్రిమెంట్ ఇస్తే ఆనందడోలికల్లో తేలియాడుతూ పాలాభిషేకాలు ప్రారంభించారు.2018లో గడువుకంటే ముందే ముగ్గురు సభ్యులతో పి.ఆర్.సి.కమిషన్ వేసి జూన్ 2న ఐ.ఆర్.ఆగస్టు 15న ఫిట్‌మెంట్ అంటే ఇంత ఫ్రెండ్లీ ప్రభుత్వం ప్రపంచంలోఎక్కడైనా ఉందా? అని ముచ్చటపడ్డారు.2018 అసెంబ్లీ రద్దుకు ముందు రోజున సెక్రటేరియట్‌లో ఉద్యోగ సంఘాల నాయకులంతా ప్రభుత్వం నుండి పిలుపు వస్తుందని, పి.ఆర్.సి. ఇస్తారని ఉత్కంఠతో కండ్లు కాయాలు కాసేటట్టు ఎదిరి చూస్తే మొండి చేయి చూపి ఎన్నికలకు వెళ్లినపుడు సోషల్ మీడియాలో ఎన్నడు లేనంత విమర్శలను,తిట్ల దండకాన్ని సంఘాల నాయకులు ఎదుర్కొన్నా ఫ్రెండ్లీ గవర్నమెంట్‌ను పల్లెత్తుమాటనలేదు. 2018లో ప్రభుత్వ రద్దుకు ముందు జరిగిన ఓ అంతర్గత సమావేశంలో ఓ ప్రజా ప్రతినిధి 'పి.ఆర్.సి ఇవ్వాల్సిన పనిలేదని,వాళ్ల ఓట్లనుకొంటే సరిపోతుందని' సెలవివ్వడంతో అప్పటి ప్రభుత్వం పండుగలప్పుడు, జన్మదినాలప్పుడు అంటూ ఫాయిదాలేనివాయిదాల మీద వాయిదాలు వేసి సంవత్సరాల తరబడి జరుపుతున్నప్పుడు అసలు కథ అర్థమై ఫ్రెండ్లీ ప్రభుత్వాన్ని ఆన్‌ఫ్రెండ్ చేయడం ప్రారంభించారు. పెరిగిన ధరలను చెప్పకుండా ప్రపంచంలో ఎక్కడా లేని జీతాలిస్తున్నామని గత ప్రభుత్వ ప్రజా ప్రతినిధులు ఉద్యోగులను ఒక వ్యూహం ప్రకారం బదునాం చేస్తూ ప్రజల్లో పలుచన చేసారు. 2023లో ఎన్నికలకు వెళ్లేప్పుడు ఉద్యోగ సంఘాలతో ఏమాత్రం సంబంధం లేకుండా పి.ఆర్.సి కమిటీని నియమించడానికి స్వాగతించినా,5శాతం ఐ.ఆర్.ఇవ్వడం, పెండింగ్ డి.ఏలు ఇవ్వకపోవడం ఉద్యోగులను మాత్రం సంతృప్తి పరుచలేదు. ఒకే ఒక్కసారి సంఘాలతో ముఖ్యమంత్రి సమావేశం తప్ప మళ్లీ సమావేశమైందీ లేదు,సమస్యలను పరిష్కరించిందలేదు.ఉద్యోగ,ఉపాధ్యాయ సంఘాలతో 10ఏళ్లయినా జాయింట్ స్టాఫ్‌కౌన్సిల్ ఏర్పడక పోవడం ఎంత దురదృష్టకరం! కాంట్రిబ్యూటరీ పెన్షన్ (సి.పి.ఎస్ లాంటి అతి పెద్ద సమస్యపై అసెంబ్లీలో చెప్పుడు తప్ప పరిష్కారానికి నోచుకోలేదు. ఔట్‌సోర్సింగ్ వాళ్లు, ఏ పర్మినెంట్ కూడా నోచుకోకుండానే వందలమంది పార్ట్ టైమ్ స్వీపర్లు చనిపోయారు.దాయాది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అనుసరించిన పద్ధతులు,ప్రయత్నం లేకపోవడం వల్ల పర్యవేక్షక పోస్టులైన ఎం.ఇ.ఓ.డిప్యూటీ ఇ.ఓపోస్టులకు ప్రమోషన్లు లేక ఇలాంటి సంస్థల్లో 95 శాతం పోస్టులు ఖాళీ. కొత్త జిల్లాలు ఏర్పరిచి కొత్త డి.ఇ.ఓ పోస్టులు,అన్ని కార్యాలయాల్లో క్లారికల్ పోస్టులు ఇవ్వడం మరువడంతో విపరీతమైన పనిభారం పెరిగింది.తెలంగాణ రాష్ట్రంఏర్పడితే 371డి ఆర్టికల్ రద్దు/మోడిఫై చేయబడి చాలా సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని జిల్లాస్థాయి,రాష్ట్రస్థాయి పోస్టులు మాత్రమే ఉంటాయని, ముఖ్యంగా ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీస్ రూల్స్ సమస్య పరిష్కారమై ప్రమోషన్లు వస్తాయని అందరూ భావించినా ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఏది కాలేదు. పరిష్కరించడానికి రాష్ట్రపతి నుండి ఉత్తర్వులు తెచ్చినా హైకోర్టులో మళ్లీ కేసులు మూలకు పడి ముప్పై ఏళ్లు అయినా కథమొదటికి వచ్చింది.ఈ సమస్యపరిష్కారం కాకుండా పాఠశాల విద్యాసంస్థ గాడిన పడదని తెలిసినా, పరిష్కారానికి గల అడ్డంకులేమిటి,మార్గాలేమిటి అని గతప్రభుత్వం చర్చించలేదు. స్వయంగా రాష్ట్రముఖ్యమంత్రి ప్రపంచ తెలుగు మహా సభల సందర్భంగా హామీ ఇచ్చిన భాష పండిట్ల అప్‌గ్రెడేషన్, ప్రమోషన్ల సమస్యలపరిష్కారంకాలేదు. ఈ సమస్యతో ముడిపడి ఉన్న ఎస్.జి.టిలకు 10వేల పైచిలుకు ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయుల పోస్టులు ఇస్తామని ప్రకటించి ఏండ్లు గడిచినా కార్యరూపం దాల్చలేదు. పాఠశాల విద్యలో వేలాది పోస్టులు ఖాళీగా ఉన్న డి.ఎస్.సి. పెట్టరు.ప్రతినెల నెల ఇచ్చే ప్రమోషన్లను పది సంవత్సరాల్లో రెండుసార్లు, బదిలీలు మూడుసార్లు చేపట్టినా రీలీవ్ చేయకుండా అనేక ఇబ్బందులు.2023 ఉపాధ్యా బదిలీలు, కొత్తగా టెట్ సమస్య వచ్చిపడిప్రమోషన్లు ప్రహసనంగాసాగి మధ్యలోనే ఆగిపోయాయి.అన్నింటికి యుద్ధాలు చేయాల్సిందే! జూన్‌లో పాఠశాలలు ప్రారంభమైతే సెప్టెంబర్ వరకు వర్క్ అడ్జెస్ట్‌మెంట్ చెయ్యరు, విద్యావాలేంటర్లను ఇవ్వరు. మరి పాఠశాలల మీద ప్రజలకెట్లా విశ్వాసం పెరుగుతుంది? గురుకులాలు, మోడల్ స్కూళ్ల ఉపాధ్యాయల సమస్యలు వినే నాథుడేలేదు. 398తో అపాయింట్ అయిన ఉపాధ్యాయులకు నోషనల్ ఇంక్రిమెంట్ ఇస్తామని ప్రకటించి ప్రభుత్వం మాటతప్పింది.ఓ డి.ఎస్.సి వారికి అపాయింట్‌మెంట్ నీళ్ల మూటే అయింది. 2007నాటి 2లక్షల మెడికల్ రీయింబర్స్‌మెంట్ సీలింగ్‌ను ఎత్తివేయరు. సవరించరు. ఎన్నికలప్పుడు క్యాష్‌లెస్ కార్పొరేట్ హెల్త్ స్కీమ్ బయటకువస్తుంది అయిపోగానే మూలకు పడుతుంది. 2016 వేసవిమధ్యాహ్న భోజన విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు 24 సంపాదిత సెలవులు మంజూరు చేయలేదు.అప్పటి సి.ఎస్ నాయకత్వంలోని ఓ.ఐ.ఏ.ఎస్ అధికారుల బృందం కుట్రపూరితంగా స్థానికతను మరిచి సీనియారిటీ ప్రాతిపదికన రాత్రికి రాత్రే మెడమీద కత్తిపెట్టి ఉద్యోగులను, ఉపాధ్యాయులను చెట్టు కొకరు పుట్టకొకరిని చేసి కుటుంబాలను చిన్నాభిన్నగా మార్చిన 317జి.ఓను అమలు చేసి ప్రభుత్వ ఉపాధ్యాయ వర్గంలో తీవ్రవ్యతిరేకతను మూట గట్టుకున్నది. ఈ జివో అమలు వల్ల దూరపు జిల్లాలకు వెళ్లిన వాళ్లు సంతృప్తిగా లేరు. స్వంత జిల్లాకు వచ్చిన వాళ్లు తీవ్ర అసంతృప్తితోనే ఉన్నారు.ప్రస్తుతం ఎన్నికైనా ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే 5వతేదీలోగా జీతభత్యాలు చెల్లిస్తామని, సి.పి.ఎస్ రద్దుకు, 317బాధితుల సమస్య పరిష్కారానికి రోడ్డుమ్యాప్ ప్రకటించి, పెండింగ్ బిల్లుల చెల్లింపుకు, పెండింగ్ సమస్యల అధ్యయనానికి సానుకూల వైఖరి తీసుకుంటుందని, అన్ని ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను తీరుస్తుందని అందరూ ఆశిస్తున్నారు. ●

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# 'ఇండియా' కూటమి నుంచి నితీష్ నిష్క్రమణకు కారణం?



## కాంగ్రెస్ విధానాలపై జెడియు ఆరోపణలు

**పాట్నా, జనవరి 28:** బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ ఇండియా కూటమి నుంచి వైదొలుగుతున్నట్లు తీసుకున్న నిర్ణయం దేశవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టిస్తోంది. అయితే, ఇండియా కూటమి నుంచి నితీష్‌కుమార్ నిష్క్రమించడానికి బలమైన కారణం ఉందని జనతాదళ్ (యునైటెడ్) జెడియు చెబుతోంది. దీనంతటికీ కారణం కాంగ్రెస్ పార్టీనే అని జెడియు నేతలు ఆరోపిస్తున్నారు. ప్రతిపక్ష కూటమి నాయకత్వాన్ని హైజాక్ చేయాలని కాంగ్రెస్ భావిస్తోందని ఆ పార్టీ నేతలు ఆరోపించారు. ఈ కుట్రలో భాగంగానే.. మమతాబెనర్జీ సహాయంతో కూటమి తరఫున ప్రధానమంత్రిగా మల్లికార్జున ఖర్గే పేరు ప్రతిపాదించారని జెడియు ముఖ్య నేత కెసి త్యాగి ఆరోపించారు.

'ఇండియా కూటమి నాయకత్వాన్ని కాంగ్రెస్ హైజాక్ చేయాలనుకుంది. డిసెంబరు 19న జరిగిన సమావేశంలో.. ఇండియా కూటమికి నాయకత్వం వహించడానికి మల్లికార్జున పేరును ప్రధానమంత్రిగా ప్రతిపాదించారు. గతంలో జరిగిన సమావేశంలో ప్రధాని అభ్యర్థి ఎవరనేది ముందుగా ప్రకటించకుండానే ఇండియా కూటమి పనిచేస్తుందని ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఇప్పుడు ఆ నిర్ణయాన్ని తుంగలోకి తొక్కారు.' అని జెడియు పార్టీ సీనియర్ నాయకుడు చెప్పారు.

**సీట్ల పంపకాలపై కాలయాపన..**

'సీట్ల పంపకాల విషయాన్ని ఎటూ తేల్చకుండా నాన్చుతూ వచ్చింది. ఈ విషయాన్ని లాగుతూనే వస్తోంది. సీట్ల పంపకాన్ని త్వరగా పూర్తి చేయాలని అనేక సందర్భాల్లో చెప్పినా కాంగ్రెస్ పార్టీ పట్టించుకోలేదు. ఇండియా కూటమి వద్ద బిజెపికి వ్యతిరేకంగా పోరాడే ప్రణాళికలు లేవు' అని ఆయన చెప్పుకొచ్చారు. ఇక, ఇండియా కూటమి ప్రధానమంత్రిగా మల్లికార్జునఖర్గే పేరును తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ప్రతిపాదించారని , నితీష్ కుమార్ కన్వీనర్ పదవిని తిరస్కరించడంతో ఖర్గేను ప్రతిపక్ష కూటమి చైర్‌పర్సన్‌గా ఎన్నుకున్నారని జెడియు చెబుతున్నారు. మహాఘట్‌బంధన్ కూటమిలో నితీష్ కుమార్‌ను అగౌరవపరిచారని, నితీష్ తన ఉనికి కోసమే ఈ నిర్ణయం తీసుకున్నారని నేతలు వెల్లడించారు.

**కాంగ్రెస్ ఫైర్..**

నితీష్‌కుమార్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయడంతోపాటు.. ఇండియా కూటమి నుంచి వైదొలిగిన విషయం తెలిసిందే. దీనిపై కాంగ్రెస్ తీవ్రంగా స్పందించింది. కాంగ్రెస్ సీనియర్ నేత జైరాంరమేష్ మాట్లాడుతూ.. నితీష్‌కుమార్ నిష్క్రమణతో ఇండియా కూటమికి వచ్చే ముప్పు ఏమీ లేదన్నారు. నితీష్‌ను ఊసరవెల్లితో పోలుస్తూ తీవ్ర విమర్శలు చేశారు. నితీష్‌కుమార్ ఊసరవెల్లితో పోటీ పడుతున్నారంటూ ఎద్దేవా చేశారు. ఇండియా కూటమి నిర్వహించిన అన్ని సమావేశాలకు ఆయన హాజరయ్యారని, ఆయనకు చాలా ప్రాధాన్యత ఇచ్చామని జైరాంరమేష్ చెప్పారు. 'ఎన్నికలు సమీపిస్తున్నాయి. భారతదేశ భవిష్యత్ ప్రమాదంలో ఉంది. కానీ, ఇండియా కూటమి భవిష్యత్‌కు వచ్చిన ఢోకా ఏమీలేదు. బిజెపి కొనసాగితే.. ఆ ప్రభుత్వం చాటున ఆర్‌ఎస్‌ఎస్ భావజాలం కొనసాగితే ఒక సమాజంగా, ఒక దేశంగా భారతదేశం భవిష్యత్ ప్రమాదంలో పడిపోతుంది' అని జైరాంరమేష్ పేర్కొన్నారు. నితీష్ పోతే వచ్చే నష్టమేమీ లేదని, ఇండియా కూటమి మరింత బలోపేతమవుతుందన్నారు.

**మమత లేకుండా కూటమి లేదు..!**

ఇదే సమయంలో మమతాబెనర్జీపైనా జైరాం రమేష్ ఇంట్రస్టింగ్ కామెంట్స్ చేశారు. ఇండియా కూటమి మరింత బలపడుతుందని మమతా బెనర్జీ స్వయంగా చెప్పారని పేర్కొన్నారు. తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి లేకుండా ఇందియా కూటమిని ఊహించుకోలేమని ఆయన అన్నారు. కాగా, భారత్ జోడో న్యాయ్ యాత్రపై నితీష్ అంశం ఏమాత్రం ప్రభావం చూపబోదని ఆయన అన్నారు. బీహార్ ప్రజలు నితీష్‌కు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. నితీష్‌కుమార్, బిజెపి మహాఅయితే ఒకటి రెండు రోజులు వార్త కథనాల్లో టాప్‌లో ఉంటారు. ఆ తర్వాత ప్రజలే వారికి బుద్ధి చెబుతారని ఆయన పేర్కొన్నారు.



# శ్రీరాముడిపాలన రాజ్యాంగ నిర్మాతలకు స్ఫూర్తి

## మన్‌కీబాత్‌లో ప్రధానిమోడీ

**న్యూఢిల్లీ, జనవరి 28:** అయోధ్యలో అత్యంత వైభవంగా ప్రారంభం అయిన రామమందిర అంశాన్ని ప్రధాని నరేంద్రమోడీ ఆదివారం మన్‌కీబాత్‌లో ప్రస్తావించారు. మందిరం దేశప్రజలను ఎలా సమైక్యంచేసిందనే అంశాన్ని ఆయన ప్రస్తావించారు. శ్రీరాముడి పాలన మన రాజ్యంగ నిర్మాతలకు స్ఫూర్తిగా నిలిచిందని గుర్తుచేసారు. లోతైన చర్చలతో రూపొందించిన భారత రాజ్యాంగంలోని మూడవ అధ్యాయంలో భారత పౌరుల ప్రాథమిక హక్కులను వివరించడం జరిగిందని ప్రధానిచెప్పారు. ఈక్రమంలోనే మన రాజ్యంగ నిర్మాతలు శ్రీరాముడు, సీత, లక్ష్మణులను వర్ణిస్తూ ఆయా చిత్రాలను అధ్యాయ ప్రారంభంలో ఉంచడం ఆసక్తికరమని అన్నారు. అయోధ్యలో రాముడి విగ్రహానికి ప్రాణప్రతిష్ట కార్యక్రమం దేశ పౌరులను సమైక్య పరిచిందని అన్నారు.

దేశప్రజల మనోభావాలు ఒకేలా ఉన్నాయని ప్రతి ఒక్కరి హృదయంలో రాముడు ఉన్నాడని చాటిచెప్పారని పేర్కొన్నారు. ఈ సమయంలో దేశవ్యాప్తంగా వివిధప్రాంతాల్లోని ప్రజలు రామ భజనలు చేసారని, 22న సాయంత్రం దేశమంతటా రామ్‌జ్యోతి వెలిగించి దీపావళి జరుపుకున్నారని గుర్తుచేసారు. ఇక ఈనెలలో జరిగిన రామాలయ ప్రారంభం రిపబ్లిక్‌డే పరేడ్,ఖేలో ఇండియా, యూత్‌గేమ్స్, పద్మా అవార్డులు వంటి కీలక అంశాలను మోడీ తన మన్‌కీబాత్ ప్రసంగంలోప్రస్తావన తెచ్చారు.



# అయోధ్యలో దర్శనవేళలు పొడిగించిన ట్రస్టు

**అయోధ్య, జనవరి 28:** అయోధ్యలో బాల రాముడిని దర్శించుకునే వేళలను ముందుకు జరిపించారు. రామమందిర ప్రాణప్రతిష్టతర్వాత తండోపతండాలుగా భక్తులు తరలిరావడంతో అయోధ్యకు రద్దీ గతంలో ఎన్నడూ లేనంతగా పెరిగిపోయింది. ఈనెల 25నుంచి కూడా రామ మందిరంలో దర్శన వేళలను ఉదయం ఆరు గంటలనుంచే ప్రారంభించాలని నిర్ణయించినట్లు అయోధ్య ట్రస్టువెల్లడించింది. 22వ తేదీతర్వాత నుంచి లక్షలాదిగాభక్తులు తరలి వస్తున్న సంగతి తెలిసిందే. ర్యాపిడ్ యాక్షన్‌ఫోర్స్, సిఆర్‌పిఎఫ్ సిబ్బంది ఆయోధ్య బందోబస్తుకు నియమితులయ్యారు. బస్తీ, గోండా, అంబేద్కర్‌నగర్, బారా బంకి, సుల్తాన్‌పూర్, అమేథి వంటి ప్రాంతాలకు వెళ్లే రోడ్లను సైతం భక్తుల రద్దీకి అనుగుణంగా బ్లాక్‌చేసారు.

అయోధ్యలో దేవాలయ ట్రస్టీప్రతి నిధులు ఉదయం ఆరునుంచి రాత్రిపదిగంటల వరకూ ప్రార్థనలు నిర్వహించుకునేందుకు అనుమతించింది. అలాగే 15 నిమిషాలు ఆరతి, భోగ్‌లకు మధ్యాహ్నం 12 గంటల సమయంలో సడలింపులు ఇచ్చింది. అంతకుముందు ఉదయం ఏడునుంచి సాయంత్రం ఆరుగంటలవరకే ఉన్నాయి. తాజాగా ఉదయం ఆరుగంటలనుంచి రాత్రి పదిగంటలవరకూ కూడా దర్శన వేళలను పొడిగించింది. దేశంలోని మారుమూల రాష్ట్రాల నుంచి కూడా అయోధ్య సందర్శనకు వస్తుండటంతో అయోధ్యపరిసరాల్లో భక్తుల తీవ్రత ఎక్కువగా ఉంది.

# విమానం ఆలస్యమైందని రెక్కపైకి ఎక్కి ప్రయాణికుడి డాన్సులు

**మెక్సికోసిటీ, జనవరి 28:** విమానం ఎంతకీ బయలుదేరడం లేదని చిరాకుపడిన ఒక ప్రయాణీకుడు ఎమర్జెన్సీడోరు తెరుచుకుని రెక్కపైకి ఎక్కి హల్‌చల్ చేసాడు. మెక్సికో సిటీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులో ఈఘటన జరిగింది. ఏరో మెక్సికోకు చెందిన ఎఎం 672 విమానం గురువారం ఉదయం 8.42 గంటలకు గ్వాటమాలాకు బయలుదేరాల్సి ఉంది. కొన్ని కారణాలవల్ల విమానం నాలుగు గంటలపాటు ఆలశ్యంగా బయలుదేరాల్సి వచ్చింది. ఈలోపు ప్రయాణీకుల్లో ఒకరు తీవ్ర అసహనానికి గురయ్యారు. చివరకు విమానం ఎమర్జెన్సీ డోర్ తెరుచుకుని రెక్కపైకి ఎక్కేసాడు. ఇదిచూసి కంగు తిన్న సిబ్బంది వెంటనే తేరుకుని ఆతడిని అదుపులోకి తీసుకున్నారు. ఆ తర్వాత స్థానిక పోలీసులకు అప్పగించారు.

మరోవైపు విమానంలోని ఇతరప్రయాణీకులు ఎయిర్‌లైన్స్‌పై మండిపడ్డారు. విమానం రెక్కపైకి ఎక్కిన వ్యక్తికి మద్దతు తెలిపారు. నాలుగు గంటలపాటు విమానంలోనే ఉండిపోవాల్సి వచ్చినా కనీసం మంచినీళ్లకూడా ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తంచేసారు. అయితే ఎయిర్‌లైన్స్ మానరతం ఈఘటనపై ఇంకా స్పందించాల్సి ఉంది.

# వచ్చే 2నుంచి హైదరాబాద్‌లో సిపిఐ జాతీయ సమితి మహాసభలు

## రాముడి పేరుతో గెలిచేందుకు మోడీ యత్నం: నారాయణ

**హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త:** ఓటమితోనే ఇండియా కూటమిని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బలహీన పర్చేందుకు ప్రయత్నిస్తోందని సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ విమర్శించారు.సిపిఐ జాతీయ సమితి సమావేశాలు వచ్చే నెల 2వ తేది నుంచి 4 వరకు హైదరాబాద్‌లో నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరాలను నారాయణ ఆదివారం పార్టీ రాష్ట్ర కార్యాలయం ముగ్ధూమ్ భవన్‌లో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పల్లా వెంకట్‌రెడ్డి, పశ్యపద్మ, ఇటి నర్సింహతో కలిసి మీడియాతో మాట్లాడారు. ప్రధాని నరేంద్ర మోడీ పదేళ్ల కాలంలో సాధించింది ఏమీలేదని నారాయణ విమర్శించారు. అందుకే శ్రీరాముని పేరుతో గెలిచేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కేంద్రంలోని బీజేపీది మోస్ట్ క్రిమినల్ గవర్నమెంట్ అని నారాయణ విమర్శించారు. ఒక న్యాయనిపుణుడు కూడా ఇది క్రిమినల్ గవర్నమెంట్ అని చెప్పారని నారాయణ గుర్తు చేశారు. ముందస్తు ప్రణాళిక ప్రకారమే లోక్‌సభ ఎన్నిలక నోటిఫికేషన్ కంటేముందే మోడీ ప్రభుత్వం అయోధ్య రామాలయాన్ని ప్రారంభించేందుకు ప్రణాళికను రూపొందించుకున్నదన్నారు. వాస్తవంగా ఆలయం పూర్తికాకపోయినా ప్రారంభించారని విమర్శించారు. ఢిల్లీ సిఎం కేజ్రీవాల్‌తోపాటు జార్ఖండ్ సిఎంకి నోటీసులు జారీ చేశారని.. ఒక్కో ఎమ్మెల్యేకు రూ. 25 కోట్లు ఇచ్చేందేకు బిజెపి సిద్ధమవుతోందని నారాయణ మండిపడ్డారు. దేశాన్ని విచ్ఛిన్నం చేసేందుకు మోడీ ప్రతిజ్ఞ చేసినట్టుగా కనిపిస్తోందని విమర్శించారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ విశాల దృక్పథంతో ఉండాలన్నారు. దేశంలోని ప్రతిపక్ష పార్టీలను కలుపుకొని ముందుకు సాగాలని నారాయణ సూచించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి, ప్రతిపక్ష నేత నారా చంద్రబాబు నాయుడు ఇద్దరూ కూడా బిజెపికి అనుకూలంగా ఉన్నారని నారాయణ విమర్శించారు. జగన్ కోడికత్తి కేసు, బాబుపై 17ఏ కేసులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. బిఆర్‌ఎస్ ప్రభుత్వం నిర్మించిన సచివాలయం తరహా భవనాలను కెసిఆర్ అనుభవించలేక పోయారని నారాయణ అన్నారు. రాజకీయాల్లో అవినీతి, అహంకారం పెరిగితే మంచిది కాదని హితవు పలికారు. తానే ముఖ్యమంత్రి అవుతానని కెటిఆర్ అనుకున్నారని.. సిఎం పదవి రాకపోయే సరికి ఇబ్బంది పడుతున్నారని ఒక ప్రశ్నకు సమాధానంగా నారాయణ చెప్పారు.




ఆదివారం హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతున్న నారాయణ


# సిలిగురిమీదుగా భారత్‌జోడోయాత్ర ప్రారంభం

**కోల్‌కత్తా, జనవరి 28:** అసోం రాష్ట్రపర్యటన సందర్భంగా చెలరేగిన ఉద్రిక్తతలు, కార్యకర్తలపై లాఠీఛార్జి వంటి సంఘటనలతో నిలిచిన రాహుల్ జోడోయాత్ర మళ్లీ పునరుద్ధరించారు. పశ్చిమబెంగాల్‌లోని జల్పాయిగురి నుంచి రాహుల్ తిరిగి జోడో న్యాయ్ యాత్రను పునరు ద్ధరించారు. పశ్చిమబెంగాల్ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు అధిర్‌రంజన్‌చౌదరి యాత్రకు స్వాగతం చెప్పారు. అంతకుముందు సిలిగురిలోని బాగ్డోరా ఎయిర్‌పోర్టులో ఆయన రాహుల్ ఇతరప్రతినిధులకు స్వాగతం పలికారు. సిలిగురినుంచి జల్పాయిగురిజిల్లాకు నేరుగా వెళ్లిన రాహుల్ అక్కడినుంచే యాత్రను షురూచేసారు. బస్సుల్లోను, పాదయాత్రరూపంలో బయలుదేరిన యాత్ర రాత్రికి సిలిగురిలో బసచేస్తుంది. సోమవారం ఉత్తరప్రదేశ్‌లోని దినాజ్‌పూర్ జిల్లాలోని ఇస్లామ్‌పూర్‌కు చేరుతుంది. బీహార్‌లోకి ప్రవేశించేముందు యాత్ర యుపిలోని నియోజకవర్గాలు కూడా కవర్‌చేస్తుంది. తిరిగి ఈనెల 31వ తేదీ మళ్లీ బెంగాల్‌లోకి వస్తుంది. మాల్డామీదుగా ముర్షిదాబాద్‌నుంచి ప్రయాణించిన యాత్ర ఫిబ్రవరి ఒకటవ తేదీ రాష్ట్రంనుంచి పూర్తిగా వెళుతుంది.



ఈసందర్భంగా ఎఐసిసి అధ్యక్షుడు ఖర్గే బెంగాల్ సీఎం మమతా బెనర్జీకి లేఖరాస్తూ జోడోయాత్రను సజావుగా కొనసాగేందుకు అవసరమైన రక్షణ చర్యలు కలినపంచాలనికోరారు.జోడోన్యాయ్‌యాత్ర 6713 కిలోమీటర్లమేర కొనసాగుతుంది. 67 రోజులపాటు 110 జిల్లాల్లో 15 రాష్ట్రాల్లోప్రయాణించి చివరకు ముంబయిలో మార్చి 20 లేదా 21వ తేదీల్లో ముగుస్తుంది.

# తూర్పుతీరంవైపు ఉత్తర కొరియా క్రూయిజ్ క్షిపణులు




## సియోల్‌ను కవ్వించిన కిమ్

**సియోల్, జనవరి 28:** ఉభయ కొరియాల మధ్య ఉద్రిక్తతలు తీవ్రమయ్యాయి. క్షిపణి ప్రయోగాలతో ఉత్తరకొరియా కవ్వింపు చర్యలను కొనసాగిస్తోంది. ఆదివారం ఉదయం మరోసారి తూర్పుతీరం దిశగా పలు క్రూజ్ క్షిపణులు ప్రయోగించినట్లు దక్షిణ కొరియా సైన్యం తెలిపింది. ఇవి తమ దేశంలోని ప్రధాన సైనిక స్థావరాల మీదుగా వెళ్లినట్లు ఒక ప్రకటనలో వెల్లడించింది. దీనిని యుఎస్ నిఘా విభాగం క్రూడా ధ్రువీకరించింది. నిఘా వ్యవస్థను బలోపేతం చేసేందుకు, ఉత్తర కొరియా కదలికలు గమనించేలా తమ రక్షణ విభాగం అమెరికాతో కలిసి పనిచేస్తోందని సియోల్ ఒక ప్రకటనలో తెలిపింది. అయితే ప్యాంగ్‌యాంగ్ ఎన్ని క్షిపణులను ప్రయోగించిందనే సమాచారాన్ని మాత్రం వెల్లడించలేదు.

వారం రోజుల వ్యవధిలో ఇది రెండో కవ్వింపు చర్య. గతవారం కిమ్ జోంగ్ ఉన్ ప్రభుత్వం 'పుల్వాసల్-3-31' అనే వ్యూహాత్మక క్రూజ్ క్షిపణిని పరీక్షించింది. దానికి అణ్వాయుధ సామర్థ్యం ఉందని ప్రకటించింది. తమ సరిహద్దుల్లో అమెరికా, దక్షిణ కొరియా గత వారం ఉమ్మడి సైనిక విన్యాసాలు నిర్వహించడాన్ని ప్యాంగాంగ్ ఖండించింది. వాటికి ప్రతిచర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించినట్లు ఆదివారం ఉదయం ఆ దేశ మీడియా సంస్థ కెసిఎన్ఎ తెలిపింది.

ఈ ప్రకటన వెలువడిన కొద్ది నిమిషాల్లోకే క్షిపణి ప్రయోగాలు జరిగినట్లు వెల్లడించింది. కొంతకాలంగా అమెరికా సహా దాని మిత్ర దేశాలతో ఉత్తరకొరియా ఘర్షణలకు దిగుతోంది. భవిష్యత్తులో ప్యాంగ్‌యాంగ్ మరిన్ని కవ్వింపు చర్యలకు పాల్పడే అవకాశం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. మరోవైపు పొరుగు దేశాలతో కిమ్ యుద్ధానికి సిద్ధమవుతున్నట్లు ఎలాంటి సంకేతాలు లేవని అమెరికా, దక్షిణ కొరియా చెబుతున్నాయి. రష్యా సహకారంతోనే ఉత్తర కొరియా క్షిపణి సామర్థ్యాన్ని పెంచుకుంటోందని ఆరోపించాయి.

# రాహుల్‌డూప్ వివరాలు త్వరలోనే తేలుస్తా



## అసోం సిఎం హిమంత బిశ్వశర్మ

**గువాహతి, జనవరి 28:** కాంగ్రెస్ అధినాయకుడు రాహుల్ గాంధీపై అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ మరోసారి మండిపడ్డారు. భారత్‌జోడో న్యాయ్ యాత్రలో రాహుల్ డూప్ ఉన్నారని, ఆతడి వివరాలను త్వరలో బయట పెడతానని అన్నారు. సోనిత్‌పుర్‌జిల్లాలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలుచేసారు. అచ్చం రాహుల్‌లా కనిపించే వ్యక్తి ఈ యాత్రలో ఉన్నారంటూ మీడియా ప్రచురించిన కథనాలను ఆయన ప్రస్తావించారు. తాజాగా ఇదే విషయమై విలేకరులు ప్రశ్నిస్తే ముఖ్యమంత్రి మాట్లాడుతూ నేను వాస్తవాలు మాత్రమే చెపుతా. రాహుల్‌గాంధీ డూప్ వివరాలతో సహా ఆతడిపేరునూ వెల్లడిస్తా. అయితే దీనికి కొంత సమయం పడుతుంది. ముఖ్యమైన పనిపై నేను దిబ్రూగఢ్ వెళ్లాల్సి ఉంది. గువాహటికి చేరుకున్న వెంటనే అందరికి తెలియజేస్తా అంతవరకూ వేచి చూడాలని కోరారు. గువాహతి సరిహద్దు వద్ద పోలీసులకు రాష్ట్రపోలీసులకు మధ్య వివాదం చెలరేగిన సంగతి తెలిసిందే. దీనితో రాహుల్ సహా మరికొందరిపై ఎఫ్ఐఆర్ నమోదయింది.

ఈ కేసులకు సంబంధించి లోక్‌సభ ఎన్నికలు పూర్తయిన తర్వాత అరెస్టులు ఉంటాయని హిమంత వెల్లడించారు. జనవరి 14న మణిపూర్‌లోని తౌబాల్‌జిల్లానుంచి ప్రారంభించిన జోడోయాత్ర 110 జిల్లాలు 100 లోక్‌సభ స్థానాలమీదుగా 67 రోజులపాటు కొనసాగనున్నది. ప్రస్తుతం పశ్చిమబెంగాల్‌లో యాత్ర కొనసాగుతోంది.

# ఒకేసారి మూడు ఉపగ్రహాలను కక్ష్యలోకి చేర్చిన ఇరాన్

**టెహ్రాన్, జనవరి 28:** ఇరాన్ ఆదివారం ఏకకాలంలో మూడు ఉపగ్రహాలను కక్ష్యలోకి చేర్చింది. ఈ విషయాన్ని అక్కడి ప్రభుత్వ మీడియా పేర్కొంది. దేశీయంగా అభివృద్ధి చేసిన సిమోర్గ్ రాకెట్ వాటిని 450 కిలోమీటర్ల ఎత్తున ఉన్న కక్ష్యలోకి చేర్చింది. రోదసిలోకి పంపిన వాటిలో 35 కిలోల బరువున్న ఉపగ్రహం ఒకటి ఉండగా.. మిగిలిన రెండూ 10 కిలోల లోపు బరువున్న నానో శాటిలైట్లు. వీటితో జియో పొజిషనింగ్ టెక్నాలజీ, కమ్యూనికేషన్లను పరీక్షించనున్నారు.

వీటిల్లో పెద్ద ఉపగ్రహాన్ని 'మహ్దా'గా.. మిగిలిన వాటిని కహ్యాన్-2, హాతెఫ్-1 అని వ్యవహరిస్తున్నారు. వీటిని ఇరాన్ స్పేస్ ఏజెన్సీ రూపొందించింది. వివిధ రకాల పేలోడ్‌లను అంతరిక్షంలోకి చేర్చడంలో సిమోర్గ్ రాకెట్ కచ్చితత్వాన్ని ఈ సందర్భంగా పరీక్షించారు. ఈ నెలలోనే ఇరాన్ సొరయా అనే 50 కిలోల బరువున్న ఉపగ్రహాన్ని 750 కిలోమీటర్ల ఎత్తున్న కక్ష్యలోకి పంపించారు. దీనిని ఆ దేశానికి చెందిన అత్యున్నత సైనిక విభాగమైన ఐఆర్‌జిసి తయారుచేసింది. అమెరికా, ఐరోపా దేశాల్లో ఈ ప్రయోగం ఆందోళనలు పెంచింది. ఇలాంటి సాంకేతికతనే దీర్ఘశ్రేణి బాలిస్టిక్ క్షిపణుల్లో కూడా వాడుతుందని అవి ఆరోపించాయి. ఈ నేపథ్యంలో పలు దేశాలు టెహ్రాన్ చర్యను ఖండించాయి.

కానీ, తాము శాంతియుతంగా అభివృద్ధి సాధించడానికే వీటిని వాడతామని ఇరాన్ సమర్థించుకుంది. రాత్రివేళ జరిగిన తాజా ప్రయోగానికి సంబంధించిన దృశ్యాలను ప్రభుత్వ టివి చానెళ్లలో ప్రసారం చేశారు. సెమ్నాన్ ప్రావిన్స్‌లోని ఇమామ్ ఖొమైని స్పేస్ పోర్టులో దీనిని నిర్వహించినట్లు ఓ ఆంగ్ల వార్తాసంస్థ పేర్కొంది. సిమోర్గ్ రాకెట్ ప్రాజెక్టులో గతంలో చేసిన ఐదు ప్రయోగాలు విఫలం అయ్యాయి.

# నితీశ్ ప్రభుత్వ జీవితకాలం తక్కువే

## ప్రశాంత్ కిశోర్



**పాట్నా, జనవరి 28:** బీహార్‌లో ఇండియాకు గుడ్‌బై చెప్పి ఎన్డీయే గూటికిచేరి తొమ్మిదోసారి సీఎంగాప్రమాణంచేసిన నితీష్‌కుమార్‌ప్రభుత్వం ఎంతోకాలం నిలవదని ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్‌కిశోర్ పేర్కొన్నారు. జెడియు బిజెపి కూటమి ఎక్కువకాలం నిలవదంటూ జోస్యం చెప్పారు. ఈ ప్రభుత్వం జీవితకాలం కొన్ని నెలలు మాత్రమేనన్నారు. వచ్చే ఏడాది రాష్ట్రంలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలవరకూ కొనసాగే అవకాశాలు తక్కువేనని అన్నారు. సార్వత్రిక ఎన్నికలు జరిగిన ఆరునెలల్లో ఈ మార్పు వస్తుందని, ఈ విషయం లిఖిత పూర్వకంగా నిరూపిస్తానని అన్నారు. 2022లో ఎన్డీయే కూటమినుంచి తొలిగిన నితీశ్‌కుమార్ ఆర్జేడీతో కలిసి ప్రభుత్వం ఏర్పాటుచేసారని ఇలాగే కొనసాగితే లోక్‌సభ ఎన్నికల్లో కేవలం ఐదు సీట్లుకూడా రావని గతంలో తనతో చెప్పారని ప్రశాంత్‌కిశోర్ అన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో నితీష్ ఏ పార్టీతోకలిసి పోటీచేసినా 20 సీట్లకంటే ఎక్కువ రాబట్టుకోలేరన్నారు. అంతకంటే ఎక్కువ సీట్లు వస్తే తాను రాజకీయాలనుంచి వైదొలుగుతానని చెప్పారు.

# దేశంలో కరోనా తాజాకేసులు-182

## ఒకరు మృతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, జనవరి28:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 182 కేసులు నమోదయ్యాయి. కరోనా కారణంగా ఒక్కరు మరణించారు. దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50,25,076కు చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,90,106 మంది కోలుకోగా 1525మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,33,445కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది.

పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

# వైభవంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణం



నిడమర్రు ప్రభాతవార్త : నిడమర్రు మండలం మందలపర్రు గ్రామంలో శ్రీ వెంకటేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవం ఆదివారం అత్యంత వైభవోపేతంగా జరిగింది. తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యులు గాదిరాజు వెంకట సుబ్బరాజు( పెద్దబాబు )ఆధ్వర్యంలో తన స్వగ్రామమైన మందలపర్రు లో స్వామివారి ప్రతిరూప విగ్రహాలకు పూజలు నిర్వహించారు. శ్రీవారి ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాల దీక్షితులు ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం ఏడు గంటలకు సుప్రభాత సేవ ఎనిమిది గంటలకు తోమాల సహస్ర నామార్చిన 10 గంటలకు ఉత్తవర్ల సమర్పణ జరిగింది. అనంతరం చిన్న పిల్లల కోలాటం కార్యక్రమం నిర్వహించారు. మధ్యాహ్నం ఒంటిగంటకు బ్రహ్మశ్రీ విభీషణ శర్మ ఉపన్యాసం చేశారు. ఉంగుటూరు శాసనసభ్యులు పుప్పాల శ్రీనివాస రావు ఏలూరు జిల్లా పరిషత్ చైర్మన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్ శాసన మండల చైర్మన్ కొయ్యె మోషన్ రాజు తదితరులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉదయం నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారి పూజా కార్యక్రమాలు లో పాల్గొన్నారు సాయంత్రం ఐదు గంటలకు స్వామివారి కళ్యాణం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. తోకలపల్లి చిననింద్ర కొలను దేవర గోపవరం పెదనింద్రకొలను నిడమర్రు భువనపల్లి అడవికొలను చానమిల్లి బావాయి పాలెం తదితరు గ్రామాల్లోని ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారి కల్యాణాన్ని వీక్షించారు. కళ్యాణ మహోత్సవానికి విచ్చేసిన భక్తులందరికీ తిరుమల తిరుపతి స్వామివారి ప్రతిమ ఉన్న జెండాలను పంపిణీ చేశారు చుట్టుపక్కల గ్రామాల్లో ఉన్న భక్తులు స్వామివారి కల్యాణంలో పాల్గొన్నారు దేవస్థానం సభ్యులు గాదిరాజు వెంకట సుబ్బరాజు. ఉదయం అల్పాహారం భోజనం వసతి కల్పించారు

## నూకాలమ్మ ఆలయ అభివీద్ధికి విరాళం

జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం శ్రీనూకాలమ్మ వారి ఆలయ అభివృద్ధికి అల్లూరి రామచంద్రరావు - మాణిక్యం దంపతులు వారి కుమారుడు అల్లు రామకృష్ణ కుటుంబ సభ్యులు రూ. 1,51,116లు విలువైన స్టెయిన్ లెస్ స్టీలు గేట్లు తయారు చేయించి అందజేశారు. దాత కుటుంబ సభ్యులతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయ కమిటి చైర్మన్ డాక్టర్ రాజాన సత్యనారాయణ (పండు) తెలిపారు. దాత కుటుంబ సభ్యులకు అమ్మవారి శేష వస్త్రాలు, ప్రసాదం, చిత్రపటాన్ని అందించి వేదాశీర్వచనాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు రొంగల



నాగేశ్వరరావు, మేనేజర్ చిటికెన రాంబాబు, ప్రధానార్చకులు మనోజ్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## జగన్ మాట ఇచ్చాడు.. పేదల బ్రతుకులు నాశనం చేశాడు

### మాజీ మంత్రి పితాని

పెనుమంట్ర, జనవరి-28, ప్రభాతవార్త: ఎన్నికల ముందు మద్యం దుకాణాలు తీసివేస్తామని జగన్ రెడ్డి మాట ఇచ్చి నిలబెట్టుకోకుండా మోసం చేశారని మాజీమంత్రి టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు పితాని సత్యనారాయణ విమర్శించారు. ఆదివారం ఉదయం పెనుమంట్ర మండలం నత్తా రామేశ్వరం, పంపనవారి పాలెం లో "ప్రజల వద్దకు పితాని" ఎన్నికల ప్రచారాన్ని తనదైన శైలిలో నిర్వహించారు. ఆర్టీసీ చార్జీలు నాలుగు సార్లు పెంచి, విద్యుత్ చార్జీలు, చివరికి మద్యం ధరలు కూడా పెంచి పేదల బ్రతుకులను నాశనం చేశారని ఆరోపించారు .తొలిత నత్తా రామేశ్వరం లోని శ్రీ రామేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. నాలుగున్నర ఏళ్ల ప్రభుత్వంలో యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని, ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్ విడుదల చేయడంలోనూ మాట ఇచ్చి మడం తిప్పిన జగన్మోహన్ రెడ్డిని సాగనంపాలని యువతకు పిలిపించారు. తెలుగుదేశం జనసేన ఉమ్మడి అభ్యర్థిగా ఆచంట నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్నానని సైకిల్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పితాని సత్యనారాయణ ఓటర్ లను అభ్యర్థించారు. అడుగడుగునా మహిళలు వీరాచనాలు పలుకుతూ హారతులు పట్టారు. రాబోయే తెలుగుదేశం ప్రభుత్వంలో అమలు చేయబోయే మ్యానిఫెస్టోలోని అంశాలు,ఆడబిడ్డ నిధికింద 18 సంవత్సరాలు దాటిన ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయలు, తల్లికి వందనం పథకం క్రింద ప్రతి ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే అంతమందికి



ఏడాదికి 15,000 రూపాయలను ఖాతాల్లో జమ చేస్తారని తెలిపారు. దీపం పథకం కింద ప్రతి కుటుంబానికి ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితం, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం, ప్రతి ఇంటికి కుళాయి ద్వారా సురక్షిత మంచినీటి సరఫరా, అన్నదాత పథకం ద్వారా ప్రతి రైతుకు ఏడాదికి రూ. 20 వేల రూపాయల ఆర్థిక సహాయం, యువగళం నిధి కింద ప్రతి నిరుద్యోగికి నెలకు రూ. 3000 రూపాయలు, బీసీలకు రక్షణ చట్టం తెచ్చి అన్ని విధాల వారికి అండగా నిలుస్తామని తెలిపారు. పూర్ టు రిచ్ పథకం ద్వారా పేదలను సంపన్నులుగా మార్చే కార్యక్రమం తో పాటు అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలు పథకాలను తెలుగుదేశం జనసేన ఉమ్మడి ప్రభుత్వం అమలు చేస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు తమనంపూడి శ్రీనివాస్ రెడ్డి, గ్రామ టిడిపి అధ్యక్షులు కర్రీ లక్ష్మణ్ రెడ్డి, ఎంపీటీసీ టిఎన్ రెడ్డి, జనసేన మండల అధ్యక్షులు కోయ కార్తీక్, బయ్యే బాలాజీ, మహమ్మద్ అలీ, వెంగళదాసు దానయ్య, చిటీకెన తాతారావు కర్రీ సుబ్బారెడ్డి, టిడిపి జనసేన కార్యకర్తలు అభిమానులు నాయకులు పాల్గొన్నారు.



నరసాపురం మండలం వేముల దీవి గ్రామంలో జరిగిన జయహో బీసీ కార్యక్రమంలో పాల్గొన్న కొవ్వలి రామ్మోహన్ రావు నాయుడు. తెలుగుదేశం పార్టీ నాయకులు బీసీ నాయకులు. నరసాపురం రూరల్. ప్రభాతవార్త

## మద్దిని దర్శించుకున్న ఏపీఎస్పీ ఐజీ రామిరెడ్డి



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : మండలంలోని గుర్వాయిగూడెం శ్రీమద్ది ఆంజనేయ స్వామివారిని ఏపీఎస్పీ ఐజీ జీవీ.రామిరెడ్డి, సీఐడీ డీఎఉస్పీ శివారెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపించారు. అనంతరం ఆలయ అర్చకులు వేదాశీర్వచనాలు అందజేశారు. ఆలయ పర్యవేక్షకులు జవ్వాది కృష్ణ వారిని స్వామివారి శేషవస్త్రాలతో సత్కరించారు. స్వామివారి ప్రసాదాలను అందజేశారని ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు తెలిపారు.

## ఫిబ్రవరి 3వ తేదీకి వాయిదా పడిన సీఎం జగన్ తో పార్టీ క్యాడర్ సమావేశ సభ

ప్రభాతవార్త-ఏలూరు : ఈ ఏడాది ఫిబ్రవరి 1వ తేదీన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో జరగాల్సిన ఉమ్మడి తూర్పుగోదావరి, ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలు, ఉమ్మడి కృష్ణా జిల్లాల వైకాపా సన్నాహక సభ ఫిబ్రవరి 3వ తేదీకి మార్పు జరిగినట్లు మాజీ ఉప ముఖ్యమంత్రి, జిల్లా పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్యే ఆళ్ల నాని ప్రకటించారు. వాస్తవానికి ఫిబ్రవరి 1వ తేదీన జాతీయ రహదారిలో గల ఆశ్రమ కళాశాల సమీపంలో సీఎం జగన్మోహన్ రెడ్డి సభ నిర్వహించాలని నిర్ణయించారు. ఈ మేరకు సభకు సంబంధించి అన్ని ఏర్పాట్లను వైకాపా నేతలు పూర్తి చేసిన నేపథ్యంలో పలు అనివార్య కారణాలవల్ల ఫిబ్రవరి 1వ తేదీన జరగాల్సిన సీఎం బహిరంగ సభ ఫిబ్రవరి 3వ తేదీకి మార్పు జరిగినట్లు ఆళ్ల నాని వెల్లడించారు. అందువల్ల ఈ మార్పును గమనించి వైకాపా నేతలు, కార్యకర్తలు ఫిబ్రవరి 3వ తేదీన జరిగే సీఎం జగన్ మోహన్ రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# ఆసుపత్రి కడతామంటే అడ్డుకున్నారు

### - పెత్తందారుల రాజకీయాలను పేదలు అడ్డుకోవాలి
### - వేల్పూరు , మండపాక లో జరిగిన అభివృద్ధి గతంలో జరగలేదు మంత్రి కారుమూరి



అత్తిలి - ( ప్రభాత వార్త ):రాష్ట్రంలో ప్రతీ కుటుంబానికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని రాష్ట్ర పౌరసరఫరాల వినియోగదారులు శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు తెలిపారు. తణుకు రూరల్ మండలం వేల్పూరు, మండపాక గ్రామాల్లో నిర్వహించిన ప్రజా దీవెన పాదయాత్ర, గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాల్లో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పరిపాలన సాగిస్తున్నారని చెప్పారు. వేల్పూరు గ్రామంలో అభివృద్ధి పనులను కోర్టుకెళ్లి అడ్డుకోవడమే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ నాయకులు పని చేస్తున్నారని, పేదలు అటువంటి పెత్తనందార్ల నుంచి బయట పడాలని తెలిపారు. నియోజకవర్గంలో పెద్ద గ్రామంగా వున్న వేల్పూరు గ్రామంలో రూ. 6 కోట్ల నిధులతో 30 పడకల ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేస్తే గ్రామంలోని పెత్తందార్లు, టీడీపీ నాయకులు కోర్టుకెళ్లి ఆసుపత్రి నిర్మాణాన్ని అడ్డుకున్నారని చెప్పారు. పేదలకు మెరుగైన వైద్యం అందకుండా గ్రామ టీడీపీ నాయకులు అడ్డుకున్నారని తెలిపారు. గతంలో గ్రామంలోని వెనుకబడిన కులాల వారికి కమ్యూనిటీ హాళ్లు నిర్మాణం చేపడితే అప్పుడు కూడా తెలుగుదేవం పార్టీ నాయకులు కోర్టుకెళ్లి నిధులు రాకుండా అడ్డుకున్నారని, అయితే గ్రామంలోని బీసీ కులాల వారితో పాటు ఇతర గ్రామాల బీసీ సంఘాల పోరాటంతో కేసులు తీసేశారని చెప్పారు. తణుకు నియోజకవర్గంలో ఏ అభివృద్ధి కార్యక్రమైనా తానే చేశానని చెప్పారు. గత టీడీపీ పాలనలో వేల్పూరు గ్రామంలో రూ. 36 కోట్ల అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేస్తే గత నాలుగున్నరేళ్లలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వైఎస్సార్సీపీ ప్రభుత్వ పాలనలో రూ. 158 కోట్ల విలువైన అభివృద్ధి సంక్షేమ పథకాలను అందించామని చెప్పారు. అయితే వేల్పూరు టీడీపీ నాయకులు మాత్రం అడుగు అడుగునా అడ్డుకుంటున్నారని, వారి కుట్రలను గమనించి రాబోయే ఎన్నికలలో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. మండపాక గ్రామంలో నూతనంగా నిర్మించిన సచివాలయాలని మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు ఆవిష్కరించారు. తణుకు నియోజకవర్గ పరిశీలకుడు జక్కంశెట్టి సత్య రాజేంద్రప్రసాద్, ఎంపీపీ రుద్ర ధనరాజు, రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన డైరెక్టర్ మెహర్ అన్సారీ, డీసీఎంఎస్ డైరెక్టర్ పెనుమత్స సుబ్బరాజు, తణుకు ఏఎంసీ చైర్మన్ నత్తా కృష్ణవేణి, అత్తిలి ఏఎంసీ చైర్మన్ బుద్దరాతి భరణీ ప్రసాద్, కె. ఇల్లిందలపర్రు సొసైటీ అధ్యక్షులు మల్లిడి నాగార్జున, తణుకు, అత్తిలి, తణుకు రూరల్, ఇరగవరం మండల పార్టీ అధ్యక్షులు మంగెన సూర్య, పైబోయిన సత్యనారాణ, బోడపాటి వీర్రాజు, కొప్పిశెట్టి దుర్గా ప్రసాద్, తణుకు పట్టణ మహిళా అధ్యక్షులు నూకల కనకదుర్గ, వైసీపీ సేవాదళ కన్వీనర్ జవ్వాది సురేష్ మరియు వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.







## జగన్ ని ఓడించడానికి జనం సిద్ధం - తోట సీతారామలక్ష్మి

భీమవరం జనవరి 28 ప్రభాతవార్త : భీమవరం పట్టణ తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో భీమవరంలోని జిల్లా టిడిపి కార్యాలయంలో పట్టణ జయహో బిసి సమావేశాన్ని టిడిపి రాష్ట్ర కార్యదర్శి పిచ్చేటి నరసింహారావు బాబు అధ్యక్షతన నిర్వహించారు. ఈసమావేశంలో పాల్గొన్న టిడిపి జిల్లా అధ్యక్షురాలు భీమవరం నియోజకవర్గ ఇన్చార్జి తోట సీతారామలక్ష్మి మాట్లాడుతూ బీసీలతో పాటు అన్ని వర్గాల ప్రజలని మోసం చేసిన ముఖ్యమంత్రి జగన్ ని ఓడించడానికి జనం సిద్ధంగా ఉన్నారని అందుకు నిదర్శనంగా జగన్ బొమ్మతో సిద్ధం బోర్డులతో వాస్తవాలతో ప్రదర్శిస్తున్నారని వైసిపికి కౌంట్ డౌన్ మొదలైందని 74 రోజుల తరువాత వైసీపీ జెండా కనుమరుగుఅవటం ఖాయమన్నారు. బీసీలంతా ఐక్యమత్యంతో తెదేపా జనసేన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి పిచ్చేటి బాబు మాట్లాడుతూ బీసీ కులాలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుచేసి ఎటువంటి నిధులు ఇవ్వకుండా బీసీలకు అన్యాయం చేశారని వచ్చేది తెదేపా జనసేన ప్రభుత్వమేనని చంద్రబాబు ముఖ్యమంత్రి కాగానే బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టాన్ని ఏర్పాటుచేసి బీసీల అభివృద్ధికి సంక్షేమానికి కృషి చేస్తారని తెలిపారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి వేంద్ర శ్రీనివాస్ మాట్లాడుతూ బీసీలకు ఎటువంటి లబ్ధి చేకూర్చలేని సీఎం జగన్ బీసీ జనగణన పేరుతో మరో కొత్త నాటకం తెరపైకి తెచ్చారని వార్డు వాలంటీర్లతో బీసీ కులాల వారి వద్దకు వచ్చి వేలిముద్రలు ఓటీపీలు చెప్పమని బలవంతం చేయడం వెనుక మోసపూరిత కుట్ర దాగి ఉందని ఆరోపించారు. ఉమ్మడి జిల్లా జనసేన కార్యదర్శి పట్టణ అధ్యక్షుడు చెనమల్ల చంద్రశేఖర్ మాట్లాడుతూ త్వరలో ఏర్పడనున్న జనసేన తెదేపాల ప్రభుత్వంలోనే బీసీలకు నిజమైన అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందనున్నాయని బీసీలంతా జనసేన తెదేపా అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈసమావేశంలో జనసేన నాయకులు వానపల్లి సూరిబాబు సతివాడ నవీన్ భీమవరం పట్టణ టిడిపి అధ్యక్ష కార్యదర్శులు ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు గూడూరి సుబ్బారావు భీమవరం మండల అధ్యక్ష కార్యదర్శులు రేవు వెంకన్న కౌరు పృథ్వీశంకర్ వీరవాసరం మండల పార్టీ అధ్యక్షుడు కొల్లేపర శ్రీనివాస్ వీరవల్లి శ్రీనివాస్ టిడిపి నాయకులు మేరగాని నారాయణమ్మ ఎంపిపి వీరవల్లి దుర్గాభవాని ఎండి షబీనా సయ్యద్ నసీమ బేగం గంధం రాధా మాదాసు కనకదుర్గ వీరవల్లి చంద్రశేఖర్ మైలబత్తుల ఐజాక్ బాబు



చల్లబోయిన సుబ్బారావు బొక్క సూరిబాబు చల్లబోయిన గోవింద్ పాల శ్రీరామదాసు జంపన ధనరాజ్ పంతం వెంకటేష్ సతీష్ పడమట సోమేశ్వరరావు కంథికట్ల జోషి ఎద్దు ఏసుపాదం పామర్తి వెంకటరామయ్య బొక్క చంద్రమోహన్ విజ్జురోతు రాఘవలు నీలాతి రమేష్ మల్లువలస రాము వీరమల్లి సూరిబాబు నడిపూడీ కృష్ణ మాంతి గణపతి ములుగుర్తి ప్రకాష్ దొంగ వెంకటేశ్వరరావు బొక్క శ్రీనివాస్ బొడ్డు మోహన్ కొయ్యలగడ్డ గణపతి శివ కవి సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 16 న గ్రామీణ బంద్



భీమవరం జనవరి 27 ప్రభాతవార్త :ఆహార భద్రతకి నష్టం కలిగించే మోడీ విధానాలకు నిరసనగా ఫిబ్రవరి 16 గ్రామీణ బంద్ జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి. వి. వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం పశ్చిమగోదావరి జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం స్థానిక సిఐటియు కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు బాతిరెడ్డి జార్జి అధ్యక్షతన జరిగింది ఈ సమావేశం లో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 13 నెలల పాటు ఢిల్లీ సరిహద్దుల్లో వ్యవసాయ రంగాన్ని కాపాడాలని 3 నల్ల చట్టాలను రద్దు చేయాలని ఢిల్లీ సరిహద్దుల్లో ప్రాణాలు సైతం లెక్కచేయకుండా పోరాడిన ఫలితంగా రైతులు విజయం సాధించారన్నారు. జిల్లా కార్యదర్శి జక్కం శెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ ఇప్పటికే ఉపాధి హామీలో తీసుకొచ్చిన మార్పుల వల్ల పనిచేసిన వారికి డబ్బులు రాక పని చేద్దామన్నా పని చూపించక ఇబ్బందులు పడుతున్న తరుణంలో వ్యక్తిగత ఫేస్ మస్టర్ విధానాన్ని తెచ్చి మరింత ఇబ్బందులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నిస్తున్నాయన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు కౌరు పెద్దిరాజు సహాయ కార్యదర్శులు ఎడ్ల చిట్టిబాబు శేషపు అశ్రియ్య జిల్లా కమిటీ సభ్యులు షేక్ పాదుషా గుబ్బలనాగేశ్వరరావు సోడాదాసి సంజీవరావు తదితరులు పాల్గొన్నారు

## పెరుగుగూడెంలో పెద్దపులి జాడ కోసం జల్లెడ పడుతున్న అటవీ అధికారులు
### -కృష్ణ, గోదావరి జిల్లాల నుండి ఏలూరు చేరుకున్న డిఎఫ్ ఓలు



ప్రభాతవార్త-ఏలూరు : జిల్లాలోని దెందులూరు మండలం పెరుగుగూడెం గ్రామంలో పెద్దపులి సంచరిస్తుందని నిర్ధారించుకున్న అటవీశాఖ అధికారులు ఆ ప్రాంతాన్ని జల్లెడ పడుతున్నారు. పెద్దపులికి వంటి హాని జరగకుండా ఉండేవిధంగా భద్రతా చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా స్థానిక ప్రజలను అప్రమత్తం చేయడంతో పాటు అవగాహన కల్పిస్తూ అటవీశాఖ అధికారులు బృందాలుగా ఏర్పడి పెద్దపులి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. కోసం మంగళగిరి, తూర్పు గోదావరి జిల్లాల రెండు సైతం డిఎఫ్ఓలు ఏలూరు చేరుకున్నారు. కాగా జిల్లాలోని పెదవేగి మండలం ముండూరు మరియు దెందులూరు మండలం మేదినవారిపాలెం గ్రామ సమీపాలలో పులి సంచరిస్తునట్లు పులి పాద ముద్రికల వల్ల నిర్ధారణ అయినట్లు డిఎఫ్ ఓ రవీంద్ర ధామ చెప్పారు. ఆదివారం మంగళగిరి ప్రధాన ముఖ్య అటవీ సంరక్షణాధికారి, (వన్యప్రాణుల విభాగం) చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్ ఏకె. నాయక్, రాజమహేంద్రవరం ముఖ్య అటవీ సంరక్షణాధికారి వై. శ్రీనివాస రెడ్డి, రాజమహేంద్రవరం డిఎఫ్ ఓ ఏ. త్రిమూర్తులు రెడ్డి పులి తిరిగిన ప్రదేశాలను తనిఖీ చేసారు. పులి కదలికలను గుర్తించడం కోసం సమీప గ్రామాలలోని ప్రజలకు, వారి యొక్క పశువులకు ఏవిధమైన హాని జరుగకుండా తీసుకోవాల్సిన చర్యలపై తగు సూచనలు చేశారు. ఏలూరు అటవీ క్షేత్రం ఏలూరు సెక్షన్ రామసింగవరం బీట్ పరిధిలో గల దెందులూరు మండలం పెరుగుగూడెం గ్రామ సమీపంలో మొక్కజొన్న తోటలో శరీరంపై బంగారు మచ్చలు కలిగిన జంతువును ఈ నెల 26వ తేదీన కొంతమంది చూసి ఆ జంతువు పెద్దపులిలాగ ఉందని సమాచారం అందించారన్నారు. ఈ మేరకు ఆ ప్రదేశాన్ని అటవీశాఖ సిబ్బంది క్షుణంగా పరిశీలించిన ఆ ప్రదేశంలో జంతువు పాదముద్రలు సుమారు 18 సె.మీ. నిలువుగా 18 సె.మీ. అడ్డంగా ఉండడంతో అది పెద్దపులి పాదముద్ర లేనని ప్రాథమికంగా నిర్ధారించినట్లు చెప్పారు. అందువల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండి పెద్దపులి సమాచారాన్ని అటవీ శాఖ అధికారులకు ఎప్పటికప్పుడు తెలియజేయడంతో పాటు ప్రజలు గాని వాటి సంబందించిన జంతువులపై గాని పెద్దపల్లి దాడి చేస్తే వెంటనే అటవీశాఖ అధికారులకు తెలియజేస్తే ప్రభుత్వం ద్వారా నష్టపరిహారం అందించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఎవరైనా ఉద్దేశపూర్వకంగా పులిని గాయపరచడం గానీ లేదా హత్య చేయడం కానీ చేస్తే వన్యప్రాణి సంరక్షణ చట్టం కింద చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. పులి గురించి సమాచారం ఎవరికైనా తెలిస్తే అటవీశాఖకు సంబంధించిన టోల్ ఫ్రీ నెంబరు. 1800-425-5909 కు తెలియజేయాలని ఆయన కోరారు.

## ఆరవల్లి లో అమ్మవార్ల జాతర

అత్తిలి – జనవరి 28( ప్రభాత వార్త ):అత్తిలి మండలం ఆరవల్లి గ్రామం లో గల ఐదుగురు దేవతలు కనకదుర్గమ్మ, మావుళ్ళమ్మా, మారెమ్మ, మహంకాలమ్మ, చెవుల్లమ్మ, కి ఆలయ కమిటీ చేర్మెన్ అమ్మి రెడ్డి కమిటీ సభ్యుల అద్వర్యం లో రాత్రి, కాళికా ట్రూపు, తీన్మార్, డప్పులు తో అంగరంగ వైభవం గా జాతర జరిగింది. అమ్మవార్ల గుడి దగ్గర సామూహిక సంపక్తి భోజనాలు పెట్టారు. సోమవారం ఉదయం అమ్మవారి ని అత్తవారి ఇంటికి తీసుకెళ్లే కార్యక్రమం జరుగుతుందని అమ్మి రెడ్డి గారు చెప్పారు.

## పొన్నూరు సభ విజయవంతంఅవుతుంది:ఆరిమిల్లి



అత్తిలి – జనవరి 28( ప్రభాత వార్త ):పొన్నూరు నియోజకవర్గం, వడ్లమూడు గ్రామంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగే రా కదలి రా సభకు పొన్నూరు నియోజకవర్గ పరిశీలకులుగా తణుకు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ నియమితులయ్యారు . ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ తెలుగుదేశం, జనసేన ప్రభుత్వం అధికారంలోకి వస్తే వైసీపీ ప్రభుత్వంలో ఉన్నటువంటి బాధితులందరికీ అవగాహన చేసే విధంగా, ఈ రాష్ట్రానికి వైసీపీ పార్టీ రహిత పరిపాలన ఎందుకు అవసరమొ చంద్రబాబు నాయుడు ఈ సభల ద్వారా ప్రజలందరికీ తెలియజేస్తారని అన్నారు. ఈ సభలకు సంబంధించి పొన్నూరు మాజీ శాసనసభ్యులు దూళిపాళ్ల నరేంద్ర ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్త అయినట్లు తెలిపారు. దాదాపు లక్ష మందికి పైగా ఈ సభకు వచ్చే విధంగా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా జరిగాయని అన్నారు. వైసీపీ ప్రభుత్వం ఎన్ని ఆంక్షలు విధించినా సభను విజయవంతం చేయడానికి ప్రజలు సంసిద్ధులై ఉన్నారని అన్నారు.

## రామకోటయ్య గూటికి మండల మాజీ తెదేపా అధ్యక్షుడు



చాట్రాయి, జనవరి 28, ప్రభాతవార్త : స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగేందుకు సిద్ధమవుతున్న నూజివీడు మాజీ శాసనసభ్యులు డాక్టర్ చిన్నం రామకోటయ్య గూటికి మండలం తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు ఓబిళ్ళనేని సాయిబాబా మద్దతు ప్రకటించారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహించిన సాయిబాబా రామకోటయ్యకు మద్దతు ఇవ్వడంపై మద్దతుదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన నివాసానికి వెళ్లిన రామకోటయ్య శాలువా కప్పి సత్కరించారు. ప్రజలు అండదండలతోనే స్వతంత్ర అభ్యర్థిగా నూజివీడు నుంచి బరిలోకి దిగుతున్నానని గ్రామాలలో తన మద్దతుదారుల సంఖ్య గణనీయంగా పెంచేందుకు కృషి చేయాలని ఆయన కోరారు. నూజివీడు నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని నియోజకవర్గాన్ని నందనవనంగా తీర్చిదిద్దేందుకే రంగంలోకి దిగినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో దారా సుందరం, ములగలంపాటి శ్రీనివాసరావు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఔదార్యాన్ని చాటుకున్న చిర్రి..! స్వంత ఖర్చులతో గుంతలు పూడ్చివేత



జీలుగుమిల్లి–ప్రభాతవార్త : మండల కేంద్రం జీలుగుమిల్లి–బుట్టాయిగూడెం మధ్య రహదారిలో గత కొంతకాలం క్రితం అకాల వర్షాల వల్ల ప్రమాదకరమైన గుంతలు ఏర్పడ్డాయి. మలుపుల వద్ద భారీగా తుక్కు పేరుకుపోవడం వల్ల నిత్యం ఎన్నో వాహనాలు ప్రయాణించే ఈ మార్గంలో భారీ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఎమ్మెల్యేకు, సంబంధిత అధికారులకు అధికార నాయకులకు ఎన్నిసార్లు చెప్పినప్పటికీ పట్టించుకోకపోవడం వల్ల పోలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి చిర్రి బాలరాజు తన సొంత ఖర్చుతో తుక్కు తొలిగింపు పనులు చేపట్టి, గుంతల పూడికలు చేయించారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ ప్రజల కష్టాన్ని తన కష్టంగా భావించి, ప్రజల సమస్యలు తీర్చడానికి అధికారంలో లేనప్పటికీ తాను ప్రజల సమస్యలపై పోరాడుతానని, ప్రజల సమస్యలు తీర్చడంలో తన వంతు బాధ్యతగా తన పాత్ర పోషిస్తానని అన్నారు. సమస్యలు ఎక్కడ ఉంటే అక్కడ జనసేన పార్టీ అక్కడ పని చేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమం లో జీలుగుమిల్లి జనసేన మండల కార్యదర్శి చిర్రి రాంపండు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా అన్న సమారాధన



వీరవాసరం, ప్రభాతవార్త, జనవరి 28: మండలంలోని తోలేరు గ్రామదేవతలైన శ్రీ పోలేరమ్మ, దండు గంగాలమ్మ అమ్మవార్ల జాతర మహోత్సవాల్లో భాగంగా ఆదివారం అఖండ అన్న సమారాధన నిర్వహించారు. ముందుగా అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సుమారు 15 రకాల పిండి వంటలతో ఏర్పాటు చేసిన అన్న సమారాధనను స్థానిక ఎస్సై పి రమేష్ ప్రారంభించారు. మహిళా భక్తులకు పసుపు, కుంకుమ ,గాజులు, రవికలగుడ్డ, పూలను అందజేశారు . సుమారు రెండు వేల మంది భక్తులు అన్న సమారాధనలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో భోగి రెడ్డి శ్రీనివాసరావు, కడలి శ్రీరాములు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్ ఆసరా చెక్కులను పంపిణీ

నిడమర్రు ప్రభాతవార్త : నిడమర్రు మండలం వైయస్సార్ ఆసరా చెక్కులను పంపిణీ సోమవారం మండలపర్రు గాదిరాజు సుబ్బరాజు స్థలము లో మధ్యాహ్నం మూడు గంటలకు వైయస్సార్ ఆసరా చెక్కులను పంపిణీ చేయడం జరుగుతుందని ఎంపీడీవో తెలియజేశారు ముఖ్యఅతిథిగా ఉంగుటూరు నియోజకవర్గం వైయస్సార్ పార్టీ ఎమ్మెల్యే పుప్పాల వాసు బాబు, పాల్గొంటారు కావున అందరూ మండల స్థాయి మరియు గ్రామ స్థాయి అధికారులు Z. P.T. C. లు మరియు కో ఆప్టెక్ సభ్యులు ఎంపీటీసీ సభ్యులు సర్పంచులు పత్రికా సోదరులు అందరూ సదర కార్యక్రమానికి హాజరుకావాలని ఎంపీడీవో తెలియ చేసారు కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరడమైనది.

## పెండ్యాల లో ఉచిత మెగా పశువైద్య శిబిరం



నిడదవోలు జనవరి 28 (ప్రభాతవార్త) : తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు మండలం పెండ్యాల గ్రామంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు కీర్తి అంజనేయులు ఆధ్వర్యంలో ఉప్పులూరి నరేష్ ఆర్థిక సహకారంతో మెగా పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని గ్రామ సర్పంచ్ కారింకి అన్నవరం ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో 197 పశువులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కీర్తి ఆంజనేయులు మాట్లాడుతూ రోటరీ క్లబ్ నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు.. ఈ శిబిరంలో డాక్టర్. వి .రిషి ప్రసాద్ ,డాక్టర్. ఎన్.మోహన్ రావు ,డాక్టర్. వి. చరణ్ ఫనిద్ర ,బి.హెచ్.రమేష్ మరియు వారి సిబ్బంది పాల్గొని వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో కాయల దెవయ్య ,మారిశెట్టి అమిరాజు,మానెం రాంబాబు ,గొన్నాబత్తుల రామారావు, గోపిరెడ్డి శ్రీనివాస్, పొన్నా సుబ్రహ్మణ్యం, కొత్తపల్లి నాగేశ్వరావు,గుంటుపల్లి శివకుమార్, పొలదాసు శ్రీనివాసరావు ,పెండ్యాల మరియు పరిసర గ్రామ రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మానవత సేవలు అభినందనీయం



పెనుమంట్ర, జనవరి–28, ప్రభాతవార్త: మండలంలోని మార్టేరు మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ పెనుమంట్ర మండల శాఖ నెలవారి సమావేశం మానవతా కార్యాలయంలో మండల అధ్యక్షులు బాణాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా ఆచంట ప్రభుత్వ ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ ఇందుకూరి వెంకట సత్యనారాయణ రాజు మాట్లాడుతూ మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ చేపడుతున్న సేవలు అభినందనీయం అన్నారు. మరో ముఖ్య అతిథి గొలుగూరి సత్యనారాయణ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు ముక్కామల మాట్లాడుతూ అన్ని స్వచ్ఛంద సంస్థలు పేదవారికి సహాయం చేస్తే మానవత అన్ని వర్గాల వారికి ఉచితమైన సేవలు అందిస్తుంది అన్నారు. జిల్లా కార్యదర్శి కొత్త సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ మన సంస్థ ప్రతి నెల చివరి ఆదివారం రాష్ట్ర వ్యాప్తం గా ఉన్న అన్ని యూనిట్లు సమావేశం అవుతాయని తెలియచేశారు. సంస్థ చేసే సేవా కార్యక్రమాలను అభినందిస్తూ శాంతి ర్యాలీ చైర్మన్ గమిని రాంబాబు కి ఉత్తమ సేవ రత్న జిల్లా అవార్డు జిల్లా కలెక్టర్ అందజేశారు. మార్టేరు శ్రీ వెంకటేశ్వర స్వామి గుడి ఆవరణంలో నెలరోజుల నుండి ఉచిత యోగా శిక్షణా ఇస్తున్న యోగ గురువు పడాల రామచంద్ర రెడ్డి కి మానవతా సంస్థ తరపున ఘన సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యదర్శి బండి ప్రసాద్. కోశాధికారి శ్రీనివాసులు మురళీకృష్ణ, వైస్ ప్రెసిడెంట్ కర్రి కృష్ణ రెడ్డి , కడలి సుబ్రహ్మణ్యం, సి ఎస్ ఆర్, చిర్ల వంశీ, చదువుల నరేంద్ర, పడాల జగన్నాథ రెడ్డి, ఉప సర్పంచ్ కర్రి వేణు బాబు, ఎంపీటీసీ గుడిమెట్ల లక్ష్మణ రెడ్డి, రొబ్బి భాస్కరరావు, కొనాల నర్సిరెడ్డి, దొంగ జయ దుర్గారావు, మార్టేరు దేవి ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రొప్రాయిటర్ కర్రి పద్మావతి పాల్గొన్నారు.

## వైసీపీకి గుడ్ బై చెప్పిన మాజీ వైస్ ఎంపీపీ - రామకోటయ్యతోనే పయనం



చాట్రాయి, జనవరి 28, ప్రభాతవార్త : చాట్రాయి మండల పరిషత్ మాజీ వైస్ ఎంపీపీ, తుమ్మ తుమ్మ గూడెం సహకార సంఘం మాజీ అధ్యక్షులు చాట్రాతి బెనర్జీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పి రామకోటయ్యకు మద్దతు ప్రకటించారు. తుమ్మ గూడెం గ్రామంలో కీలక నేతగా నాడు కాంగ్రెస్ నేడు వైయస్సార్ పార్టీలో పట్టు సాధించడంతోపాటు ప్రజల మన్ననలు పొందిన బెనర్జీ రామకోటయ్యకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. తుమ్మగూడెం గ్రామంలోని వారి స్వగృహానికి వెళ్లిన నూజివీడు మాజీ శాసనసభ్యులు డాక్టర్ చిన్నం రామకోటయ్య బెనర్జీ తో పాటు అతని తండ్రి చాట్రాతి రాంబాబుకు శాలువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. తుమ్మగూడెం గ్రామంలో బెనర్జీ రాంబాబులకు అధిక సంఖ్యలో మద్దతుదారులు ఉండటంతో నందరిని తన వెంట నడిపించేందుకు కృషి చేయాలని రామకోటయ్య కోరారు. తుమ్మ గూడెం గ్రామంలో సమస్యలన్నిటినీ పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనుభవిజ్ఞులైన నాయకులు తన వెంట ఉంటే గెలుపు సునాయసమని ఆయన చెప్పారు. ఫిబ్రవరి 11న చాట్రాయిలో పదివేల మందితో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు ఇందుకోసం జన సమీకరణకు అందరూ సహకరించాలని ఆయన కోరారు. అనంతరం బూరుగు గూడెం గ్రామంలో కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసి బహిరంగ సభకు సంబంధించిన వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. కార్యకర్తలంతా బహిరంగ సభ పనిలో నిమగ్నమై ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రతి గ్రామం నుండి ప్రజలు అభిమానులు ఎంతమంది తరలి వస్తారో ఆయా గ్రామాల నాయకులు ముందుగా తనకు తెలియజేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో అత్తునూరి సుబ్బారెడ్డి, మేకల చందు, గోళ్ల సురేష్, ములగలంపాటి శ్రీనివాసరావు, కొమ్ము ఆనందం, కొమ్ము సుజనరావు, బిలుగుది రమేష్, పుచ్చకాయల శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు కాతేరు లో జరిగే చంద్రబాబు బహిరంగ సభను జయప్రదం చేయండి
### టిడిపి పట్టణ అధ్యక్షులు కొమ్మిన వెంకటేశ్వరరావు




నిడదవోలు జనవరి 28 (ప్రభాతవార్త) : తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి సమీపం కాతేరు లో జరిగే తెలుగుదేశం పార్టీ బహిరంగ సభను జయప్రదం చేసేందుకు టిడిపి నిడదవోలు నియోజకవర్గ ఇన్చార్జ్ బూరుగుపల్లి శేషారావు పిలుపుమేరకు నిడదవోలు పట్టణం నుండి పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని నిడదవోలు టిడిపి పట్టణ అధ్యక్షులు కొమ్మిన వెంకటేశ్వరరావు కార్యదర్శి తిరుపతి సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సభలో తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొనే బహిరంగ సభను జయప్రదం చేసేందుకు పట్టణంలో 28 వార్డు నుండి పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున కదలిరావాలని వారు పిలుపునిచ్చారు.

## ఓటు ఎంతో విలువైంది- సరైన వ్యక్తిని ఎన్నుకోండి
### మాజీ మంత్రి కామినేని శ్రీనివాసరావు



కాళ్ల జనవరి 28, (ప్రభాతవార్త) : ఓటు ఎంతో విలువైందని, మన బిడ్డలు భవిష్యత్తు కాపాడుకోవాలంటే సరైన వ్యక్తికి ఓటు వేయాలని మాజీ మంత్రి కామినేని శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని పెదఅమిరంలో నంబూరి వెంకటరామరాజు (తాడినాడ బాబు) అధ్యక్షతన మన మన ఓటు– మనభవిష్యత్తు –మన బాధ్యత కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలోమాజీ మంత్రి శ్రీనివాస్ మాట్లాడుతూ ఒక్కసారి ఛాన్స్ ఇవ్వండని నమ్మించి వైసిపి ముఖ్యమంత్రయి న జగన్ మోహన్ రెడ్డి వల్ల నాలుగున్నర సంవత్సరాల్లో రాష్ట్రాన్ని అధోగతి పాలయిందన్నారు. ప్రతి ఒక్కరూ ఓటు నా బాధ్యత అనుకుని సరైన నాయకున్ని ఎన్నుకోవాన్నారు. సరైన నాయకున్ని ఎన్నుకోకపోతే రాష్ట్రం మరింత భ్రష్టు పట్టుకుపోతాదన్నారు. రాబోయే ఎన్నికల్లో ఎంతోమంది వైసీపీ పార్టీ నుండి బయటకు రావడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమానికిఅధ్యక్షత వహించిన నిర్వహణ కర్త తాడినాడ బాబు మాట్లాడుతూ నాలుగున్నర సంవత్సరాల కాలంలో రాష్ట్ర భవిష్యత్తు దిగజారి పోయిందన్నారు. అభివృద్ధి శూన్యమన్నారు. రాష్ట్ర భవిష్యత్తు ముందుకు వెళ్లాలంటే వైసిపిని గద్దె దించాలన్నారు. ఓటు ఎంతో విలువైనదని దాన్ని అమ్ముకోవద్దని వజ్రాయుధం లాంటి ఓటును వినియోగించుకుని రాష్ట్ర భవిష్యత్తును కాపాడాలని ప్రతి ఒక్కరూ ఈ విషయాన్ని గుర్తించాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు మంతెన రామరాజు, నిమ్మల రామానాయుడు, మాజీ ఎంపీ తోట సీతారామలక్ష్మి, మాజీ ఎమ్మెల్యేలు వేటుకూరి వెంకట శివరామరాజు, పులవర్తి రామాంజనేయులు, జనసేన జిల్లా అధ్యక్షుడు కొటికల పూడి గోవిందరావు, వేగేసిన సూర్యనారాయణ రాజు (కనకరాజు సూరి) పచ్చబట్ల ధర్మరాజు, పాకా సత్యనారాయణ, ముత్యాల వెంకటేశ్వరరావు, ఆరేటి ప్రకాష్, యిర్రింకి సూర్యారావు, రుద్రరాజు వెంకటరామరాజు, శ్రీనివాసరాజు, ఘంటసాల వెంకటలక్ష్మి, ఘంటసాల వెంకటలక్ష్మి, కొత్తపల్లి నాగరాజు, మెంటే పార్థసారథి, కోళ్ల నాగేశ్వరరావు, కోళ్ల నాగేశ్వరరావు తదితరులు ఓటును సద్వినియోగం చేసుకుని రాష్ట్ర భవిష్యత్తును కాపాడండి. సరైన నాయకున్ని ఎన్నుకోండన్నారు. కార్యక్రమానికిఅధ్యక్షత వహించిన నిర్వహణ కర్త తాడినాడ బాబు మాట్లాడుతూ నాలుగున్నర సంవత్సరాల కాలంలో రాష్ట్ర భవిష్యత్తు దిగజారి పోయిందన్నారు. అభివృద్ధి శూన్యమన్నారు. రాష్ట్ర భవిష్యత్తు ముందుకు వెళ్లాలంటే వైసిపిని గద్దె దించాలన్నారు.

## డి.సి.సి.బి. చైర్మన్ పి.వి. ఎల్. నరసింహారాజు పుట్టినరోజు వేడుకలు



కాళ్ల జనవరి 28, ( ప్రభాతవార్త): డి.సి.సి.బి.చైర్మన్, ఉండి నియోజకవర్గ వై.సీ.పీ. కన్వీనర్ పి.వి. ఎల్.నరసింహారాజు పుట్టినరోజు వేడుకలు పెదఅమిరంలో వైభవంగా నిర్వహించారు. ఉదయం నుండి నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, పూలదండలు బొకేలుతో అభినందనలు తెలిపారు. పౌర సరఫరాల శాఖ మంత్రి కారుమూరి నాగేశ్వరావు, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ పాతపాటి శ్రీనివాసరాజు, ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు, కవురు శ్రీనివాస్, పలువురు ఎమ్మెల్యేలు, వైసిపి నాయకులు, వివిధ శాఖల అధికారులు, అభిమానులు ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.





మండలం భువనపల్లి మండల పరిషత్ పాఠశాలకు గణపవరం లైన్స్ క్లబ్ 150 భోజనం ప్లేట్లు బహుకరించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంకు ఏసు తెలియజేశారు గణపవరం లైన్స్ క్లబ్ అధ్యక్షుడు రావూరినాగరాజు పాఠశాల విద్యార్థులకు 150భోజనం ప్లేట్లు విద్యార్థులకు లైన్స్ క్లబ్ తరపున అందజేశారు రీజనల్ చైర్మన్ వెల్లంకి నరేష్ కుమార్ విద్యా కమిటీ చైర్మన్ అలుమోలు కుమారి ఈ కార్యక్రమంలో ఉన్నారు. నిడమర్రు ప్రభాతవార్త :




చిన్న మామిడిపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ శ్రీ శ్రీ నాగారం అమ్మవారి జాతర మహోత్సవం అనంతరం ఈరోజు జరిగిన అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొన్న కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొవ్వలి యతి రాజా రామ్మోహన్ నాయుడు గారు మరియు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు,కొవ్వలి ఫాలోవర్స్ ప్రభాతవార్త :

## శ్రీ కోట సత్తెమ్మ అమ్మవారి సన్నిధిలో భక్తుల సందడి



నిడదవోలు జనవరి 28 (ప్రభాతవార్త) : తూర్పు గోదావరి జిల్లా నిడదవోలు మండలం తిమ్మరాజుపాలెం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ కోట సత్తెమ్మ అమ్మవారి దేవస్థానం నందు నేడు శ్రీ అమ్మవారిని ప్రత్యేక అలంకరణ లో భక్తులు దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు. జిల్లా నలుమూలల నుండే కాకుండా సుదూర ప్రాంతాల నుండి సైతం భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆదివారం ఆదాయం వివరములు. దర్శనం : 45,660/అన్నదానం: 9,309/– ప్రసాదాల అమ్మకం ద్వారా: 44,555/ – ఇతరటికెట్స్:1,02,360/– మొత్తము. : 2,01,884/– ఆదాయం లభించినట్లు కార్యనిర్వహణాధికారి బల్ల నీలకంఠం తెలిపారు. భక్తులకు ఏవిధమైన అసౌకర్యం కలగకుండా ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ అండ్ చైర్మన్ గాజుల రంగారావు , అయినీడి వెంకట దేవులపల్లి రవి శంకర్ ధర్మకర్తలమండలి సభ్యులు కృష్ణ, మిద్దె శ్రీను ఎస్.వి కె. ఎ.శర్మ ప్రధాన అర్చకులు పర్యవేక్షించారు.

## సహాయక సంఘాలు బలోపేతం కావాలి
### - రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాద రాజు



నర్సాపురం. ప్రభాతావర్త : నరసాపురం మున్సిపాలిటీ పరిధిలో 1, నుండి 10 వార్డులు, 28, నుండి 31, వార్డులకు సంబంధించిన అక్క చెల్లెమ్మలకు వైయస్సార్ ఆసరా చెక్కులు పంపిణీ శనివారం పట్టణంలోని కాటన్ పార్క్ లో జరిగినది ఈ కార్యక్రమమునకు రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు ముఖ్యఅతిథిగా పాల్గొని పట్టణంలో 14,వార్డులకు సంబంధించిన 635 స్వయం సహాయక సంఘాలు 6,3 50 మంది అక్కచెల్లెళ్లకు 5.67 కోట్ల విలువగల నమూనా చెక్కును స్వయం సహాయక సంఘాల గ్రూపులకు ఆయన అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ ఒక్క 4 విడత వైయస్సార్ ఆసరా కింద రూ:5 కోట్ల 67 లక్షల 69వేలు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బటన్ నొక్కి వారి ఖాతాల్లో జమ చేయడం జరిగిందని ఆయన అన్నారు. జరిగిన ఐదు సంవత్సరాల కాలంలో రూ: 22 కోట్ల48 లక్షల88 వేలు మహిళల బ్యాంకు ఖాతాలకు జమ చేయడం జరిగిందని ఆయన అన్నారు. భవిష్యత్తులో మహిళలు ఆర్థికంగా మరింత అభివృద్ధి చెందాలని సీఎం జగన్ మోహన్ రెడ్డి చేయూతను ఇస్తున్నారని అన్నారు. అభివృద్ధి సంక్షేమము రెండు కళ్ళుగా భావించి మంచి పరిపాలన అందిస్తున్నారని ఆయన అన్నారు. విద్యకు వైద్యానికి పెద్ద మొత్తంలో నిధులు ఖర్చు చేస్తున్నారు అని ఆయన అన్నారు. చదువు వల్ల ఆ కుటుంబంలో ఆర్థిక పరిస్థితులు మెరుగుపడి స్థితిగతులు మారుతాయని ఆయన అన్నారు. 45 సంవత్సరములు దాటిన మహిళలకు చేయూతగా రూ:18, 750,కాపు నేస్త రూ:15, వేలు రైతు భరోసా రూ:13,500, మత్స్యకారులకు రూ:25 వేలు,రజక, నాయి బ్రాహ్మణ ఆటో వారికి పదివేలు చొప్పున ఇలా మొత్తం సగటున ఒక్కో కుటుంబానికి రూ:2.50 లక్షలు ప్రభుత్వం నుండి లబ్ధి పొందుతున్నారని ఆయన అన్నారు .పార్టీలకు కులాలకు అతీతంగా లంచగొండి లేని స్వపరిపాలన అందిస్తున్నామని ఆయన అన్నారు. పాలనలో నూతన మార్పు సచివాలయాల ద్వారా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు ఒకటవ తేదీన అవ్వ తాతలకు పింఛను అందిస్తున్నామని ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం నాలుగు విడతల్లో పెంచుకుంటూ పింఛన్ ను 3000 చేసి అందిస్తున్నామని ఆయన అన్నారు. పట్టణంలో 4500 మందికి ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇల్లు నిర్మిస్తున్నామని ఆయన చెప్పారు. రూ: 82 కోట్లతో శాశ్వతముగా పైపులైను నిర్మాణము రూ: 286 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజి నిర్మాణం పనులు ప్రగతి లో ఉన్నాయని ఆయన అన్నారు. వశిష్ట వారధి నిర్మాణము ఫిషింగ్ హర్బన్, ఆక్వా యూనివర్సిటీ, ఐదు ప్రభుత్వ జూనియర్ కాలేజీలు, డిగ్రీ కాలేజీ, ఇలా 75 సంవత్సరములలో ఏ ప్రభుత్వము చేయని అభివృద్ధిని చేసి చూపిస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాద రాజు అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బర్రి శ్రీ వెంకటరమణ, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ తిరుమని నాగరాజు, మున్సిపల్ కమిషనర్ డా: కె వెంకటేశ్వరరావు ఏఎంసీ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, మున్సిపల్ వైస్ చైర్మన్ కామన నాగిని, కౌన్సిలర్లు సిర్ర కాంతమ్మ, ఆడిదల శ్యామల, సోమరాజు భవాని, గోరు రమాదేవి, ప్రతివాడ పద్మ భూషరపు జయప్రకాష్,చిట్టూరి పద్మ, కావాలి రామ సీత, బొంతు రాజశేఖర్, డ్వాక్రా సీ ఎంఎం సోమాని భాస్కర్, డి ఈ ఓ రామన షణ్ముఖ, తదితరులు పాల్గొన్నారు.



## నూకాలమ్మవారిని దర్శించుకున్న జీఎస్టీ అసిస్టెంట్ కమిషనర్



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం నూకాలమ్మ వారి ఆలయానికి ఆదివారం జీఎస్టీ అసిస్టెంట్ కమిషనర్ బి.వినోద్‌యకుమార్ –కవిత దంపతులు విచ్చేసి, దర్శించుకున్నారు. ఆలయ చైర్మన్ డాక్టర్ రాజాన సత్యనారాయణ (పండు), ఆలయ కమిటి సభ్యులు ఆలయ మర్యాదలతో వారికి స్వాగతం పలికారు. అనంతరం వినోద్ కుమార్ దంపతులను ఆలయ మర్యాదలతో సత్కరించారు. రొంగల నాగేశ్వరరావు, ఏలూరి ఫణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సాయం



నర్సాపురం. ప్రభాతవార్త : నర్సాపురం ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల 1975 – 1979 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం . వివిధ రంగాలలో స్థిరపడి 44 సంవత్సరాల తర్వాత కలిసిన వారు పాఠశాల తో ఉన్న అనుబంధాన్ని నెమరు వేసుకుని తమ వంతుగా పాఠశాలకు 5000/– త్రాగు నీరు కొరకు మరియు 10 వ తరగతి లో మెరిట్ విద్యార్థుల కు ప్రోత్సాహకరంగా 1500/ – ప్రకటించడం జరిగింది. ఈ కార్యక్రమం లో పి. ఉషాకనుల, ఎమ్. చిత్ర భాను, వి. సుజాత, ఎ. కృప, సిహెచ్ . సరోజిని, ఎ.రాజేశ్వరి, ఎ. ఛాయా దేవి, జై రేచల్ సుచెట్, జి. నాగవేణి, వి.రంగమణి, వై నాగేశ్వరమ్మ పాల్గొన్నారు.

## పాలకొల్లు పట్టణ సీఐగా మంగాదేవి బాధ్యతలు స్వీకరణ



పాలకొల్లు (పోడూరు), జనవరి–28, ప్రభాతవార్త: పాలకొల్లు పట్టణ సీఐగా కె.మంగాదేవి ఆదివారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పని చేసిన డి.రాంబాబు ఏలూరుకు బదిలీ అయ్యారు. సిఐ మంగాదేవి కోనసీమ జిల్లా నుంచి బదిలీపై పాలకొల్లు వచ్చారు. ఆమెకు పట్టణ ఎస్ఐలు బాదం శ్రీనివాస్, ముత్యాలరావు, ఎఎస్ఐ ఏసుబాబు సిబ్బంది స్వాగతం పలికారు. పట్టణంలో శాంతిభద్రతలు, ట్రాఫిక్ పరిరక్షణకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తానని ఆమె ఈ సందర్భంగా మీడియాకు తెలిపారు.

# అధికారులు నిద్రపోతున్నారా... ?


జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : ప్రధానమంత్రి నరేంద్రమోడీ మహిళలకు వంట చేసేటప్పుడు మహిళలు పడుతున్న బాధలను స్వయంగా గుర్తించి, కేంద్ర ప్రభుత్వం పథకాలను రూపొందించి ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకంలో ఉచిత గ్యాస& కనెక్షన్, సిలిండర్ ఎటువంటి నగదు తీసుకోకుండా ఏర్పాటు చేస్తే జంగారెడ్డిగూడెం మండలం తాడువాయి, అక్కంపేట, దేవులపల్లి, వేగవరం గ్రామాల్లో భారత్ గ్యాస్ కంపెనీ వారు ఎన్నికల ప్రచారం కింద నూతన అభ్యర్థితో అందజేయడం సమంజసంగా లేదని పట్టణ బీజేపీ అధ్యక్షుడు కొప్పాక శ్రీనివాసరావు ఆదివారం ఒక ప్రకటనలో విమర్శించారు. దేశ ప్రధాని గౌరవించకుండా నిబంధనలు పాటించకుండా అధికారులు పాల్గొనకుండా దేశ ప్రధాని ఫోటో లేకుండా గ్యాస్ కనెక్షన్లు భారత్ గ్యాస్ కంపెనీ వారు పంపిణీ చేయించడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనకుండా అధికారులు నిద్రపోతున్నారా ? అని ప్రశ్నించారు. దేశ ప్రధాని ఫొటో పెట్టాలని, గ్యాస్ కంపెనీ వారికి తెలియదా ? ఇచ్చే వారైనా ప్రధానిని గౌరవించాలి, మోడీ ఫొటో ఉందా ? లేదా అని చూసుకోవద్దా ? అని దుయ్యబట్టారు. దీనిపై పట్టణ బీజేపీ తీవ్రంగా ఖండిస్తోందనా&న్నరు. లక్షల విలువ చేసే మెటీరియల్,



పుస్తకాలు, క్యాలెండర్ ఖర్చు పెట్టి వికసిత్ భారత్ కార్యక్రమం పెట్టినప్పుడు గ్యాస్ కనెక్షన్లు పంపిణీ ఎందుకు చేయలేదన్నారు. ఇది పూర్తిగా కేంద్ర ప్రభుత్వం కనెక్షన్‌కు 500 నుంచి వెయ్యి రూపాయలు వసూలు చేశారని, లబ్ధిదారులు ఫోన్లు చేసి బీజేపీ వారికి చెబుతున్నారన్నారు. లబ్ధిదారుల లిస్ట్ గ్రామాల వారీగా పత్రికా ముఖంగా ఎంపీడీవో తెలియపర్చాలని బీజేపీ అధ్యక్షుడు కొప్పాక శ్రీనివాసరావు డిమాండ్ చేశారు.


# జడ్పీటీసీ గుంటూరి పెద్దిరాజును కలిసిన దిగుమర్తి

పోడూరు, జనవరి–28, ప్రభాతవార్త: పోడూరు మండలం వైకాపా యూత్ అధ్యక్షులుగా దిగుమర్తి నాగరాజు నియామకం అయ్యారు. పాలకొల్లు వైస్సార్సీపీ ఇఛార్జ్ గుడాల గోపి నియమించినందుకు తన గురువు పోడూరు మండల జడ్పిటిసి గుంటూరు పెద్ది రాజును ఆదివారం కలిసి పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపినట్లు తెలిపారు. ఈ సందర్భంగా దిగుమర్తి మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ పదవి ఇచ్చినందుకు, అంతే నమ్మకంతో రానున్న ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పితాని సత్యనారాయణ, పిల్లి నాగన్న, ఎంపీటీసీ చుట్టుగుల్ల ఆంజనేయులు, పెనుమధం మాజీ వైస్ ప్రెసిడెంట్ పాఠం శెట్టి నాగరాజు, పెనుమదం గ్రామ అధ్యక్షులు గెద్దాడ వెంకటరమణ,



అల్లు మురళీ, కొల్లి వెంకట్రావు, బొడ్డు బాబీ, బీరా రాజశేఖర్, దొంగ భాస్కరరావు, రత్న రాజు,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడ పార్లమెంట్ జిల్లా ఇన్ ఛార్జ్ గా రావూరి సుధ నియామకం



పాలకొల్లు (పోడూరు) జనవరి–28, ప్రభాతవార్త: కాకినాడ పార్లమెంట్ జిల్లా ఇన్ ఛార్జ్ గా పశ్చిమ గోదావరి జిల్లాకి చెందిన రాష్ట్ర సీనియర్ బీజేపీ నాయకులు రావూరి సుధ నియమితులయ్యారు. రావూరి సుధ గతంలో జిల్లా బీజేపీ యువమోర్చ అధ్యక్షునిగా, నెహ్రు యువ కేంద్ర వైస్ చైర్మన్ గా, దక్షిణ మధ్య రైల్వే బోర్డ్ జోనల్ సభ్యునిగా ఇలా అనేక పదవులు అందించారు. గత ఎన్నికలలో పాలకొల్లు అసెంబ్లీకి బీజేపీ ఎంఎల్ఏ అభ్యర్థిగా పోటీ చేశారు. గత ముప్పై ఏళ్లుగా పార్టీకి సేవలు అందిస్తు, ఉభయ గోదావరి జిల్లాలో పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తున్న రావూరికి పదవి రావడం పట్ల పలువురు పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సుధ మాట్లాడుతూ పార్టీ తనపై ఉంచిన బాధ్యతను బాధ్యత యుతంగా నిర్వర్తిస్తానని అన్నారు. గత ఐదు ఎన్నికలలో క్రియాశీలకంగా పని చేసిన అనుభవంతో గోదావరి జిల్లాలో బీజేపీ జెండా ఎగరవేయడానికి తన వంతుగా కృషి చేస్తానన్నారు. నాయకులను అందరిని కలుపుకుని తిరిగి ఆ స్థానంలో బీజేపీ సత్తా చూపిస్తామని అన్నారు. తనను నమ్మి ఇంత బాధ్యతను తనపై ఉంచిన పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి, ప్రధాన కార్యదర్శి కాశీ విశ్వనాథరాజు, రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్ జి ,కార్యదర్శి భూపతిరాజు శ్రీనివాస వర్మ ,రాష్ట్ర ప్రవాస్ యోజన కన్వీనర్ పాక సత్యనారాయణ ,పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షులు నార్ని తాతాజీ కి కృతజ్ఞతలు తెలిపారు.

# అంబేద్కర్ ఫ్లెక్సీ చింపిన వారిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి



పెనుమంట్ర, జనవరి–28, ప్రభాతవార్త: పెనుగొండ మండలం వడలి గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫ్లెక్సీ చింపిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి వారిని అరెస్టు చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) జిల్లా అధ్యక్షులు బత్తుల విజయ్ కుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం వడలి గ్రామంలో దళితులు, దళిత సంఘాలు, కెవిపిఎస్ ఆధ్వర్యంలో రహదారిపై ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం అధ్యక్షుడు బత్తుల విజయ్ కుమార్ మాట్లాడుతూ స్వతంత్రం వచ్చినేటికీ 75 సంవత్సరాలు గడిచిన దళితుల మీద దాడులు రోజు రోజుకు పెరిగిపోతున్నాయని అన్నారు. పెనుగొండ మండలం వడలి గ్రామంలో అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా దళిత పేటకు వచ్చే మొదటి దారిలో ఫ్లెక్సీ పెట్టుకుంటే కొంతమంది ఆ ఫ్లెక్సీని చింపి గందరగోళం సృష్టించారని అన్నారు. మరికొందరు దళితులు రామాలయాన్ని కూల్చి వేయడానికి చూస్తున్నారని జైశ్రీరామ్ జండాలతో ర్యాలీలు చేసి మత కలహాలు సృష్టిస్తున్నారని వారిపై కేసు నమోదు చేయాలని అన్నారు. 2016లో దళితపేటకు వెళ్లే ముందు భాగంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నగర్ ఆర్చికట్టుకోవడానికి పంచాయతీ వారు తీర్మానం చేసిన ఆర్చ్ కట్టుకొనివ్వకుండా అడ్డంకులు పెడుతున్నారని అన్నారు. సంబంధిత అధికారులు తక్షణం స్పందించి గ్రామంలో శాంతిభద్రతలు నెలకొల్పేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ మండల కార్యదర్శి కప్పల రత్న రాజు, వడ్డీ ప్రసాద్, బుడితి బాబు, ఉటాల రాజశేఖర్, సంఘ పెద్దలు గ్రామ దళితులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటు వజ్రాయుధం .. ఓటును వేయడంలో నిర్లక్ష్యం వద్దు..


భీమవరం జనవరి 28 ప్రభాతవార్త : ఓటు విలువ తెలియక చాలా మంది ఓటును వేయడం నిర్లక్ష్యం చేస్తున్నారని, ఓటు వజ్రాయుధమని, ఓటును వేయడంలో నిర్లక్ష్యం వద్దని భీమవరం టౌన్ రైల్వే స్టేషన్ మేనేజర్ కే శ్రీనివాస్ అన్నారు. భీమవరం టౌన్ రైల్వే స్టేషన్ అవరణలో ప్రయాణికులతో ఓటు హక్కు ప్రాముఖ్యత – వినియోగం అనే అంశంపై అవగాహన, ప్రయాణికుల అభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని రెవెన్యూ శాఖ, శ్రీవిజ్ఞానవేదిక అధ్వర్యంలో నిర్వహించారు. శ్రీనివాస్ మాట్లాడుతూ ఓటును సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రయాణికులు కొలసు ప్రభావతి (గుంటూరు), అర్ సూర్యకాంతం (విజయవాడ), వి రాజబాబు (గుడివాడ) మాట్లాడుతూ సుస్థిర పాలకులను ఎన్నుకోవడానికి ఓటు వజ్రాయుధమని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి ఓటర్ చైతన్య ప్రతిజ్ఞ నిర్వహించి ఓటర్ గా నీ కర్తవ్యం విస్మరించరాదని,



ఓటు కోసం ప్రతి పౌరుడు బాధ్యతగా వేయడానికి వేయించడానికి కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో రైల్వే సూపర్ వైజర్ ఎస్ రాము, ఎస్ కే చాన్ భాషా, మల్లుల సీతారాం ప్రసాద్, రైల్వే సిబ్బంది ప్రయాణికుల పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న చిన్నారుల నృత్య ప్రదర్శనలు

భీమవరం, ప్రభాతవార్త, జనవరి 28: భీమవరంలో వేంచేసియున్న శ్రీ మావుళ్ళమ్మ వార్షిక మహోత్సవంలో భాగంగా నీరుల్లి వర్తక సంఘం కళా వేదిక పై ఆదివారం ఏర్పాటుచేసిన చిన్నారుల నృత్య ప్రదర్శనలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాలకొల్లు శ్రీ సంస్కృతి కూచిపూడి నాట్య అకాడమీ ఆధ్వర్యంలో చిన్నారులు పలు నృత్యాలు నిర్వహించడం జరిగింది. పాలకొల్లు, మార్టేరు, రాయకుదురు, వీరవాసరం చిన్నారులు చేసిన నృత్యాలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం నృత్య శిక్షకుడు ప్రసాద్ ను ఆలయ కమిటీ ఘనంగా సన్మానించింది.



## 40 మంది మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లు పంపిణీ



భీమవరం జనవరి 28 ప్రభాతవార్త : స్థానిక హౌసింగ్ బోర్ట్ కాలనీలో దళిత జేఏసి ఆద్వర్యంలో 40 మంది ఎస్సీ ఎస్టీ బిసి మహిళలకు ఉచితంగా రాజ్ ట్రస్ట్ అధ్యక్షుడు గంటా రాజ్ కుమార సౌజన్యంతో అందించారు. వైఎస్సార్ సిపి పట్టణ అధ్యక్షులు తోట భోగయ్య, బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు కొడే యుగంధర్, చెల్లబోయిన సూర్యప్రకాష్ చేతుల మీదుగా అందించారు. వారు మాట్లాడుతూ పేద మహిళలకు ఉచితంగా కట్టుమిషన్లు పంపిణీ చెయటం అభినందనీయమని రాజ్ ట్రస్ట్ రాజ్ కుమార్ ను అభినందించారు. కార్యక్రమంలో దళిత జేఏసి కన్వీనర్ యేలేటి న్యూటన్, పశు గణాభివృద్ధి సంస్థ డైరెక్టర్ గంటా సుందరకుమార్, విజేసెన్స్ కమిటీ మెంబర్స్ బాలకృష్ణ, కొప్రపాటి అనిత, చెరుకువాడ రంగసాయి, కంతేటి వెంకటరాజు, గాదిరాజు రామరాజు, బొత్స ధర్మ, కేసి రాజు. రామకృష్ణ వర్మ, కడలి శ్రీనివాస్, దుర్గ, కందికట్ల సాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ట్రో సర్జరీపై పిఎంపి లు అవగాహన పెంచుకోవాలి డా.గజపతిరాజు





గణపవరం ప్రభాతవార్త జనవరి 28: గ్యాస్ట్రో సర్జరీపై పిఎంపి లు అవగాహన పెంచుకొని గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు తెలియపరచాలని భీమవరం వినాయక హాస్పటల్ డాక్టర్ జి గజపతిరాజు అన్నారు. ఆదివారం వినాయక హాస్పిటల్ వారిచే అవగాహన సదస్సు, సర్వ సభ్య సమావేశం గణపవరం మండలం పి.ఎం.పి అసోసియేషన్ అధ్యక్షులు మండల సత్యనారాయణ మూర్తి అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. కమ్యూనిటీ పార మెడిక్స్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అససియేషన్ గణపవరం ,నిడమర్రు మండలాల సభ్య పాల్గొన్నారు. అవగాహన సదస్సు సరిపల్లి సాయిబాబా మందిరం నందు సమావేశం జరిగింది. పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు ఏ ఆర్ కె పరమేశ్వర్లు మాట్లాడుతూ ఫిబ్రవరి 4వ తేదీన విజయవాడ లో జరుగే క్యాన్సర్ పై అవగాహన ర్యాలీ కి అందరు హాజరు కావాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జయరామ్, గణపవరం మండల ప్రదన కార్య దర్శి వి ఎస్ శ్రీనివాసరావు, నిదమర్రు మండల అద్యక్షులు సిహెచ్ ఎన్ మూర్తి, రెండు మండలాల సభ్యులు పాల్గొన్నారు.

## గుడాలను కలిసిన సంఘ నాయకులు



పాలకొల్లు(పోడూరు), జనవరి–28, ప్రభాతవార్త: పాలకొల్లు వైకాపా కార్యాలయంలో పాలకొల్లు నియోజకవర్గం వైకాపా ఇంచార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి)ను శ్రీ శాయిన సంక్షేమ సంఘం నాయకులు మర్యాద పూర్వకంగా ఆదివారం కలిశారు. ఈ సందర్భంగా గుడాలను సత్కరించి, శ్రీ శయిన కమిటీ హాల్ కోసం గుడాల గోపికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రెసిడెంట్ గొర్రెల మణికంఠ, వైస్ ప్రెసిడెంట్ భోగది శ్రీనివాస్, సెక్రెటరీ కామర్శ వెంకటేష్, అత్యం చంద్రశేఖర్, ముడుమించి చిన్ని తదితర శ్రీ శయిన సంఘ నాయకులు పాల్గొన్నారు.

## కూరం కోసిని పరామర్శించిన ఐటీడీఏ పీవో సూర్యతేజ



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : కేఆర్.పురం ఐటీడీఏ పీవో మల్లవరపు సూర్యతేజ ఆదివారం కుకునూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న కూరం కోసిని పరామర్శించిన, తల్లీబిడ్డా యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అక్కడ ఉన్న పీహెచ్‌సీ, పారామెడికల్ సిబ్బందిని, సర్పంచ్‌లను కూరం కోసి ఆరోగ్య పరిస్థితి, ఆసుపత్రికి వచ్చిన సందర్భంలో ఎదురైన సంఘటనలు పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

# విద్యార్థినులు ఆర్టీసీ బస్సులో ఉచితంగా ప్రయాణించవచ్చు- ఎమ్మెల్యే నిమ్మల

పాలకొల్లు ప్రభాతవార్త : రాష్ట్రంలో అధికారంలోకి వచ్చే టిడిపి జనసేన కూటమి ప్రజా ప్రభుత్వంలో మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం అమలు చేస్తుందని, విద్యార్థినిలు రూపాయి ఖర్చు లేకుండా ప్రయాణం చేయవచ్చునని పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు తెలిపారు. ఛాంబర్స్ డిగ్రీ, పీజీ కళాశాలలో ఆదివారం ఛాంబర్స్ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో ఇంటర్ద్వితీయ సంవత్సర విద్యార్థులకు నిర్వహించిన టాలెంట్ టెస్ట్ ప్రశ్నా పత్రాలను విడుదల చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు . మన జీవితాన్ని మార్చే శక్తి విద్యకు మాత్రమే ఉందన్నారు. విద్యార్థులు చదువులో కష్టపడి ప్రణాళికా పరంగా నడుచుకుంటే భవిష్యత్తులో ఉన్నత స్థానం అధిరోహించగలరని చెప్పారు. ఛాంబర్ కళాశాలలో విలువలతో కూడిన విద్యతోపాటు ఫీజులు పరంగా అందరికీ అందుబాటులో ఉండేలా నిర్వహణ జరుగుతుందంటే సేవా దృక్పథంతో మెలిగే యాజమాన్యమేనన్నారు. విద్యార్థి దశలో ఇంటర్మీడియట్ విద్య అత్యంత కీలకమైనదని ఇంటర్ తర్వాత వివిధ పోటీ పరీక్షలకు ఎంట్రన్స్ టెస్ట్ లకు హాజరై తమ ప్రతిభను నిరూపించుకోవాల్సిన సమయమన్నారు. అటువంటి విద్యార్థులకు ఈ స్కాలర్షిప్ టెస్ట్ తమ ప్రతిభ సామర్థ్యాన్ని తెలుసుకోవడానికి, ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు ఈ టెస్ట్ లో వచ్చిన మార్కుల బట్టి ఫీజులో రాయితీ ఇవ్వడంతో విద్యార్థుల తమ తల్లిదండ్రుల కలలను నెరవేర్చుట జరుగుతుందన్నారు. ఈ పోటీ పరీక్షలు నిర్వహించుట అభినందనీయమని ఎమ్మెల్యే రామానాయుడు తెలిపారు. కళాశాల చైర్మన్ కెవిఆర్ నరసింహారావు ఈ ప్రతిభా పరీక్షకు విచ్చేసిన విద్యార్థిని విద్యార్థులకు శుభాభినందనలు తెలిపారు. కళాశాల సెక్రటరీ ఆడిటర్ రామరాజు మాట్లాడుతూ ఛాంబర్స్ కళాశాల యాజమాన్యం లాభాపేక్షతో కాకుండా సేవ దృక్పథంతో విద్యార్థుల బహుముఖ ప్రజ్ఞావంతులుగా తయారు చేస్తూ వివిధ రంగాలలో శిక్షణ ఇస్తూ విద్యార్థి భవిష్యత్తును తీర్చుదిద్దుతున్నమని తెలిపారు. 2024 సంవత్సరంలో కళాశాల స్వర్ణోత్సవన్ని నిర్వహించుకోబోతున్నామన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఈనాటి పోటీ పరీక్షకు హాజరైన విద్యార్థిని విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు వివిధ కళాశాలల యజమాన్యానికి కృతజ్ఞతలు తెలుపుతూ సమయస్ఫూర్తి, సుజనాత్మకత, లక్ష సాధన వైపు అడుగు వేసే ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలకు చేరుతారని అటువంటివారికి పోటీ పరీక్షలు విద్యార్థులలో పోటీ తత్వాన్ని



తమ సామర్థ్యాలను నిరూపించుకొనడానికి దోహదం చేస్తుందని తెలిపారు. జిల్లాలో పలు ప్రాంతాల నుంచి 486 మంది విద్యార్థుల హాజరయ్యారు. విద్యార్థులకు పరీక్షా ప్యాడ్స్, పెన్స్ ఎడిషనల్ చైర్మన్ తట్టవర్తి కృష్ణమూర్తి, ఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్యదర్శి దేవరపు లక్ష్మీనారాయణ , కళాశాల ట్రెజరర్ జల్లూరి రామలింగేశ్వరరావు, గవర్నింగ్ బాడీ మెంబర్స్ ఇనుకొండ రంగారావు, వటం గణేష్, విశ్వనాథరాజు, యస్. కామేశ్వరరావు, ఛాంబర్స్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ టి. ఒల్ల చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమాలలో అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థి వాలంటీర్స్ పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 5న ఆశీలు వేలం

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం మున్సిపాల్టీ పరిధిలో రోజు వారీ మార్కెట్, వీక్లీ మార్కెట్, జంతు వధశాలల ఆశీలు వసూలు హక్కు నిమిత్తం ఫిబ్రవరి 5వ తేదిన వేలం నిర్వహిస్తున్నట్టు మున్సిపల్ కమిషనర్ డాక్టర్ పి. భవానీప్రసాద్ తెలిపారు. 2024 ఏప్రియల్ 1 ను ంచి 2025 మార్చి 31వ తేది వరకు ఒక ఏడాదికి గాను గుత్తేదారునికి హక్కులిచ్చేందుకు గాను ఫిబ్రవరి 5వ తేదిన మున్సిపల్ కార్యాలయం ఆవరణలో బహిరంగ వేలం జరుగుతుందన్నారు. వేలంలో పాల&ఒగనే వారు ఫిబ్రవరి 3వ తేది సాయంత్రంలోగా ధరావత్తు సొమ్ము డీడీ రూపంలో సాల్వెన్సీలను కార్యాలయంలో సమర్పించాలన్నారు. వివరాలకు మున్సిపల్ కార్యాలయంలో సంప్రదించాలని కమిషనర్ భవానీప్రసాద్ సూచించారు.

# ఢిల్లీ పరెడ్లో మెరిసిన ఆంధ్రా యోగా బృందం

ప్రభాతవార్త–ఏలూరు : దేశ రాజధాని ఢిల్లీ పరెడ్లో ఆంధ్రా యోగ బృందం హల్చల్ చేసింది. ప్రధాని నరేంద్ర మోదీ ఆదేశాల మేరకు, ఆయుష్ శాఖ కేంద్ర మంత్రి శరభానంద్ సోనోవాల్, ఆంధ్రప్రదేశ్ ఆయూష్ కమీషనర్ డాక్టర్ ఎస్బీ రాజేంద్రకుమార్ (ఐఆర్ఎస్) నేతృత్వంలో జోనల్ వ్రిజ్ గా ప్రతిభ కనబరిచిన యోగా శిక్షకులను ఎంపిక చేసి, ఢిల్లీలో నిర్వహించే గణతంత్ర దినోత్సవ వేడుకలకు పంపారు. ఈ సందర్భంగా జోన్ 2 ఆయుష్ విభాగ రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఆర్.వెంకట కృష్ణ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించే గణతంత్ర దినోత్సవ వేడుకలకు యోగాలో ఉత్తమ ప్రతిభ కనబరిచి, ఆయూష్ డిస్పెన్సరీల్లో రోగులకు, ప్రజలకు, విద్యార్థులకు నిత్యం యోగాపై అవగాహన కల్పిస్తూ యోగాంధ్రగా తీర్చిదిద్దుతున్న నలుగురు యోగా శిక్షకులను ఎంపిక చేసి వారితో సహా ఢిల్లీలో కర్తవ్యపాత్ పరెడ్లో పాల్గొన్నామని వెంకట కృష్ణ తెలిపారు. అనంతరం కేంద్ర మంత్రి యోగా శిక్షకులను మెమోంటోలు, సర్టిఫికెట్, దుశ్శాలువాలతో సత్కరించారు.



ఇంతటి భాగ్యం కల్పించడం తమ పూర్వజన్మ సుకృతమని ఏలూరు జిల్లాకు చెందిన యోగా శిక్షకుడు కొత్తపల్లి వినోద్ కుమార్, భార్య కొత్తపల్లి రమ్యతులసి, అనంతపురం నుంచి కటకం కృష్ణవేణి, భర్త అమరనాథరెడ్డి, టెక్కలి నుంచి గేదెల వెంకట చంద్రశేఖరరావు, భార్య సుజాత, గుంటూరు నుంచి బొమ్మలాపురం నరశింహరావు, శివజ్యోతిలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ వేడుకల్లో ఆయుష్ విభాగ కన్సల్టెంట్ డాక్టర్ జి రంగనాథ్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# 30 నుంచి మహాత్మాగాంధీ వర్ధంతి పక్షోత్సవాలు

## - క్విట్ ఇండియా స్థూపం వద్ద బ్రోచర్ ను అవిష్కరణ

భీమవరం జనవరి 28 ప్రభాతవార్త : ఈనెల 30 నుంచి ఫిబ్రవరి 13వ తేదీ వరకు శ్రీవిజ్ఞానవేదిక, సెయింట్ మేరీస్, కుష్టు వ్యాధి నివారణ కేంద్రం, క్విట్ ఇండియా స్థూప నిర్మాణ కమిటీ అధ్వర్యంలో మహాత్మాగాంధీ వర్ధంతి పక్షోత్సవాలను భీమవరంలో నిర్వహిస్తున్నామని నిర్వాహక సభ్యులు చెరుకువాడ రంగసాయి, కంతేటి వెంకటరాజు, బోండా సుబ్బారావు, అరసవల్లి సుబ్రమణ్యం తెలిపారు. స్థానిక క్విట్ ఇండియా స్థూపం వద్ద మహాత్మాగాంధీ వర్ధంతి పక్షోత్సవాల బ్రోచర్ ను ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ గాంధీజీ ఆశయాలతో అన్ని ప్రాంతాల్లోనూ సదస్సులు, అంటరానితనం నిర్మూలన ర్యాలీలు, విద్యార్థులకు వివిధ రకాల పోటీలు, జతికులమత రహితంగా అందరితో కలిసి ఈ కార్యక్రమాలను



నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సర్వోదయ మండలి కార్యదర్శి ఇందుకూరి ప్రసాద్ రాజు, ఎస్ కే చాన్ భాషా, షేక్ బాబాజీ సాహెబ్, పి అమూల్య రావు, వారణాసి రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ జర్నలిస్ట్ కృష్ణమోహన్ కి ఘన సన్మానం

ఉండి. జనవరి 28.ప్రభాతవార్త: సీనియర్ జర్నలిస్ట్, ఆంధ్రజ్యోతి విలేఖరి డి. కృష్ణమోహన్ పత్రిక రంగానికి అందిస్తున్న సేవలు అమోఘమంటు పలువురు నాయకులు అన్నారు. ఉండి లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు సీనియర్ జర్నలిస్ట్ కృష్ణమోహన్ కు తెలుగుదేశం పార్టీ నాయకులు ఘణ సన్మానం చేశారు. ఆంధ్రప్రదేశ్ యూనియన్ అవ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ గా ఎన్నికైనన్నఎం దులకు సన్మానం చేశారు . గ్రామ తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు కాగిత బుజ్జి అధ్యక్షత వహించారు. క్లష్టర్ ఇంచార్జె పేరిచర్ల బాలరాజు, ముదునూరి కృష్ణంరాజు, మాజీ జడ్పిటిసి కాగిత మహంకాలి, ఉండ్రు అబ్రాహాము, పెద్దింటీ బాబు తదితరులు మాట్లాడారు. సీనియర్ జర్నలిస్ట్ గా అందరికి సుపరిచితుడు. జర్నలిజం లో అన్ని రాజకీయపార్టీల నాయకులు వారిచే భేష్ అనిపించుకున్నా వ్యక్తి అంటూ



అభినందదించారు. అనంతరం పూలమాలతో శాలువాతో ఘణ సన్మానం చేశారు. కార్యక్రమంలో మండల టిడిపి కార్యదర్శి కిన్నెర వెంకన్న, కునుకు శ్రీను, మజ్జి కృష్ణప్రసాద్, ఉండ్రు ఇస్సాకు, ఫ్లోబోతు రాము, కర్రి శ్రీను, శ్యాంప్రసాదరాజు, భాస్కరాజు, గంధం బుజ్జి, సారెపల్లి త్రిమూర్తులు, బండారు సుబ్బారావు, నిమ్మల సుబ్బారావు, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# బోడా ఆనంద్‌ను పరామర్శించిన విజయరాజు

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెంకు చెందిన బోడా ఆనంద్ సతీమణి మానిక్య సూర్యకళ మృతి చెందడంతో వారి కుటుంబాన్ని వైసీపీ చింతలపూడి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కంభం విజయరాజు పరామర్శించారు. ఆనంద్, కుటుంబ సభ్యులకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు. వైసీపీ నాయకులు డెకనాల్ రాంబాబు, మేడవరపు విద్యాసాగర్, వందనపు వెంకటేశ్వరరావు, గూడపాటి రాధాకృష్ణ, కేమిశెట్టి మల్లిబాబు, పడమటి గిరిబాబు గౌడ్, నేకూరి కిషోర్



తదితరులు ఆనంద్‌ను పరామర్శించిన వారిలో ఉన్నారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం


పెనుమంట్ర, జనవరి–28, ప్రభాతవార్త: పెనుమంట్ర, పోడూరు మండలాల్లో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో స్థానిక ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీ రంగనాధ రాజు తో కలిసి ఆంధ్రప్రదేశ్, శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషన్ రాజు, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గంటా పద్మశ్రీ పాల్గొన్నారు . ఈ సందర్భంగా పెనుమంట్ర మండలం ఓడూరు గ్రామములో రైతు భరోసా కేంద్రం మరియు సచివాలయము, వెల్నెస్ సెంటర్ ను మరియు ఆలమూరు గ్రామంలో జిల్లా పరిషత్ నిధులతో నిర్మించబడిన ఎస్సీ కమ్యూనిటీ హాల్ మరియు నాడు–నేడు నిధులతో నిర్మాణం చేసిన పాఠశాల భవనానికి శంకుస్థాపన చేశారు. వెలగలేరు గ్రామంలో సచివాలయం మరియు రైతు భరోసా కేంద్రంను ( రూ. 25.00 లక్షలు) ప్రారంభోత్సవం చేసారు. రూ. 25



కోట్ల రూపాయల వ్యయంతో మార్టేరు నుండి పాలకొల్లు రోడ్డు నిర్మాణానికి కవిటం గ్రామం వద్ద శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మరియు రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ గుబ్బల తమ్మయ్య, పాలకొల్లు నియోజకవర్గం ఇంచార్జ్ గుడాల గోపి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారికి 120 కేజీల భారీ గజమాల.

భీమవరం జనవరి 28 ప్రభాతవార్త : భీమవరం ఇలవేల్పు శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారికి ఆకివీడులోని లక్ష్మీ గణపతి పండ్ల పూల వర్తక సంఘం అధ్యక్షుడు షేక్ బాజీ 120 కేజీల పూలతో తయారుచేసిన భారీ గజమాల సమర్పించాడు. ప్రతి ఏటా అమ్మవారికి గజమాల సమర్పించడం జరుగుతోంది. ఈ ఏడాది కూడా భారీ గజమాలను తయారు చేశారు. ఈ గజమాల ను శనివారం సాయంత్రం ప్రత్యేక వాహనంలో భీమవరం అమ్మవారి ఆలయానికి తరలించారు. షేక్ బాజీ స్వంత ఖర్చుతో ఈ గజమాల ఏర్పాటు చేశారు. 22 సంవత్సరాలుగా ఈ గజమాల పంపుతున్నట్లు ఆయన తెలిపారు. షేక్ బాజీ ముస్లిం. అమ్మవారి దయ అందరిపై ఉండాలంటూ ప్రతి ఏటా ఈ గజమాల పంపుతున్నట్లు ఆయన తెలిపారు. 120



కేజీల పూల గజమాలను అమ్మవారికి సమర్పించినట్లు ఆయన వివరించారు.

# గోడలే కాన్వాసులైతే..

సాధారణంగా పిల్లలున్న ఇంటిని తేలికగా గుర్తుపట్టొచ్చు. గది గోడలన్నీ గీతలతో నిండిపోయి ఉంటాయి. కొందరు తల్లిదండ్రులు పిల్లలకు ఇందులో స్వేచ్ఛనిస్తే, మరికొందరు మాత్రం



క్రమశిక్షణంటూ గోడ దరిదాపులకు వెళ్లనివ్వరు. అయితే ఇలా కనపించిన చోటల్లా గీతలు గీయడం, బొమ్మలేయడం వంటివి పిల్లల మానసిక ఎదుగుదలను సూచించేవే అంటున్నారు నిపుణులు. మెదడులో కలిగే ఆలోచనలు, ఊహలను చిన్నారులు అలా గోడలపై గీస్తూ ప్రదిర్శస్తారు. పెద్దవాళ్లే పిచ్చి గీతలని పిలిచే అవన్నీ తమ ఎదు రుగా కనిపించే వస్తువులు, దృశ్యాలకు పిల్లలు గీసే ప్రతిరూపాలే. అలా చేయొద్దని నిరోధిస్తే ఆ చిట్టి మెదడులో కలిగే ఆలోచనలకు తల్లిదండ్రులు అనకట్ట వేసినట్లే. మరో మార్గం.. మనసులో తోచినదానికి రూపాన్నివ్వాలనుకున్నప్పుడు కంటికెదురుగా కనిపించే గోడే పిల్లలకు కాన్వాస్ అవు తుంది. అందినంత మేరకు సునాయసంగా గీతలు గీస్తారు. ఎదుగుతున్న కొద్దీ కంటికి కనిపించినవాటన్నింటినీ గోడపై బొమ్మల్లా వేస్తారు. వారి మెదడులోని ఆలోచనలను నిరోధించ కుండా ప్రోత్సహిం చడం పెద్దవాళ్ల బాధ్యత. బొమ్మలు గీయడానికి చిన్నారులకు మరో మార్గానివ్వాలి. చిన్న బ్లాక్ బోర్డు లేదా వైట్ బోర్డు సౌకర్యాన్ని కల్పిం చాలి. దానిపై మార్కర్, చాక్‌పీస్‌తో గీయడం నేర్పించాలి. వారిని ప్రోత్సహించి సృజనాత్మకతను వెలికి తీయాలి. రెండేళ్ల వయసుకు డ్రాయింగ్ పుస్తకంలో క్రేయాన్స్‌తో రంగులు నింపడ మెలాగో చెప్పాలి. అమ్మానాన్నా ఇచ్చే ప్రోత్సా హమే పిల్లల్లో చిత్రకారు డిని బయటకు తెస్తుంది. అయిదేళ్లు నిండేసరికి వారికి తెలియ కుండానే ఇదొక అభిరుచిగా మారే అవకాశం ఉంది. ❑

# కృషికి గుర్తింపే 'పద్మ' పురస్కారాలు

ఒక్క అడుగు ఏం చేయగలదు? మార్పునకు నాంది కాగలదు. వేల జీవితాలను మార్చగలదు. నడిచిన మార్గంలో బలమైన ముద్ర వేయగలదు. అందుకు ఉదాహరణలే ఈ మహిళలు! ఒంటరి భావన వదిలి ముందడుగు వేశారు. తమ తమ రంగాల్లో రాణించారు. స్ఫూర్తిని నింపారు. ఆ కృషికి గుర్తింపే ఈ 'పద్మ' పురస్కారాలు. వారిలో కొందరి గురించి తెలుసుకుందాం..

**. మధుబని శిక్షణలో...**
మధుబని చిత్రకళలో నాలుగు దశాబ్దాలుగా సేవలందిస్తున్న కళాకారిణి శాంతిదేవి పాశ్వాన్‌ను ఈ ఏడాది 'పద్మ' అవార్డు వరించింది. బిహార్, మిథిలాలోని మధుబని జిల్లాలో సీమా గ్రామంలో పుట్టారీమె. నిమ్న వర్గంలో పుట్టి.. అవమానాలెన్నో ఎదర్కొన్న ఈమె, తన కళానైపుణ్యాలతో ఇప్పుడు ప్రపంచస్థాయికి చేరుకొన్నారు. జీ 20 సదస్సులో తన చిత్రకళను ప్రదర్శించే అర్హతను పొందారు. మధుబని కళకు వేల ఏళ్ల చరిత్ర ఉంది. ఓర్పు, సహనం ఉంటే చాలు. అద్భుతంగా మధుబని చిత్రాల్ని చిత్రించొచ్చు. రామాయణం వంటి కావ్యాలను చిత్రలేఖనం రూపంలో చెప్పొచ్చు. అపూర్వమైన ఈ కళను సంరక్షించి శాశ్వతం చేయాలనేది నా లక్ష్యం. నేటి తరానికి దీన్ని దగ్గరచేయడానికి శిక్షణనిస్తున్నా. ఇప్పటివరకు దాదాపు 20వేల మందికి పైగా ఇందులో శిక్షణ తీసుకొన్నారని చెబుతున్న శాంతిదేవి విదేశాల్లోనూ తన ప్రతిభను ప్రదర్శిస్తున్నారు. వర్క్‌షాపులు నిర్వహిస్తూ.. భారతీయ సంప్రదాయ చిత్రకళను ప్రపంచవ్యాప్తం చేస్తున్నారు. ఎక్కడ పుట్టామని కాదు ఎంత సాధించామన్నది ముఖ్యమని నిరూపిస్తున్నారీమె. ఈమె రూపొందించిన చిత్రలేఖనాలు



అమెరికా, జపాన్, హాంకాంగ్ వంటిచోట్ల ప్రదర్శిత మవుతున్నాయి. కళాభివృద్ధిలో ఈమె చేపడుతున్న కృషికి 'తామ్రపాత్ర', 'అశోక్‌చక్రం, చేతనా సమితి వంటి జాతీయ అంతర్జాతీయ అవార్డులెన్నో అందుకున్నారీమె.

**చక్మా చేనేతతో...** చేనేత కళలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని పొందారు స్మృతిరేఖ చక్మా. అలనాటి చేనేత కళను నేటి తరానికీ అందిస్తున్నారు. వేల మంది గిరిజన మహిళలకు ఇందులో శిక్షణనిచ్చి ఉపాధిని కల్పించడంలో కృషి చేస్తున్నారు. ఈ సేవలకుగాను ఈ ఏడాది ఈమెను 'పద్మ' అవార్డు వరించింది. త్రిపురలోని అగర్తలాలో చక్మా గిరిజన జాతిలో పుట్టారీమె. తరతరాలుగా వస్తున్న సంప్రదాయ చక్మా చేనేత కళపై స్మృతికి బాల్యంలో అంతగా ఆసక్తి లేదు. ఇంట్లో నానమ్మ, అమ్మ సమయం దొరికినప్పుడల్లా మగ్గంపై కూర్చునేవారు. నాకంతగా శ్రద్ధ ఉండేది కాదు. దీంతో అమ్మ తరచూ కోప్పడేది. అయితే పదోతరగతి తర్వాత ఆసక్తి మొదలైంది. ఛాలెంజ్‌గా తీసుకొని, నానమ్మ నేసే రకరకాల డిజైన్లన్నీ మగ్గంపై నేసి చూపించి అమ్మను ఆశ్చర్యపరిచా. అప్పటి నుంచి వెనుతిరిగి చూడలేదంటారు స్మృతి. అతి తక్కువ కాలంలోనే నైపుణ్యాలు పెంచుకొని సొంతంగా పలురకాల డిజైన్లనూ ఆవిష్కరించారీమె. అయిదు దశాబ్దాలుగా ఈ కళలో ఆమె ప్రదర్శిస్తున్న నైపుణ్యం, అందిస్తున్న సేవల కారణంగా రాష్ట్రపతి తనుంచి మాస్టర్ వీవర్ వార్డు సహా 'సూత్రకార్ సమ్మాన్, సంత్ కబీర్ వంటి పురస్కారాలెన్నో అందుకొన్నారు. ప్రముఖుల ప్రశంసలనూ పొందారు. శాలువాలు, చీరలు తదితర వస్త్రాలపై జామెట్రిక్



మోటిఫ్‌లు తీర్చిదిద్దడం ఈమె ప్రత్యేకత. బద్దుడితోపాటు ప్రముఖ నాయకుల రూపాలను నేతలో ప్రతిఫలించేలా చేశారు. నూలుకు ఈమె వినియోగించే రంగులన్నీ వేర్లు, విత్తనాలు, మూలికలు, ఆకుల నుంచి తీసిన సహజ వర్ణాలే. ఉజెయా జాధా పేరుతో గిరిజన మహిళలకూ.. శిక్షణనిచ్చి ఉపాధి పొందేలా మార్గనిర్దేశం చేస్తున్నారు 63 ఏళ్ల స్మృతి.

**ఆది తెగ మూలికలతో...** అరుణాచల్ ప్రదేశ్‌కి చెందిన మూలికావైద్య నిపుణురాలు యనుంగ్ జమోహ్ లెగోను పద్మశ్రీ వరించింది. ఆది తెగ సంప్రదాయ మూలికా వైద్య



వ్యవస్థను పునరుద్ధరించినందుకే ఈ ఘనత దక్కింది. ఆది క్వీన్ ఆఫ్ హెర్బ్స్‌గా పిలిచే యనుంగ్‌ది తూర్పు సియాంగ్‌లోని మారుమూల గిరిజన పల్లె. అసోం విశ్వవిద్యాలయం నుంచి డిగ్రీ పూర్తిచేశారు యనుంగ్. ఆమె తల్లి సంప్రదాయ వైద్యం చేసేవారు. తండ్రి సామాజిక కార్యకర్త. వారి లక్షణాలే పుణికి పుచ్చుకున్నారేమో.. ఎవరికి ఏ కష్టమొచ్చినా తక్షణం స్పందించే గుణం ఆమెను మూలికా వైద్యంపై దృష్టి సారించేలా చేసింది. ఎంతో ఆరోగ్యంగా ఉండే మా పూర్వికుల జీవన విధానాలు. ఎలాంటి అనారోగ్యానైనా తరిమికొట్టే ఔషద మూలికా చికిత్స కనుమరుగవుతుండటం గమనించా. దీన్ని పునరుద్ధరించాలని నిర్ణయించుకున్నా అంటారామె. ఇందుకోసం ఔషధ మూలికల్ని సేకరించడం మాత్రమే సరిపోదని భావించారు. ప్రతి ఇంటా హెర్బల్ కిచెన్ గార్డెన్ ఏర్పాటుకి కృషి చేశారు. వివిధ స్వయం సహాయక బృందాలతో కలిసి పనిచేశారు. ఇలా జిల్లావ్యాప్తంగా ఏటా 5000కు పైగా ఔషధ మొక్కలను ఇంటి తోటలుగా పెంచాలనే లక్ష్యం పెట్టుకున్నారు. ఆమె భర్త గుమిన్‌లెగో వ్యవసాయ కార్మికుడు. వీరికి నలుగురు పిల్లలు. ఆర్థిక ఇబ్బందులు, వ్యక్తిగత సవాళ్లు వేధిస్తున్నా.. పదమూడేళ్లగా తన ప్రయాణాన్ని ఆపలేదామె. పదివేలమందికిపైగా వైద్య సాయం చేశారు. లక్షల మంది ప్రజలకు ఔషధ మూలికల గురించి అవగాహన కల్పించారు. ఈ సేవలే ఆమెకీ పురస్కారాన్ని అందించాయి.

**పాతిక వేలకుపైగా సర్జరీలతో....**
చిన్నప్పుడు కాలు బయట పెట్టాలంటే చాల ఆలోచించేవారు. ప్రేమా ధనరాజ్! తన రూపాన్ని చూసి వెక్కిరించేవారు కొందరైతే, భయపడేవారు మరికొందరు. బెంగళూరుకు చెందిన ఈమె ఎనిమిదేళ్ల వయసులో అనుకోకుండా అగ్ని ప్రమాదానికి గురయ్యారు. బతకడమే కష్టమనుకున్నారంతా. ముఖమంతా కాలిపోయింది. మాట కూడా రాలేదు. ఈ సారి తప్పక బాగవుతావు అంటే నొప్పిని భరించి మరీ ఒకదాని తర్వాత మరొకటి 12 శస్త్రచికిత్సలు చేయించుకున్నారు. కానీ రూపంలో పెద్దగా మార్పులేదు. బతకడమే దండగ అనుకుంటున్న ప్రేమను ఆమె తల్లి, చికిత్స చేసిన డాక్టర్ ప్రోత్సహించారు. వారి సాయంతో ఆత్మవిశ్వాసం పెంచుకొని తిరిగి చదువు ప్రారంభించారు. అమ్మ కోరిక మేరకు వైద్యురాలవ్వాలి. తనలాంటి వారికి సాయం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు ప్రేమ. ప్లాస్టిక్ సర్జరీలో ఎండి చేసి, తను చికిత్స పొందిన వైద్యశాల, వెల్లూరు సిఎంసిలో చేరారు. అంచెలంచెలుగా ఎదిగి, ప్లాస్టిక్ సర్జరీ విభాగానికి అధిపతి అయ్యారు. అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన ప్రేమ పాతిక వేలకు పైగా సర్జరీలు చేశారు. అగ్నిరక్ష ప్రారంభించి అగ్ని ప్రమాద బాధితులకు చికిత్సలు చేయడమే కాదు, తిరిగి ఆత్మవిశ్వాసంతో జీవించేలా చేస్తున్నారామె. కొందరు బాధితులను వలంటీర్లుగా చేర్చుకొని ఉపాధినీ చూపిస్తున్నారు.



ఈ సేవలకు గుర్తింపుగానే 72 ఏళ్ల ప్రేమను పద్మశ్రీ వరించింది.

**నారియల్ అమ్మ....** వినూత్న పద్ధతులతో సేంద్రియ వ్యవసాయాన్ని చేయటమే కాదు. చుట్టు పక్కల వారినీ అదే మార్గంలో నడిపిస్తున్నారు సౌత్ అండమాన్‌కు చెందిన 69 ఏళ్ల కె. చెల్లమ్మాల్. తన పది ఎకరాల్లో వ్యవసాయం చేస్తూ అంతరపంటగా అల్లం, అరటి, లవంగాలు, అనాస వంటి వాటినీ పండిస్తున్నారు. రెండు హెక్టార్లలో కొబ్బరి మొక్కలతో పాటు 460 రకాల తాటిచెట్లనూ సాగు చేస్తున్నారు. వాటిని తెగుళ్ల బారి నుంచి రక్షించుకోవటానికి వినూత్నమైన మార్గాలను కనిపెట్టారు. అలా ఏడాదిలో 27 వేలకు పైగా కొబ్బరికాయలను పండించారు. అక్కడ ఉండే మరో 150 మంది రైతులూ సేంద్రియ వ్యవసాయం వైపు మళ్లేలా ప్రోత్సహించారామె. అక్కడి వాళ్లు చెల్లమ్మాల్‌ను ప్రేమగా నారియల్ అమ్మ అని పిలుచుకుంటారు. నిత్యం కొత్త పరిష్కారాలు అన్వేషిస్తూ ఐదు



దశాబ్దాలుగా వ్యవసాయ రంగంలో విశేష కృషి చేస్తోన్న ఈమెను ఈ ఏడాది పద్మశ్రీ వరించింది. అయితే సేంద్రియ సాగులో ఎన్నో సృజనాత్మక పద్ధతులకు శ్రీకారం చుట్టిన చెల్లమ్మాల్ చదివింది ఆరో తరగతే. ❑

# జుట్టును పెంచే గింజలు

జుట్టుకు పైపైన ఎన్ని లేపనాలు పూసినా.. ఫలితం తక్కువ. పోషక విలువలున్న ఆహారానికి కొన్ని రకాల గింజలు జత చేసి తీసు కుంటేనే శిరోజాలు పెరుగుతాయంటున్నారు నిపుణులు..



**నువ్వులు..** నలుపు, తెలుపు నువ్వుల్లో విటమిన్లు, పాలీ శాచురేటెడ్ ఫ్యాటీయాసిడ్లు, ఖనిజ లవణాలు పుష్కలంగా ఉంటాయి. వీటిని రోజూ ఆహారంలో భాగంగా తీసుకుంటే జుట్టు కుదుళ్లను బలంగా ఉంచి రక్త ప్రసరణ సవ్యంగా సాగేలా చేస్తాయి. హార్మన్ల అసమతుల్యతను సమన్వయం చేసి జుట్టు రాలకుండా చేస్తాయి.

**పొద్దు తిరుగుడు..** ఈ విత్తనాలు ఫ్రీరాడికల్స్‌కు వ్యతిరేకంగా పోరాడేలా చేస్తాయి. వీటిలోని జింక్, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు, విటమిన్-ఇ వంటివి శిరోజాల పెరుగుదలలో తోడ్పడతాయి. దీంతో ఒత్తైన, మృదువైన కురులు మీ సొంతమవుతాయి.

**అవిసె గింజలు :** ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు, పీచు, ప్రొటీన్లు సహా మెగ్నీషియం, క్యాల్షియం వంటి పలురకాల ఖనిజాలు పుష్కలంగా ఉండే ఈ గింజలు శిరోజాలకు రక్తప్రసరణ బాగా జరిగేలా చేసి, ఆరోగ్యంగా పెరిగేలా చేస్తాయి.

**గుమ్మడి..** రోజూ చెంచా గుమ్మడి విత్తనాలను తీసుకుంటే ఫలితాలెన్నో. ముఖ్యంగా వీటిలోని జింక్, సెలెనియం, మెగ్నీషియం, ఐరన్ క్యాల్షియం, కాపర్, ఎబిసి మిటమిన్లు కుదుళ్లను ఆరోగ్యంగా ఉంచుతాయి. చర్మ రంధ్రాలను శుభ్రంగా ఉంచి చుండ్రు రానివ్వవు. ఒత్తయిన జుట్టును సొంతం చేస్తాయి.

**చియా..** ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా ఉండే ఈ విత్తనాలు మాడును ఆరోగ్యంగా ఉంచుతాయి. వీటిలో పుష్కలంగా ఉండే పీచు, ప్రొటీన్లు తదితర ఖనిజలవణాలు, యాంటీ ఆక్సిడెంట్లు జుట్టు రాలకుండా ఒత్తుగా ఉండేలా చేస్తాయి.

**మెంతులు ..** వీటిలోని ప్రొటీన్లు, నియాసిన్, అమైనో యాసిడ్స్, పొటాషియం శిరోజాల పెరుగుదలకు తోడ్పడతాయి. చెంచా పెరుగులో పావుచెంచా మెంతులను నానబెట్టి రోజూ తీసుకుంటే జుట్టు ఆరోగ్యంగా ఉంటుంది. ❑

# మనమంతా అతిథులమే !

'ఒకవేళ హిందూ ధర్మగ్రంథాలన్నీ కాలిపోయినా, ఈశావాస్యోపనిషత్తు మొదటి మంత్రం ఒకటి మన జ్ఞాపకాల్లో నిలిచి ఉంటే చాలు.. హిందూ మతం ఎప్పటికీ ఉండిపోతుంది.' అన్నాడు గాంధీ మహాత్ముడు. ఆ మంత్రమేమిటో మనందరం తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. 'తేన త్యక్తేన భుంజీథా, మా గృధఃకస్య స్విద్ధన్నం' అంటే త్యాగ భోగాలు, పరుల సంపదలను ఆశించకూడదన్నమాట. ఇదో దివ్య సందేశం. అదే అనర్థాలకు కారణం. అన్నదమ్ములు, దాయాదులు, స్నేహితుల మధ్య కలహాలు జరుగుతున్నాయి. రామాయణ యుద్ధానికి కారణం రావణుడు సీతను అపహరించడమే! భారత యుద్ధానికి కలహాలు జరగుతున్నాయి. రామాయణ యుద్ధానికి కారణం రావణుడు సీను అపహరించడమే! భారత యుద్ధానికి కారణం కౌరవులు పాండవుల ఆస్తిని ఆశించడమే! అన్ని గొడవలూ ఘర్షణలకు మూలకారణం దురాశే. ప్రపంచ మంతా ఈ శ్లోక సందేశాన్ని వంట పట్టించుకుంటే. మారణహోమం లేక శాంతిధామంలా ఉండేది. సర్వతో ముఖాభివృద్ధి జరిగేది. ఇందులో ఇంకో సందేశమూ ఉంది. ఈ బ్రహ్మాండమంతా ఆ పరమేశ్వరు నిదే. సర్వ జంతు, వృక్ష, వస్తు సముదాయానికి అతడే యజమాని. మనం అతిథులం మాత్రమే. ప్రస్తుతం ఇతర జంతుజాలానికీ, అలాగే రేపటి తరాలకీ కూడా మనలానే జీవించే హక్కు ఉందని గ్రహిస్తే పర్యావరణానికి హాని కలగదు. అందుబాటులో ఉన్న ప్రకృతి వరప్రసాదాన్ని అవసరమైనంతే అనుభవించి, సంతృప్తి చెంది, ముందు తరాలకు అప్పజెప్పాలన్నది ఈ శ్లోక భావన. ❑



ఆధ్యాత్మికం

# అందాల బెనారస్

లక్ష్మీదేవికి ప్రతిరూపంలా.. పెళ్లిలో పుత్తడి బొమ్మలా.. వేడుకలో చక్కని చుక్కలా.. కార్యాలయంలో ఆధునిక వనితలా.. సందర్భం వేదిక ఏదైనా అతివల అందాన్ని ద్విగుణీకృతం చేస్తూ అన్ని చోట్లా ప్రత్యేక ఆకర్షణగా నిలుపుతుంది బెనారస్ పట్టు.









# చేజేతులా వదులుకున్న తొలిటెస్ట్




## బ్యాటింగ్ వైఫల్యంతోనే భారత్ ఓటమి

## 28 పరుగుల తేడాతో ఇంగ్లండ్ విజయం

**హైదరాబాద్(ఉప్పల్):** ఇంగ్లండ్ భారత్‌జట్లమధ్య హైదరాబాద్‌లోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ స్టేడియం వేదికగా ముగిసిన తొలిటెస్టులోభారత్ ఓటమి చవిచూసింది. ఇరుజట్లు విజయం కోసం హోరాహోరీ పోరాడినా ఇంగ్లండ్ అద్భుత బౌలింగ్‌తోభారత్‌కు షాకిచ్చింది. నాలుగోరోజు ఇంగ్లండ్‌రెండో ఇన్నింగ్స్‌లో 420 పరుగుల భారీ స్కోరుచేయడంతో భారత్‌ముందు 231 పరుగుల లక్ష్యం నిర్దేశించింది. అయితే ఛేదనలో భారత టాపార్డర్, మిడిలార్డర్ తడబడింది. రెండో ఇన్నింగ్స్‌లో భారత్ 69.2 ఓవర్లలో 202 పరుగులకు ఆలౌట్ అయింది. ఫలితంగా ఇంగ్లండ్ 28 పరుగుల తేడాతో గెలిచింది. ఛేదనలో 119 పరుగులకే ఏడు వికెట్లు కోల్పోయిన భారత్‌ను అశ్విన్ 84 బంతుల్లో 28 పరుగులు సాధించాడు. కోనశ్రీకర్‌భరత్ 59 బంనతుల్లో 28 పరుగులుచేసి ఆదుకున్నారు. భారత్ విజయానికి చేరువగా వచ్చినాతొలిటెస్టు ఆడుతున్న ఇంగ్లండ్ స్పిన్నర్ టామ్ హార్ట్లీ తన స్పిన్‌తో భారత్‌ను చుట్టేసి ఇంగ్లండ్‌కు విజయాన్ని అందించాడు. రెండో ఇన్నింగ్స్‌లో ఆతడు ఏడు వికెట్లు తీసి భారత్‌ను దెబ్బతీసాడు. ఆదివారంఓవర్‌నైట్ స్కోరు 316-6తో ప్రారంభించిన ఇంగ్లండ్ మరో 104 పరుగులుజోడించింది. ఒలిపోప్ 196 పరుగులుచేసి తృటిలో డబుల్‌సెంచరీ కోల్పోయాడు. రిహాన్ అహ్మద్ 28, టామ్ హార్ట్లీ 34 పరుగులతో రాణించడంతో ఇంగ్లండ్ రెండో ఇన్నింగ్స్‌లో 420 పరుగుల భారీ స్కోరుచేసింది. టీమిండియా ముందు 231 పరుగుల లక్ష్యం నిర్దేశించింది. లక్ష్యఛేదనలో భారత్‌కు ఓపెనర్లు తొలి వికెట్‌కు 42 పరుగులుజోడించారు. తొలి ఇన్నింగ్స్‌లో ధాటిగా ఆడిన జైస్వాల్ రెండో ఇన్నింగ్స్‌లో 35 బంతులాడి 15 పరుగులే చేసాడు. టామ్ హార్ట్లీచేసిన 12వ ఓవర్‌లో భారత్‌కు డబుల్‌షాకులు తాకాయి. జైస్వాల్‌తోపాటు శుభ్‌మన్‌గిల్‌కూడా ఔట్ అయ్యాడు. 58 బంతులాడి 39 పరుగులుచేసిన రోహిత్‌శర్మను కూడా హార్ట్లీనే ఔట్‌చేసాడు. 63 పరుగులకే భారత్‌మూడు వికెట్లు కోల్పోయింది. ఈ క్రమంలో కెఎల్‌రాహుల్ 22 పరుగులుచేసి ఆతడికి జతగా అక్షర్‌పటేల్ 17పరుగులుచేసాడు. ఈ ఇదనదరూ నాలుగో వికెట్‌కు 32 పరుగులుజోడించారు. కానీ టీ విరామం తర్వాత భారత్‌ను హార్ట్లీమళ్లీ దెబ్బకొట్టాడు. అక్షర్‌పటేల్‌ను ఔట్‌చేసి ఇండియాను ఒత్తిడిలోకి నెట్టాడు. ఆదుకుంటారనుకున్న రాహుల్‌శ్రేయస్ అయ్యర్(13)లు నిరాశపరిచారు. తొలి ఇన్నింగ్స్‌లో 87 పరుగులుచేసిన రవీంద్రజడేజా రెండు పరుగులచేసాడు. స్టోక్స్ అద్భుతమైన త్రోకు రనౌట్ అయ్యాడు. అయ్యర్‌ను జాక్‌లీచ్ ఔట్‌చేయడంతో భారత్ ఏడు వికెట్లు నష్టపోయి కష్టాల్లోపడింది. క్రమం తప్పకుండా వికెట్లు నష్టపోతున్న భారత్‌ను సీనియర్ ఆటగాడు రవిచంద్రన్ అశ్విన్‌తోపాటు కీపర్ శ్రీకర్‌భరత్ ఆదుకున్నారు. స్పిన్‌తో విజృంభిస్తున్న ఇంగ్లండ్ బౌలర్లను ఈజంట అద్భుతంగా అడ్డుకుంది.

అనవసర షాట్లకు పోకుండా మంచి బంతులను గౌరవిస్తూనే గతితప్పిన బంతులకే పరుగులు రాబట్టారు. 8 వికెట్‌కు ఈ ద్వయం 8వ వికెట్‌కు 57 పరుగులుజోడించింది. ఇంగ్లండ్ బౌలర్లను 21 ఓవర్లపాటు నిలువరించారు. చివరిరోజుకు ఫలితం వస్తుందని, సోమవారం వరకూ లాగుతారని అంతాభావించారు. ఆతమరో రెండు ఓవర్లలో ముగుస్తుందనగా భరత్‌ను హార్ట్లీ బౌల్డ్‌చేసాడు. ఆతర్వాతి ఓవర్‌లోకూడా అశ్విన్‌ముందుకొచ్చి ఆడబోయి స్టంపౌట్ అయ్యాడు. చివరి బ్యాటర్‌గా వచ్చిన సిరాజ్ 12 బుమ్రా ఆరు పరుగులు పదో వికెట్‌కు 25 పరుగులుజోడించారు. అయితే మళ్లీ హార్ట్లీయే వేసిన చివరి ఓవర్‌లో సిరాజ్ స్టంపౌట్ కావడంతో ఇంగ్లండ్ ఘనవిజయం సాధించింది.



# బ్యాటింగ్ వైఫల్యమే కొంపముంచింది

### తొలి టెస్ట్ ఓటమిపై రోహిత్

**హైదరాబాద్:** ఇంగ్లండ్‌తో జరిగిన తొలి టెస్టులో భారత్ ఓటమి తర్వాత కెప్టెన్ రోహిత్‌శర్మ మాట్లాడుతూ బ్యాటింగ్ వైఫల్యంతోనే ఓడిపోయామని చెప్పాడు. తొలతి ఇన్నింగ్స్‌లో 190 పరుగుల ఆధిక్యం లభించడంతో మేం గెలుస్తామన్న నమ్మకం ఉండేదని, కానీ ఓలీపోప్ మాత్రం అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడి మ్యాచ్‌ను మలుపు తిప్పాడని అన్నాడు. భారత పరిస్థితుల్లో నేనుచూసిన ఉత్తమ ఇన్నింగ్స్ పోప్‌దే. ఆతడి ఆటతీరుకోసం ఎంత చెప్పుకున్నా తక్కువే. అయితే 230 పరుగులేమీ పెద్ద లక్ష్యం కాదని రోహిత్ అన్నాడు. ఏది ఏమైనా మేం ఒక టీమ్‌గా విఫలం అయ్యాం. మ్యాచ్‌ను ఐదోరోజువరకూ తీసుకెళ్లాలని భావించాను. కానీ వెంటవెంటనే వికెట్లు నష్టపోవడంతో మ్యాచ్ నాలుగురోజుల్లోనే ముగిసిపోయింది. అయితే మా లోయర్ ఆర్డర్ బ్యాటర్లుమాత్రం చివరివరకూ పోరాడారని మ్యాచ్ తర్వాత రోహిత్‌శర్మ అన్నాడు.

# అండర్19 యుఎస్‌ఎపై భారత్ గెలుపు!



**బ్లోంఫోంటీన్:** ఐసిసి అండర్19 ప్రపంచకప్‌లో భారత్ హ్యాట్రిక్ నమోదుచేసింది. గ్రూప్‌స్టేజిలో యుఎస్‌పై 201 పరుగుల తేడాతో టీమిండియా విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్‌చేసిన భారత్ నిర్ణీత 50 ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి 326 పరుగులుచేసింది. అర్షిన్ కులకర్ణి 108 సెంచరీ సాధించగా ముషీర్‌ఖాన్ 73 పరుగులతో అర్ధసెంచరీ పూర్తిచేసాడు. అనంతరం లక్ష్యఛేదనకు దిగిన యుఎస్‌ఎ 8 వికెట్లు నష్టపోయి 125 పరుగులకే పరిమితమైంది. ఉత్కర్ష్‌శ్రీవాత్సవ 40 పర్వాలేదనిపించాడు. అమోఘ్ ఆరేపల్లి 27 పరుగులుచేయగా ఆరిన్ నడక్కర్ణి 20 పరుగులతో పోరాడినా ఓటమి అంతరం మాత్రం తగ్గింది. భారత బౌలర్లు నమన్ తివారినాలుగు, రాజ్ లింబాని, మురుగన్ అభిషేక్‌ప్రియాంషుమోలియా, సౌమీ పాండే తలొక వికెట్‌తీసారు. మంగళవారం నుంచి సూపర్‌సిక్స్ మ్యాచ్‌లు ప్రారంభం అవుతాయి. యుఎస్‌ఎ పై భారత్ బ్యాటర్లు చెలరేగారు. ఓపెనర్ ఆదర్శ్‌సింగ్ 25తో అర్షిన్‌కులకర్ణి తొలి వికెట్‌కు 46 పరుగులుజోడించాడు. ఆదర్శ్ ఔట్ అయిన తర్వాత క్రీజులోకి వచ్చిన ముషీర్‌ఖాన్‌తోకలిసి అర్షిన్ రెండో వికెట్‌కు 155పరుగుల భాగస్వామ్యం నిరినమంచాడు. ముషీర్ ఔట్ అయినప్పటికీ కెప్టెన్ ఉదయ్ సహారన్ 35తో అర్షిన్‌మరో 56 పరుగులుజోడించాడు. ఈ క్రమంలో అర్షిన్ సెంచరీ పూరినతచేసుకున్నాడు. యుఎస్‌ఎ బౌలర్లు పుంజుకోవడంతో స్వల్ప వ్యవదిలో భారత్ వికెట్లను చేజార్చుకుంది. ప్రియాన్షు మోలియా 27, సచిన్‌దాస్ 20, అరవెల్లి అవనీశ్ 12పరుగులుచేసారు. యుఎస్‌ఎ బౌలర్లు అతీంద్ర సుబ్రమణియన్ రెండు, ఆరిన్ నడక్కరి,ఆర్యగార్గ్, రిషిరమేష్ తలో వికెట్ పడగొట్టారు.

# శ్రీలంకబోర్డుపై నిషేధం ఎత్తేసిన ఐసిసి




**కొలంబో:** శ్రీలంక క్రికెట్‌కు అంతర్జాతీయ క్రికెట్‌మండలి ఐసిసి గుడ్‌న్యూస్ చెప్పింది. గత ఏడాది నవంబరులో శ్రీలంకక్రికెట్‌పై విధించిననిషేధాన్ని తాజాగా ఎత్తివేసింది. కొంతకాలంగా లంక క్రికెట్‌బోర్డుపై ఓ కన్నేసి ఉంచిన ఐసిసి బోర్డు తీసుకుంటున్న చర్యలపై సంతృప్తిని వ్యక్తంచేసింది. శ్రీలంక క్రీడామంత్రి హారిన్ ఫెర్నాండో ట్వీట్‌చేస్తూ ఎస్సెల్సీపై నిషేధం ఎత్తివేసిందని ప్రకటించారు. గత ఏడాది వన్డే వరల్డ్‌కప్‌లో లంక దారుణ వైఫల్యం నేపథ్యంలో శ్రీలంక ప్రభుత్వం ఎస్సెల్సీ బోర్డుసభ్యులపై వేటువేసింది. క్రికెట్‌బోర్డులోప్రభుత్వ జోక్యాన్ని ఒప్పుకునేదిలేదని, ఐసిసి ఎస్సెల్సీపై నిషేధం విధించిన సంగతి తెలిసిందే. నిషేధంతో లంక ఈ ఏడాది ఐసిసి అండర్19 ప్రపంచకప్ ఆతిథ్య హక్కులను కోల్పోయింది. ప్రస్తుతం దక్షిణాఫ్రికాలో జరుగుతున్న ఈ టోర్నీ వాస్తవానికి లంకలో జరగాలి. ఐసిసి నిషేధానికి వ్యతిరేకంగా లంకబోర్డు నవంబరు 21న అప్పీల్‌చేసింది. ఈ క్రమంలో ఐసిసి సిఇఒ జెఫ్ అల్లార్డిస్ లంక అధ్యక్షుడు రణిల్ విక్రమసింఘేతోపాటు హారిన్ ఫెర్నాండోతో చర్చలుజరిపారు. చర్చలతో సంతృప్తిచెందిన ఐసిసి తాజాగా నిషేధాన్ని ఎత్తివేసింది.

# సింగిల్స్‌లోనూ షాకిచ్చిన ఇటలీ స్టార్ జన్నిక్ సిన్నర్



**మెల్‌బోర్న్:** ఆస్ట్రేలియా ఓపెన్‌లో డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగి మరో టైటిల్ నెగ్గాలనిచూసిన వరల్డ్ నంబర్‌వన్ నొవాక్ జకోవిచ్‌కు సెమీస్ లో షాకిచ్చిన ఇటలీ కుర్రాడు జన్నిక్ సిన్నర్ మరో సంచలనప్రదర్శనతో ఈ టోర్నీ విజేతగా నిలిచాడు. ఈ 24 ఏండ్ల సంచలనం ఆదివారంమెల్‌బోర్న్‌లోని రాడ్‌లీవర్ ఎరీనా వేదికగా ముగిసిన పురుషుల సింగిల్స్ ఫైనల్స్‌లో 3-6, 3-6,6-4,6-4, 6-3 తేడాతో డానిల్ మెద్వదేవ్‌ను ఓడించాడు. తాజా ఓటమితో ఆస్ట్రేలియా ఓపెన్ టైటిల్ దక్కించుకోవాలన్న మూడో సీడ్ మెద్వెదేవ్ కలకలగానే ఉండిపోయింది. 2021, 2022లలో కూడా మెద్వెదేవ్ ఫైనల్‌చేరి పరాజయం పాలయ్యాడు. సెమీస్ జొకోవిచ్‌ను ఓడించి ఫైనల్‌కు దూసుకొచ్చిన నాలుగోసీడ్ సిన్నర్ తుదిపోరులో తొలిరెండు సెట్లు ఓడిపోయినా పుంజుకున్నాడు. వరుసగా మూడు సెట్లు గెలిచి తన కెరీర్‌లో తొలిగ్రాండ్ స్లామ్ టోర్నీని దక్కించుకున్నాడు. ఈ విజయం ద్వారా ఆస్ట్రేలియా ఓపెన్ గెలిచిన తొలి ఇటలీ ప్లేయర్‌గా సిన్నర్ నిలిచాడు. 2014 తర్వాత జొకోవిచ్, ఫెదరర్, నాదల్‌కాకుండా ఆసీస్ ఓపెన్ టోర్నీ గెలిచిన తొలిప్లేయర్ అతడే కావడం విశేషం. 2014లో స్విట్జర్లాండ్‌కు చెందిన స్టాన్ వావ్రింకా గెలిచాడు.

# 27 యేళ్ల తర్వాత ఆసీస్‌పై విండీస్ గెలుపు



**బ్రిస్బేన్:** దాదాపు రెండున్నర దశాబ్దాల తర్వాత ఆస్ట్రేలియాపై వెస్టిండీస్ అద్భుత విజయం సాధించింది. ఆసీస్ గడ్డపై 27 ఏళ్ల తర్వాత ఓ టెస్టు గెలిచింది. ఈ సూపర్ గెలుపుతో సిరీస్‌ను సమంచేసుకుంది విండీస్. వెస్టిండీస్ చరిత్రాత్మక విజయంతో సత్తాచాటింది. ఆస్ట్రేలియాకు కంచుకోటగా భావించే బ్రిస్బేన్‌లో ఆజట్టును విండీస్ ఓడించింది. బ్రిస్బేన్‌లోని గబ్బా మైదానం వేదికగాజరిగిన రెండు టెస్టుల్లో ఆదివారం వెస్టిండీస్ ఎనిమిది పరుగుల తేడాతో ఆసీస్‌పై ఉత్కంఠ విజయం సాధించినాలుగోరోజే గెలిచింది. వెస్టిండీస్ యువబౌలర్ షామర్ జోసఫ్ ఏడు వికెట్లతో అద్భుతప్రదర్శనచేసాడు. బ్యాటింగ్‌చేస్తున్న సమయంలో కాలివేలికి తీవ్ర గాయమైనా నొప్పిని భరిస్తూ బౌలింగ్‌చేసిన 24 ఏళ్లకుర్రాడు ఏకంగా ఏడు వికెట్లు తీసి ఆసీస్‌ను కూప్పకూల్చాడు. విండీస్‌కు చరిత్రలో నిలిచే విజయం అందించాడు. 2016 పరుగుల లక్ష్యఛేదనలో రెండో ఇన్నింగ్స్‌లో ఆసీస్ జట్టు 207 పరుగులకు ఆలౌట్ అయింది. సీనియర్ బ్యాటర్ స్టీవ్ స్మిత్ 146 బంతుల్లో 91 పరుగులు చేసాడు. చివరివరకూ అజేయంగా నిలిచి ఒంటరిపోరాటం చేసాడు. కామెరూన్‌గ్రీన్ 42 మినహా ఇతర బ్యాటర్లు విఫలం అయ్యాడు. వెస్టిండీస్‌యువ పేసర్ షామర్ జోసెఫ్ 11.5 ఓవర్లలో ఏడు వికెట్లుతీసి విజృంభించడంతో ఆసీస్ బ్యాటింగ్ లైనప్ కుప్పకూలింది. అల్జారీ జోసెఫ్ రెండు,జస్టిన్‌గ్రీవ్స్ ఒక వికెట్‌తీసారు. దీనితో ఈరెండు టెస్టుల సిరీస్ 1-1తో సమం అయింది. రెండు వికెట్లకు 60 పరుగుల ఓవర్‌నైట్ స్కోరువద నద నాలుగోరోజయిన నేడు ఆటకొనసాగించింది. స్మిత్ ఓవైపు నిలకడగా గ్రీన్‌కాసేపు సహకరించాడు. ఆతర్వాత ట్రావిస్ హెడ్, మిచెల్‌మార్ష్‌లు ఆడారు. మార్ష్ పది, అలెక్స్‌క్యారి రెండేరెండు పరుగులుచేసాడు. మిచెల్ స్టార్క్ 21పరుగులు, ప్యాట్‌కమిన్స్‌ను రెండు పరుగులతో షామర్‌జోసెఫ్ ఓ డించాడు. అరంగేట్రంచేసిన సిరీస్‌లోనే రెండోసారి ఐదు వికెట్ల ప్రదర్శన చేసాడు. చివరిగా జోస్ హేజిల్‌వుడ్‌కు పరుగులియ్యకుండా పెవిలియన్‌కు పంపించాడు. రెండోటెస్టులో తొలి ఇన్నింగ్స్‌లో వెస్టిండీస్ 311 పరుగులుచేయగా ఆస్ట్రేలియా తొమ్మిది వికెట్లకు 289 పరుగులవద్ద డిక్లేర్‌చేసింది. రెండో ఇన్నింగ్స్‌లో వెస్టిండీస్ 193 పరుగులుచేయగా ఆస్ట్రేలియా ముందు 216 పరుగుల లక్ష్యం నిలిపింది. అయితే చివరివరకూ ఉత్కంఠగా సాగిన రెండో ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా 207 పరుగులకు ఆలౌట్ అయింది. వెస్టిండీస్ విజయం సాధించింది.

# రిస్క్ తగ్గాలంటే విభిన్న పోర్టుఫోలియోల్లో పెట్టుబడులు!


**ముంబై, జనవరి 28:** ఈ వారం దేశీయ స్టాక్ మార్కెట్లు భారీ ఒడుదుడుకులను చూశాయి. ముఖ్యంగా జనవరి 23న సెన్సెక్స్ ఏకంగా 1000 పాయింట్లకు పైగా కోల్పోవడం ఆందోళనకు గురిచేసింది. బుల్స్ జోరు కొంత కనిపించినప్పటికీ బేర్స్ గ్రిప్‌లోనే మార్కెట్లు ఈ వారం



ప్రధానంగా కొనసాగాయి. దీంతో మార్కెట్లలో అమ్మకాల ఒత్తిడి చెలరేగి లక్షల కోట్లు విలువైన పెట్టుబడిదారుల సంపద ఆవిరైంది. ఇలా మార్కెట్లు భారీగా పతనమైనప్పుడు ఇన్వెస్టర్లు గుర్తుంచుకోవాల్సిన, తమ డబ్బును సురక్షితంగా ఉంచుకునేందుకు పాటించాల్సిన ముఖ్యమైన సూత్రాలను ఇప్పుడు పరిశీలిద్దాం. ఈ క్రమంలో వచ్చే వారం మార్కెట్లు ఎలా ఉంటాయనే ఆందోళన కూడా పెట్టుబడిదారుల్లో ప్రధానంగా కొనసాగుతోంది. ఒక్కసారిగా మార్కెట్లు కుప్పకూలడంతో పెట్టుబడిదారులు భయాందోళన చెందకూడదు. భయంలో తీసుకున్న హఠాత్తు నిర్ణయాల కారణంగా తప్పులు చేసేందుకు ఆస్కారం ఎక్కువగా ఉంటుంది. మార్కెట్ల పతనం సాధారమైనది తర్వాత ఏం జరుగుతుందో పరిగణించాల్సి ఉంటుంది. డైవర్సిఫైడ్ పోర్ట్‌ఫోలియో రంగాల్లో రిస్క్ బ్యాలెన్స్ చేస్తుంది. మార్కెట్ల క్రాష్‌లు మీ పెట్టుబడులను సులభంగా వైవిధ్యపరచవలసిన అవసరాన్ని నొక్కి చెబుతుంది. మార్కెట్ల క్రాష్ సమయంలో ముందుగా పుకార్లను నమ్మటానికి దూరంగా ఉండడం చాలా ముఖ్యం. తప్పుడు సమాచారాన్ని నమ్మటం వల్ల వినాశకరమైన పెట్టుబడి నిర్ణయాలు తీసుకోవడానికి పురిగొల్పుతుంది. మార్కెట్ల క్రాష్ సమయంలో భయపడి పెట్టుబడిదారులు చేయకూడని పని నాణ్యమైన స్టాక్‌లలో పెట్టిన సొమ్మును ఎట్టి పరిస్థితుల్లోనూ విరమించకూడదు. పరిస్థితులు చక్కబడగానే ఈ స్టాక్‌లు తమ సామర్థ్యాన్ని తిరిగి పొందే అవకాశం ఉంది. మార్కెట్ క్రాష్ అనేది పోర్ట్‌ఫోలియో పనితీరును ఆడిట్ చేసేందుకు, పెట్టుబడుల్లో జరిగిన లొసుగులను సరిచేసుకోవడానికి వెసులుబాటు కల్పిస్తుంది. పోర్ట్‌ఫోలియోను తిరిగి రీషఫుల్ చేసేందుకు సరైన సమయంగా దీనిని పరిశీలించాలి. మార్కెట్ల పతనం సమయంలో నగదు నిల్వలు కలిగి ఉండడం ప్రయోజనకరం. ఇది మిమ్మల్ని సంక్షోభం నుంచి రక్షించడమే కాకుండా నాణ్యమైన స్టాక్‌లను తక్కువ ధరలకు కొనుగోలు చేసేందుకు అవకాశాన్ని కల్పిస్తుంది. క్రాష్ నుంచి పెట్టుబడిదారులు అంతర్లీన డైనమిక్స్‌ను అర్థం చేసుకోవడం వల్ల అడ్డంకులను అవకాశాలుగా మార్చుకోవడంలో దోహదపడుతుంది. మార్కెట్ల పతనం సమయంలో మీరు ఆర్థిక సలహాదారులను సంప్రదించడం ఉత్తమం. వారు మార్కెట్లలోని పరిస్థితిని పూర్తిగా అర్థం చేసుకుని సరైన పెట్టుబడి సలహాలను అందిస్తారు. ఇది పెట్టుబడి నిర్ణయాలను సులభతరం చేస్తుంది. పెట్టుబడులు వాస్తవానికి దీర్ఘకాలిక వ్యవహారమని గుర్తుంచుకోండి. స్వల్పకాలిక మార్కెట్ హెచ్చుతగ్గులు గొప్ప స్కీమ్‌లో బాగా విభిన్నమైన పోర్ట్‌ఫోలియోను ప్రభావితం చేయవు. మార్కెట్ విపత్తులను ఎదుర్కోవటానికి సమర్థవంతమైన మార్గం గత తప్పుల నుంచి నేర్చుకోవడం. ప్రతి మార్కెట్ తిరోగమనం ఒక పాఠం.

# బడ్జెట్‌పై రియాల్టీ రంగం కోటి ఆశలు..

**న్యూఢిల్లీ, జనవరి 28:** రియల్ ఎస్టేట్ డెవలపర్లు ప్రభుత్వం నుంచి 4 ప్రధాన అంచనాలను కలిగి ఉన్నారు. ఈ రంగం మరింత బలంగా అభివృద్ధి చెందుతుందని భావిస్తున్నారు. దేశ ఆర్థిక వ్యవస్థలో రియల్ ఎస్టేట్ రంగం కీలక పాత్ర పోషించడమే దీనికి కారణం. పెరుగుతున్న ఇళ్ల విక్రయాలు సిమెంట్, స్టీల్, ఇటుకలు, ఎలక్ట్రానిక్స్ వంటి ఇతర వస్తువుల అమ్మకాలు పెరగడమే కాకుండా ఉపాధి అవకాశాల సృష్టి జరుగుతుందని వినియోగదారులు చెబుతున్నారు. రియల్ ఎస్టేట్ రంగానికి పరిశ్రమ హోదా కల్పించాలనే డిమాండ్ చాలా రోజులుగా ఉంది. క్రెడాయ్ -ఎన్‌సిఆర్ చైర్మన్, గౌర్ గ్రూప్ సిఎండి మనోజ్ గౌర్ మాట్లాడుతూ, దేశ ఆర్థిక వృద్ధిలో రియల్ ఎస్టేట్ ముఖ్యమైన పాత్ర పోషిస్తుందన్నారు. హోదా అతిపెద్ద డిమాండ్‌గా ఉంది. రియల్ ఎస్టేట్ రంగంలో డిమాండ్ పెంచేందుకు గృహ కొనుగోలుదారులకు నిబంధనలను సులభతరం చేయడానికి, అధిక రెపో రేట్లు గృహ రుణాలను ఖరీదైనవిగా మారుస్తున్నాయి. ఇలాంటి పరిస్థితిలో ప్రభుత్వం పన్ను మినహాయింపులను అందిస్తే తప్ప రియాల్టీ రంగం అభివృద్ధి చెందని నిపుణులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. మొత్తం అమ్మకాలలో రూ.కోటి కంటే ఎక్కువ ధర ఉన్న ఇళ్ల వాటా 2022లో 27శాతం నుంచి 2023లో 34శాతానికి పెరిగింది. అలాగే మొత్తం గృహాల విక్రయాల్లో అఫర్డబుల్ హౌసింగ్ వాటా 30శాతానికి తగ్గింది. సెక్షన్ 24 కింద రుణాలపై పన్ను మినహాయింపు రూ.5 లక్షలకు పొడిగించాలని డిమాండ్ ఉంది. హౌసింగ్ డిమాండ్ నానాటికీ పెరుగుతోంది. నయన్ రహేజా ప్రకారం సరసమైన గృహాలపై ప్రభుత్వం కొన్ని ఉపశమనాలు ప్రకటిస్తూ బాగుంటుందన్నారు. ప్రజలకు అందుబాటు ధరలో ఇళ్లను అందించేందుకు ప్రభుత్వం ఈ బడ్జెట్‌లో కొన్ని పథకాలను ప్రకటించాలని నిపుణులు ఆశాభావం వ్యక్తం చేశారు. సరసమైన గృహాలపై జిఎస్‌టి రేటు 1శాతానికి, అయితే ఈ కేటగిరీ వెలుపలి గృహాలపై 5శాతం జిఎస్‌టి వర్తిస్తుంది. ఈరెండు షరతులను మార్చాలని రియల్‌ఎస్టేట్ డెవలపర్లు డిమాండ్ చేస్తున్నారు.




# వాణిజ్యం

# అంబానీ, అదానీల పవర్ వార్..

## పోటీగా రంగంలోకి ప్రభుత్వ సంస్థ

**ముంబై, జనవరి 28:** దేశీయ ఇంధన రంగంలోకి భారీగా పెట్టుబడులు తరలి వస్తున్నాయి. పవర్ సెక్టార్‌లో ఇప్పటికే ఉన్న ఆయా ప్లేయర్స్ తమ కంపెనీల కెపాసిటీని మరింత పెంచేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. ఈ సమయంలో ఓ సంస్థను కొనుగోలు చేసేందుకు అంబానీ, అదానీలతో పాటు ప్రభుత్వం కూడా పోటీ పడుతోంది. ల్యాంకో అమర్‌కంటక్ పవర్ ఛత్తీస్‌గఢ్‌లో బొగ్గు ఆధారిత థర్మల్ పవర్ ప్రాజెక్ట్‌ను నిర్వహిస్తోంది. కాగా ప్రస్తుతం కార్పొరేట్ దివాలా ప్రక్రియను కొనసాగిస్తోంది. మొదటిదశలో 300 మెగావాట్ల చొప్పున రెండు యూనిట్ల నుంచి విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నారు. వీటి నుంచి హర్యానా, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌లకు విద్యుత్ సరఫరా జరుగుతోంది. దీనిని దక్కించుకోవడానికి ఇప్పుడు బిజినెస్ మ్యాన్స్ ఇద్దరి మధ్య సమరం నెలకొంది. ఈ రేసు నుంచి తప్పుకునేందుకు నవీన్ జిందాల్‌కు చెందిన జిందాల్ పవర్, అమరావతి నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్‌లో పిటిషన్ దాఖలు చేసింది. దీంతో ప్రస్తుతం పోటీలో రిలయన్స్ ఇండస్ట్రీస్, అదానీ పవర్, పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ నేతృత్వంలోని కన్సార్టియం మాత్రమే ఉన్నాయి. అదానీ పవర్ గేర్ మార్చి గతంలో ప్రతిపాదించిన 3,650 కోట్లను 4,100 కోట్లకు సవరించి హీట్ పెంచింది. దీంతో రుణదాతల అభ్యర్థల మేరకు మరోసారి వేలం జరగనుంది. అయితే పిఎఫ్‌సి కన్సార్టియం 3,020 కోట్ల రిజల్యూషన్ ప్లాన్‌తో



ఇప్పటికే ముందుకు వచ్చింది. వేలంలో పాల్గొనాల్సిందిగా మొదటగా రంగంలోకి దిగిన రిలయన్స్ కంపెనీకి కూడా ఆహ్వానం అందింది. కాగా ఈ త్రికోణ పోటీలో ఆ పవర్ కంపెనీని ఎవరు దక్కించుకుంటారో వేచి చూడాలి మరి.

# సేల్స్‌ఫోర్స్ నుంచి 700 మంది ఉద్యోగులు ఔట

**ముంబై, జనవరి 28:** దిగ్గజ కంపెనీల లేఆఫ్స్‌తో ప్రారంభమైన కొత్త యేడాది అదే పంథాలో కొనసాగుతోంది. లక్షలాది మంది ఇప్పటికే కొలువులు కోల్పోయి దిక్కు తోచని స్థితిలో ఉండగా, మరిన్ని లేఆఫ్స్ ఇచ్చేందుకు ఆయా కంపెనీలు వెనకాడడం లేదు. క్లౌడ్ ఆధారిత కస్టమర్ రిలేషన్ షిప్ మేనేజ్‌మెంట్ సాఫ్ట్‌వేర్ దిగ్గజం సేల్స్‌ఫోర్స్ ఈ సారి లేఆఫ్స్ ప్రకటించింది. కంపెనీ వ్యాప్తంగా ఉన్న సుమారు 700 మంది ఉద్యోగులను తొలగించేందుకు సిద్ధమైంది. మొత్తం 70వేల మంది సిబ్బందిలో ఒక శాతానికి ఉద్వాసన పలకాలని భావిస్తున్నట్లు తెలిసింది. ఏడాది క్రితం కూడా ఇలాగే ఏకంగా 10 శాతం మంది ఉద్యోగులపై సేల్స్ ఫోర్స్ వేటు వేసింది. దాదాపు 8వేల మంది సిబ్బంది కొలువు పోగొట్టుకున్నారు. ఖర్చులను తగ్గించాలనే పెట్టుబడిదారుల ఒత్తిడికి తలొగ్గక తప్పనిసరి పరిస్థితుల్లో అలా చేయాల్సి వచ్చింది. అయితే తాజా నిర్ణయం వల్ల కోతలు తక్కువే కావడంతో ఇది సాధారణ సర్దుబాటు కావచ్చని నివేదిక పేర్కొంది. గతేడాది కంపెనీ పలు సవాళ్లను ఎదుర్కొంది. కరోనా విజృంభణ అనంతరం విక్రయాలు మందగించడం దాని వృద్ధిని ప్రభావితం చేసింది. ఇలియట్ మేనేజ్‌మెంట్ వంటి క్రియాశీల పెట్టుబడిదారులు సంస్థలో వాటాలను కొనుగోలు చేశారు. మార్జిన్ విస్తరణను వేగవంతం చేయాలని సిఇఒ మార్క్ బెనియోఫ్‌ను కోరారు. వీటిని నెరవేర్చడానికి ఉద్యోగాల కోతలతో పాటు రియల్ ఎస్టేట్ హోల్డింగ్‌ను తగ్గించాల్సి వచ్చింది.




# ఇండియా నుంచి తొలి కృత్రిమ మేధ యూనికార్న్..

**ముంబై, జనవరి 28:** ఓపెన్ ఏఐ తన ఆర్టిఫిషియల్ మోడల్ చాట్‌జిపిటిని రిలీజ్ చేయడంతో ప్రపంచం మొత్తం కృత్రిమ మేధస్సు రియల్ సామర్థ్యాన్ని పూర్తిగా గుర్తించింది. దీంతో దిగ్గజ సంస్థల నుంచి ఆయా స్టార్టప్స్ వరకు ఏఐ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్స్‌ని విరివిగా ప్రారంభించాయి. వాటిలో ఒకటైన ఓలా గ్రూప్ ఇప్పుడు చరిత్ర సృష్టించింది. మ్యాట్రిక్స్ పార్టనర్స్ నేతృత్వంలో ఓలా గ్రూప్‌కి చెందిన ఏఐ సంస్థ 'కృత్రిమ్', తాజా ఫండింగ్ రౌండ్‌లో 50 మిలియన్ డాలర్లను సేకరించినట్లు కంపెనీ ప్రకటించింది. ఈమొత్తంతో కంపెనీ విలువ ఒక బిలియన్ డాలర్లకు చేరింది. దీంతో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విభాగంలో భారత్ నుంచి ఆవిర్భవించిన మొదటి యూనికార్న్‌గా రికార్డులు నెలకొల్పింది. సేకరించిన నిధుల ద్వారా ఏఐ ల్యాండ్‌స్కేప్‌లో విప్లవాత్మక మార్పులు చేయనున్నట్లు ఆ సంస్థ తెలిపింది. కొత్త ఆవిష్కరణల దిశగా పనిచేయడంతో పాటు ప్రపంచవ్యాప్తంగా తన పరిధిని విస్తరించడం తమ లక్ష్యాలుగా పేర్కొంది. అయితే కృత్రిమ్ తన బేస్ లార్జ్ లాంగ్వేజ్ మోడల్‌ని గత నెలలోనే ఆవిష్కరించడం విశేషం. 'ఇండియా తన స్వంత ఏఐని నిర్మించుకోవాలి. కృత్రిమ్ ద్వారా మొట్టమొదటి పూర్తిస్థాయి ఏఐ కంప్యూటింగ్ స్టాక్‌ను రూపొందించడానికి మేము కట్టుబడి ఉన్నాము. మా మొదటి రౌండ్ నిధుల సేకరణను విజయవంతంగా ముగించినందుకు సంతోషిస్తున్నాము. వినూత్న ఏఐ సొల్యూషన్స్‌తో భారత్‌తో పాటు ప్రపంచానికి కూడా అర్థవంతమైన సహకారాన్ని అందించగలమని నమ్ముతున్నాం' అని కంపెనీ వ్యవస్థాపకులు భవిష్ అగర్వాల్ వివరించారు. బెంగళూరు, శాన్‌ఫ్రాన్సిస్కోలోని ప్రముఖ కంప్యూటర్ శాస్త్రవేత్తల బృందంచే ఎల్‌ఎల్‌ఎం మోడల్ శిక్షణ పొందింది. అనేక భారతీయ భాషలను పూర్తిగా అర్థం చేసుకోగలగడంతో పాటు అనర్గళంగా మాట్లాడగలిగే సామర్థ్యం కృత్రిమ్ ఏఐ సంభాషణ అసిస్టెంట్‌కి ఉన్నట్లు తెలిసింది. జనవరి 2024 వరకు ముందస్తు యాక్సెస్ ప్రోగ్రామ్ అమలు చేస్తామని కంపెనీ గత నెలలోనే ప్రకటించింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.